www.vaarthavedhikasurya.com
RNI NO: TGTEL/25/A0305

# వార్త వేదిక సూర్య

తెలుగు దినపత్రిక


VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

SCAN ME

యాదాద్రి భువనగిరి | ఆదివారం 03, ఆగస్టు 2025 | ఎడిటర్ : పోలోజు శ్రీనివాసచారి | సంపుటి : 01 | సంచిక: 291 | పేజీలు: 08 | వెల: 5/

### కేంద్రం సహకరించకపోయినా
## ఇందిరమ్మ ఇండ్లు ఆగవు

- రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



**హైదరాబాద్, ఆగస్ట్ 2 (వార్త వేదిక సూర్య):** రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఎంత క్లిష్టంగా ఉన్నాకూడా గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆలోచనకు అనుగుణంగా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నామని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. శనివారం సచివాలయంలోని తన కార్యాలయంలో మీడియాతో ఇష్టాగోష్టిగా మాట్లాడుతూ ఇండ్ల నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వంపై ఆధారపడలేదని, కేంద్రం అనేక నిబంధనలతో కొర్రీలు వేస్తోందన్నారు. మిగతా 2లో..





## సామాజిక న్యాయం కాంగ్రెస్‌కే సాధ్యం

- మోడీని గద్దెదించడం కేవలం రాహుల్‌కు మాత్రమే సాధ్యం
- దళితులు, ఆదివాసీల సంక్షేమం కోసం కృషి
- దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడిన పార్టీ కాంగ్రెస్
- పదవులను త్యాగం చేసిన ఘనత సోనియాది
- రాహుల్‌ను ప్రధానిని చేస్తామని తెలంగాణ పక్షాన హామీ
- 75 ఏళ్ల నిబంధన పెట్టినా పదవి వదలని నేత మోడీ
- కాంగ్రెస్ న్యాయ సదస్సులో సిఎం రేవంత్ రెడ్డి

**న్యూఢిల్లీ,ఆగస్ట్ 2 (వార్త వేదిక సూర్య):** దళితులు, ఆదివాసీల సంక్షేమం కోసం కృషి చేస్తున్న పార్టీ కేవలం కాంగ్రెస్ పార్టీ మాత్రమేనని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. వచ్చే ఎన్ని కల్లో రాహుల్‌ను ప్రధానిని చేయడమే లక్ష్యమని అన్నారు. ఢిల్లీలో ఏర్పాటు చేసిన కాంగ్రెస్ వార్షిక న్యాయ సదస్సులో ఆయన మాట్లాడారు. దేశానికి స్వాతంత్ర్యం తెచ్చిన పార్టీ కాంగ్రెస్ అని.. భాజపా, భారత రాష్ట్ర సమితి, జేడీ, బీజేడీ, ఆర్‌జేడీ.. ఏ పార్టీ అయినా స్వాతంత్ర్యం తర్వాతే వచ్చాయని తెలిపారు. ఇతర పార్టీలు ఎన్నికల్లో గెలిస్తే కుర్చీలో, ఓడితే ఇంట్లో కూర్చుంటాయి. ఎన్నికల్లో ఓడినా,గెలిచినా ప్రజల మధ్యే ఉన్న ఏకైక పార్టీ కాంగ్రెస్ అన్నారు. మోదీ నేతృత్వంలో రాజ్యాంగం ప్రమాదంలో ఉందని,11 ఏళ్లుగా సామాజిక న్యాయం కోసం ఆలోచించ ట్లేదని అన్నారు. వక్రమార్గంలో ఉన్న నేతలను రెండు చెంపదెబ్బలు కొట్టయినా దారిలోకి మిగతా 2లో..


## మోడీ స్వదేశీ వస్తు నినాదం

- ఇతర దేశాలపై ఆధారపకుండా సాగాలి
- ట్రంప్ టారిఫ్‌ల నేపథ్యంలో సంచలన వ్యాఖ్యలు



**వారణాసి,ఆగస్ట్2(వార్త వేదిక సూర్య):** భారత్ కూడా అతి త్వరలోనే మూడో అతిపెద్ద ఆర్థిక శక్తిగా మారనుందని ప్రధాని మోడీ మరోమారు ఉద్ఘాటించారు. అందువల్ల ఇప్పుడు మన ఆర్థిక ప్రయోజనాలపై మరింతఅప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందన్నారు. ప్రపంచంలోనే మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదిగే దిశగా భారత్ పరుగులు పెడుతోందని మోదీ తెలిపారు. అంతేకాదు.. ట్రంప్ టారిఫ్‌ల వేళ స్వదేశీ ఉత్పత్తులను పెంచాలంటూ పిలుపునిచ్చారు. భారత్ ఆర్థిక వ్యవస్థను ఉద్దేశిస్తూ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇటీవల చేసిన వ్యాఖ్యలు వివాదాస్పదమయ్యాయి. 'డెడ్ ఎకానమీ' అంటూ ఆయన చేసిన విమర్శలపై మిగతా 2లో..

### ట్రంప్ చెంప ఛెళ్లమనిపించిన
## ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్



- డెడ్ ఎకానమీ అంటూ చేసిన ప్రకటనపై ఎఐ దిమ్మతిరిగే సమాధానం
- భారత్ ఆర్థిక వ్యవస్థ పురోగమిస్తోందని జవాబు

**న్యూయార్క్,ఆగస్ట్2(వార్త వేదిక సూర్య):** ప్రస్తుత సాంకేతిక యుగంలో ఓపెన్ ఏఐ, చాట్ జీపీటీ వంటి వాటికి ప్రత్యేక ఆదరణ ఉంది. ఎలాంటి ప్రశ్నలకైనా ఈ కృత్రిమ మేధస్సు ప్లాట్‌ఫామ్‌లు సమాధానం చెబుతున్నాయి. తాజాగా ట్రంప్ భారత ఆర్థిక వ్యవస్థపై చేసిన వ్యాఖ్యలపై ఇవి నిర్మొహమాటంగా ట్రంప్ చెంప ఛెల్లుమనేలా సమాధానం ఇచ్చాయి.భారత ఆర్థిక వ్యవస్థ పతనమైందంటూ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇటీవల తీవ్ర వ్యాఖ్యలు చేసిన సంగతి తెలిసిందే. ఇదే ప్రశ్నను పలు ఏఐ ప్లాట్‌ఫామ్‌లను అడగ్గా.. అవి చెప్పిన సమాధానాలు ట్రంప్ మూర్ఖత్వాన్ని తెలియచేశాయి. భారత్‌ది డెడ్ ఎకానమీయా? అని ఐదు ప్రధాన అమెరికన్ ఏఐ ప్లాట్‌ఫామ్‌లను ప్రశ్నించగా.. మిగతా 2లో..

## లోక్‌సభ ఎన్నికల్లో భారీ రిగ్గింగ్

- బిజెపికి అనుకూలంగా ఎన్నికల సంఘం పనితీరు
- దాని ఆధారాలు తమవద్ద ఉన్నాయి
- తాము అధికారంలోకి వచ్చాక దేనినీ వదలం
- అధికారులు రిటైర్ అయినా పట్టుకుని శిక్షిస్తాం
- కాంగ్రెస్ న్యాయసమీక్ష సదస్సులో రాహుల్



**న్యూఢిల్లీ, ఆగస్ట్ 2 (వార్త వేదిక సూర్య):** మొన్నటిలోక్‌సభ ఎన్నికల్లో రిగ్గింగ్ జరిగిందని, దానికి సంబంధించిన ఆధారాలు తమ వద్ద ఉన్నాయని కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ అన్నారు. కాంగ్రెస్ పార్టీకి చెందిన వార్షిక న్యాయ సదస్సులో పాల్గొని ఆయన మాట్లాడారు. భారత దేశంలో ఎన్నికల సంఘం న్యాయ సమ్మతంగా పనిచేయడం లేదని ఆయన ఆరోపించారు. లోక్‌సభ ఎన్నికలను రిగ్గింగ్ చేయవద్దు అని, 2024 లోక్‌సభ ఎన్నికల్లో రిగ్గింగ్ జరిగిందని రాహుల్ తెలిపారు. ఆ రిగ్గింగ్‌కు చెందిన డేటా, డాక్యుమెంట్లు తమ వద్ద ఉన్నాయన్నారు. దీన్ని మేం నిరూపిస్తామని, ఆ డేటా ఇప్పుడు ఉందని రాహుల్ పేర్కొన్నారు. మిగతా 2లో..



### క్రీడా పాలసీ లేకపోవడం వల్ల
## యువత పెడదారి

- ప్రపంచంతో పోటీ పడేలా క్రీడా పాలసీని తీసుకు వస్తున్నాం
- తెలంగాణ క్రీడా విధానం కేవలం ఒక కాగితం కాదు.బంగారు రేకులతో రాసిన పత్రం
- ఒలంపిక్స్‌లో ఒక్క గోల్డ్ మెడల్ రాకపోవడం దేశానికే అవమానం
- ఒక్క పతకం కూడా రాకపోతే మన మొహం ఎక్కడ పెట్టుకుంటాం?
- తెలంగాణ స్పోర్ట్స్ కాన్ క్లేవ్‌లో సీఎం రేవంత్ రెడ్డి

**ఢిల్లీ, ఆగస్ట్ 2 (వార్త వేదిక సూర్య):** చాలా లోతుగా ఆలోచించి తెలంగాణ క్రీడా పాలసీ ని తీసుకువచ్చాం. ఇప్పటి వరకు రాష్ట్రానికి క్రీడా విధానం ఏది లేదు. క్రీడా పాలసీ లేకపోవడం వల్ల యువత పెడదారి పడుతోంది. ఈ మధ్య కాలంలో తెలంగాణలో డ్రగ్స్, గంజాయి కేసులు బాగా మిగతా 2లో..



## లోకేష్ మాటలు తెలంగాణ ప్రజలు నమ్మరు

- పోలవరం, బనకచర్ల సంగతి తేలుస్తాం
- బీఆర్ఎస్ టీడీపీ కుమ్మక్కై తెలంగాణపై కుట్రలు
- బీఆర్ఎస్ - బీజేపీ కూడబలుక్కొని ఖమ్మం జిల్లాలోని ఏడు మండలాలను ఏపీలో కలిపేందుకు ఆర్డినెన్స్ తెచ్చారు
- సీఎం రేవంత్, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఢిల్లీకి వెళ్లడంతోనే బనకచర్ల ఆగింది
- కొల్లాపూర్‌లోనే రాజకీయ ఓనమాలు దిద్దుకున్నాను
- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు

**కొల్లాపూర్, ఆగస్ట్ 2 (వార్త వేదిక సూర్య):** బీఆర్ఎస్, బిజెపి, టిడిపి కుమ్మక్కై బనకచర్ల, పోలవరం పేరిట తెలంగాణ రాష్ట్రంపై చేస్తున్న కుట్రల సంగతి తేలుస్తామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు హెచ్చరించారు. శనివారం ఆయన కొల్లాపూర్ నియోజకవర్గంలో ఏర్పాటు చేసిన సభలో ప్రసంగించారు.

వృధాగా పోయే నీళ్లతో మేము బనకచర్ల ప్రాజెక్టు నిర్మిస్తున్నామని ఆంధ్రప్రదేశ్ మంత్రి లోకేష్ అమాయకంగా మాట్లాడుతున్న మాటలను తెలంగాణ ప్రజలు నమ్మరని అన్నారు. ఎగువన ఉన్న తెలంగాణ రాష్ట్రంలో గోదావరి నదిపై ప్రాజెక్టులు పూర్తి చేయక పోవడంతోనే కిందికి వృధాగా నీళ్లు పోతున్నాయని డిప్యూటీ సీఎం తెలిపారు.

ఎగువన మా రాష్ట్రంలో ప్రాజెక్టులన్ని పూర్తి చేసుకుని, మిగిలిన అన్ని రాష్ట్రాలకు వాటా పోయిన తర్వాతే బనకచర్ల విషయం మాట్లాడాలని డిప్యూటీ మిగతా 2లో..

## గాలిలో కలిసిపోయిన కాంగ్రెస్ 'బీసీ డిక్లరేషన్'!

బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు



**హైదరాబాద్, ఆగస్ట్ 2 (వార్త వేదిక సూర్య):** 2023 అసెంబ్లీ ఎన్నికల ముందు కామారెడ్డిలో బీసీలకు అనేక హామీలు ఇస్తూ కాంగ్రెస్ పార్టీ బీసీ డిక్లరేషన్ ప్రకటించింది. అదే సభకు కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అప్పటి పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి సమ క్షంలో భారీ ఎత్తున ప్రకటనలు చేశారు. కానీ బీసీలకు ఇచ్చిన హామీలేవీ అమలు చేయలేదని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రాంచందర్ ఆరోపిం చారు. కామారెడ్డి డిక్లరేషన్ పేరిట బీసీలను మభ్యపెట్టేందుకు కాంగ్రెస్ కపట నాటకం ఆడుతోందని, దానికి వ్యతిరేకంగా, బీసీల హక్కుల కోసం ఇందిరాపార్క్ ధర్నాచౌక్‌లో బీజేపీ మహాధర్నా చేపట్టింది. ఈ సందర్భంగా రాంచందర్ రావు మాట్లాడారు.

స్థానిక సంస్థల్లో బీసీలకు 42% రిజర్వేషన్ అమలు చేస్తామని ప్రకటించారు. బీసీల పేరుతో అధికారంలోకి వచ్చిన తర్వాత అమలు చేయకుండా కుట్ర చేస్తున్నారు. బీసీ సంక్షేమానికి ఏడాది రూ.20 వేల కోట్లు, ఐదేళ్లలో రూ.లక్ష కోట్లు కేటాయిస్తామని హామీ ఇచ్చారు. కానీ ఇప్పుడు ఆ హామీని పూర్తిగా మరిచిపోయారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రతిష్ఠాత్మకంగా బీసీలకు 42% రిజర్వేషన్ల బిల్లును అసెంబ్లీలో ప్రవేశపెట్టారు. బీజేపీ ఆ బిల్లుకు భేషరతుగా మద్దతు తెలిపింది. ఆ తర్వాత ఆ బిల్లు అసెంబ్లీలో పాస్ అయింది. అయితే, దాదాపు ఐదారు నెలలు గడిచినా ఎటువంటి మిగతా 2లో..

### సబ్-రిజిస్ట్రార్ కార్యాలయాల
## పునర్వ్యవస్థీకరణ

- కార్పొరేట్ స్థాయిలో శాశ్వత భవనాలు
- నాలుగు జిల్లాల్లో 9 ఇంటిగ్రేటెడ్ సబ్ రిజిస్ట్రార్ భవనాలు
- త్వరలో గచ్చిబౌలిలో భవన శంకుస్థాపనకు ఏర్పాట్లు
- మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



**హైదరాబాద్,ఆగస్ట్ 2 (వార్త వేదిక సూర్య):** ఇప్పటికే స్లాట్ బుకింగ్ విధానాన్ని తీసుకువచ్చి ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తున్నస్టాంప్స్ & రిజిస్ట్రేషన్ శాఖ మరో అడుగు ముందుకేసింది. ప్రజలకు మరింత సమర్థవంతంగా పారదర్శకంగా ఒకే చోట సేవలను అందించడానికి వీలుగా సబ్-రిజిస్ట్రార్ కార్యాలయాలను పునర్వ్యవస్థీకరించడం (రీఆర్గనైజేషన్)తో పాటు కార్పొరేట్ స్థాయిలో అత్యాధునిక సౌకర్యాలతో సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలను నిర్మించాలని నిర్ణయించింది.

### 20వ విడత
## కిసాన్ సమ్మాన్ నిధి విడుదల

- వారణాసి పర్యటనలో ప్రారంభించిన ప్రధాని మోడీ



**వారణాసి,ఆగస్ట్2(వార్త వేదిక సూర్య):** ప్రధానమంత్రి నరేంద్ర మోదీ వారణాసి నుంచి పీఎం కిసాన్ సమ్మాన్ నిధి యోజన 20వ విడత మొత్తాన్ని విడుదల చేశారు. సేవాపురిలోని బనౌలిలో జరిగిన కార్యక్రమంలో ఈ విడతను అధికారికంగా విడుదల చేశారు. ఈసారి దేశవ్యాప్తంగా 9.7 కోట్ల మంది రైతుల బ్యాంకు ఖాతాల్లోకి నేరుగా రూ.20,000 కోట్లు బదిలీ అయ్యాయి. ఈ పథకం ద్వారా రైతులకు ఏడాదికి మూడు విడతల్లో రూ.6,000 ఆర్థిక సాయం అందుతుంది. అంటే, ఒక్కో విడతలో రూ.2,000 చొప్పున మిగతా 2లో..

## రైతును రారాజును చేయడమే మోదీ లక్ష్యం

- రైతులు ఎరువుల కోసమే సబ్సిడీ రూపంలో రూ.11 లక్షల కోట్లకుపైగా ఖర్చు చేశాం
- కిసాన్ సమ్మాన్ నిధి పేరుతో రైతుల ఖాతాల్లో రూ.3 లక్షల 69 వేల 561 కోట్లు జమ
- టెన్త్ బాగా చదివి ఉత్తీర్ణులయ్యే విద్యార్థులకు స్కూటీ ఇచ్చేందుకు యత్నిస్తా
- దేశంలోని ఎంపీలంతా సైకిళ్ల పంపిణీ గురించి వాకబు చేస్తున్నారు
- ప్రభుత్వ స్కూళ్ల బలోపేతానికి మరింతగా కృషి చేస్తా
- కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ వ్యాఖ్యలు
- చొప్పదండిలో సైకిళ్ల పంపిణీ, కిసాన్ సమ్మాన్ నిధి



కార్యక్రమాల్లో పాల్గొన్న కేంద్ర మంత్రి

- సంజయ్ చేతుల మీదుగా టెన్త్ విద్యార్థులకు సైకిళ్లను అందజేసిన బండి సంజయ్

**చొప్పదండి,ఆగస్ట్ 2 (వార్త వేదిక సూర్య):** ఎద్దు ఏడ్చిన వ్యవసాయం... రైతు ఏడ్చిన రాజ్యం బాగుపడిన చరిత్ర లేదని కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ చెప్పారు. దీనిని దృష్టిలో ఉంచుకుని గత 11 ఏళ్లలో రైతుల సంక్షేమం, వ్యవసాయం, అనుబంధ రంగాలకు దాదాపు రూ.71 లక్షల కోట్లు ఖర్చు చేసిన ఘనత మోదీ సర్కార్ కే దక్కిందన్నారు. రైతును రారాజు చేయడమే లక్ష్యంగా నరేంద్రమోదీ ప్రభుత్వం ఎన్ని ఇబ్బందులు ఎదురైనా వాటిని అధిగమిస్తూ అనేక కార్యక్రమాలను అమలు చేస్తున్నారని తెలిపారు. అందులో భాగంగానే కిసాన్ సమ్మాన్ నిధి పేరుతో గత 11 ఏళ్లలో దేశవ్యాప్తంగా 9 కోట్ల 70లక్షల మందికిపైగా మిగతా 2లో..

విలేకరులు కావలెను:



వార్త వేదిక సూర్య దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణలోని అన్ని జిల్లాల బ్యూరో, స్టాఫ్ రిపోర్టర్స్ మరియు నియోజక వర్గాల నుండి పనిచేయుటకు రిపోర్టర్లు కావలెను.

అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును

పూర్తి వివరాలకు సంప్రదించగలరు.

సెల్: 9985389183, 7386949183

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

# మోడీ స్వదేశీ వస్తు నినాదం

(మొదటి పేజీ తరువాయి)

భారత ప్రధాని నరేంద్రమోదీ పరోక్షంగా స్పందించారు. ఉత్తరప్రదేశ్ పర్యటనలో ఉన్న ప్రధాని మోదీ వారణాసిలో నిర్వహించిన ర్యాలీలో మాట్లాడారు. ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా అనిశ్చితిన నెలకొంది. అన్ని దేశాలు తమ తమ సొంత ప్రయోజనాలపైనే ఎక్కువగా దృష్టిపెడుతున్నాయి. ఇందుకోసం కేంద్ర ప్రభుత్వం అన్ని చర్యలూ తీసుకుంటోంది. రాజకీయ పార్టీలు కూడా విభేదాలను పక్కనబెట్టి 'స్వదేశీ' ఉత్పత్తుల విప్లవానికి నడుంకట్టాలి. కేవలం భారతీయులు తయారుచేసిన వస్తువులను మాత్రమే కొనుగోలు చేయాలని మోదీ పిలుపునిచ్చారు. ఇటీవల భారత్–రష్యా బంధంపై ట్రంప్ స్పందిస్తూ.. ఇద్దరూ వారి మృత ఆర్థిక వ్యవస్థలను దిగజార్చు కోనీయండని, కలిసి మునగనీయండని విమర్శలు గుప్పించిన సంగతి తెలిసిందే. అంతకుముందు న్యూదిల్లీపై 25శాతం సుంకాలు విధించిన అగ్రరాజ్యాధినేత.. రష్యా నుంచి చమురును కొనుగోలు చేస్తే అదనంగా పెనాల్టీలు ఉంటాయని హెచ్చరించారు. ఈ నేపథ్యంలోనే మోదీ తాజాగా చేసిన వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి.

## ట్రంప్ చెంప ఛెళ్లమనిపించిన ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్

(మొదటి పేజీ తరువాయి)

వాటి సమాధానాలు ట్రంప్ వ్యాఖ్యలకు విరుద్ధంగా ఉన్నాయి.

భారత ఆర్థికవ్యవస్థ పతనం కాలేదు. అది డైనమిక్. ఎంతో ప్రతిష్ఠాత్మకమైనది' అని చాట్‌జీపీటీ పేర్కొంది. భారత్‌ది డెడ్ ఎకానమీ కాదు. ప్రపంచవ్యాప్తంగా వేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రధాన ఆర్థిక వ్యవస్థల్లో ఒకటని గ్రోక్ వెల్లడించింది. భారత ఆర్థిక వ్యవస్థ బలంగా వృద్ధి చెందుతుంది' –జెమిని తెలిపింది. ఇక, మెటా ఏఐ, కోపైలట్‌లు కూడా ఇలాంటి సమాధానాలే ఇచ్చాయి. రష్యాతో వాణిజ్య సంబంధాలు కొనసాగిస్తుందనే కారణంతో భారత్‌పై 25శాతం సుంకం, పెనాల్టీలు విధిస్తున్నట్లు–ట్రంప్ ప్రకటించారు. దీన్ని ప్రకటించిన కొన్ని గంటల్లోనే మన ఆర్థిక వ్యవస్థను ఉద్దేశిస్తూ తీవ్రమైన వ్యాఖ్యలు చేశారు. రష్యా, భారత్.. వాటి డెడ్ ఎకానమీలను మరింత దిగజార్చుకునే అవకాశముందన్నారు. వారు ఎలాంటి వాణిజ్య సంబంధాలు కుదుర్చుకున్నా పట్టించుకోనన్నారు. ఈ వ్యాఖ్యలను భారత్ తోసిపుచ్చింది. ప్రపంచంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రధాన ఆర్థిక వ్యవస్థల్లో భారత్ ఒకటని కేంద్ర మంత్రి పీయూష్ గోయల్ పేర్కొన్నారు. మరోవైపు, ట్రంప్ మాటలను లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ సమర్థించారు. ట్రంప్ చెప్పింది వాస్తవమేనని, ఆ విషయాన్ని ప్రధాని, ఆర్థిక మంత్రికి తప్ప అందరికీ తెలుసని ఎద్దేవా చేశారు. దేశ ఆర్థిక, రక్షణ, విదేశాంగ విధానాన్ని భాజపా నేతృత్వంలోని ప్రభుత్వం నాశనం చేసిందని ఆరోపించారు. అయితే, రాహుల్ వ్యాఖ్యలను సొంత పార్టీ నేతలు సైతం తప్పుబట్టడం గమనార్హం. ఈ క్రమంలో ఏఐ సమాధానాలు ట్రంప్‌కు, రాహుల్‌కు చెంపపెట్టులాంటివే.

## లోక్‌సభ ఎన్నికల్లో భారీ రిగ్గింగ్

(మొదటి పేజీ తరువాయి)

ఓ లోక్‌సభ నియోజకవర్గానికి చెందిన అధ్యయనాన్ని ఆయన వెల్లడించారు. ఆ నియోజకవర్గంలో ఉన్న 6.5 లక్షల ఓటర్లలో 1.5 లక్షల ఓట్లు నకిలీ అని పేర్కొన్నారు. అలా ఫ్రాడ్ చేసి బీజేపీ అధికారంలోకి వచ్చిందని, 15 లేదా 20 సీట్లు తగ్గి ఉంటే, అప్పుడు మోదీ ప్రధాని అయ్యేవారు కాదని రాహుల్ అన్నారు. ఇండియాలో ఎన్నికల సంఘం చచ్చిపోయిందని విమర్శించారు. లోక్‌సభ ఎన్నికల్లో రాజస్థాన్, మధ్యప్రదేశ్, గుజరాత్ రాష్ట్రాల్లో కాంగ్రెస్ పార్టీ ఒక్క సీటు గెలవలేదని, నాకు ఆశ్చర్యం వేసిందని, ఎప్పుడైనా ఎన్నికల అవకతవకల గురించి మాట్లాడితే ఆధారాలు అడుగుతున్నారని రాహుల్ అన్నారు. అయితే మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల వేళ ఆ మార్పు కనిపించిందని, లోక్‌సభకు.. విధానసభకు ఎన్నికల జరిగిన సమయంలో కొత్తగా కోటి ఓటర్లు జత కలిశారని, దాంట్లో ఎక్కువ శాతం ఓట్లు బీజేపీకి వెళ్లాయని, అందుకే తన వద్ద ఆధారాలు ఉన్నట్లు చెబుతున్నాని రాహుల్ పేర్కొన్నారు. ఈ క్రమంలో మరోమారు భారత ఎన్నికల సంఘంపై కాంగ్రెస్ రాహుల్ గాంధీమరోసారి విరుచుకుపడ్డారు. దేశంలో ఎన్నికల వ్యవస్థ పూర్తిగా కూలిపోయిందని అన్నారు. ఎన్నికల్లో భారత ప్రధాని నరేంద్ర మోదీ చాలా తక్కువ మెజారిటీతో మూడోసారి ప్రధానిగా గెలుపొందారని అన్నారు. భాజపాకు ప్రయోజనం చేకూర్చడానికి ఎన్నికల సంఘం ఓట్ల దొంగతనంలో పాలుపంచుకుందని ఆరోపించారు. 2014 నుంచి ఏదో తప్పు జరుగుతోందని తనకు అనిపిస్తోందని.. గుజరాత్ అసెంబ్లీ ఎన్నికల పైనా అనుమానాలు ఉన్నాయని రాహుల్ అన్నారు. ఎన్నికల దుర్వినియోగానికి సంబంధించిన అన్ని ఆధారాలు తమవద్ద ఉన్నాయని.. లోక్‌సభ ఎన్నికల్లో రిగ్గింగ్ ఎలా జరిగిందనే విషయాన్ని త్వరలోనే తాము ప్రజల ముందు నిరూపిస్తామని పేర్కొన్నారు. తాము బయటపెట్టే నిజంతో ఈసీ (ఊఈ) పునాదులు కదిలిపోతాయన్నారు. ఓట్ల కుంభకోణంలో పాల్గొన్న ఎన్నికల కమిషన్ అధికారులు పదవీవిరమణ చేసినా కూడా వారిని వదలమని హెచ్చరించారు. భాజపా కోసం ఈసీ ఓట్ల చోరీకి పాల్పడుతోందని ఆరోపించిన ఆయన.. దాన్ని రుజువు చేసేందుకు తమవద్ద అణుబాంబు లాంటి ఆధారాలున్నాయని అన్నారు. కాగా ఈ ఆరోపణలను ఈసీ తీవ్రంగా ఖండించింది. అవన్నీ నిరాధార ఆరోపణలేనని.. రాహుల్ లాంటి వారు చేస్తోన్న బాధ్యతారాహిత్య వ్యాఖ్యలను పట్టించుకోనక్కర్లేదని తెలిపింది.

## 20వ విడత కిసాన్ సమ్మాన్ నిధి విడుదల

(మొదటి పేజీ తరువాయి)

నేరుగా వారి బ్యాంకు ఖాతాల్లోకి జమ అవుతాయి. అంతకుముందు, జూన్ 18, 2024న, ప్రధానమంత్రి మోదీ నుంచి రూ.9.26 కోట్ల మంది రైతుల ఖాతాలకు సమ్మాన్ నిధిని రిలీజ్ చేశారు. వారణాసి పర్యటనలో భాగంగా మోదీ దాదాపు రూ.2,200 కోట్ల విలువైన అభివృద్ధి ప్రాజెక్టులను ప్రారంభించడంతోపాటు శంకుస్థాపన చేశారు. వీటిలో రోడ్లు, ఆసుపత్రులు, స్కూళ్లు సహా రకరకాల మౌలిక సదుపాయాలు ఉన్నాయి. ఈ ప్రాజెక్టులు వారణాసి ప్రజల జీవితాలను మరింత మెరుగుపరుచనున్నాయి. ఈ అభివృద్ధి ప్రాజెక్టులు స్థానిక యువతకు ఉపాధి అవకాశాలను కూడా పెంచబోతున్నాయని తెలిపారు. ఇలాంటి ప్రాజెక్టులు రైతుల జీవితాలు, గ్రామీణ భారతాన్ని మరింత బలోపేతం చేస్తాయన్నారు. ఈ కర్యక్రమంలో సిఎం యోగి తదితరులు పాల్గొన్నారు.

## కేంద్రం సహకరించకపోయినా ఇందిరమ్మ ఇండ్లు ఆగవు

(మొదటి పేజీ తరువాయి)

ఒక్కో ఇంటికి గ్రామీణ ప్రాంతాల్లో రూ. 72 వేలు, పట్టణ ప్రాంతాల్లో రూ. 1.52 లక్షలు కేంద్రం ఇస్తుందని కానీ రాష్ట్ర ప్రభుత్వం రూ. 5లక్షలు ఇస్తుందని తెలిపారు. కేంద్రం నుంచి అరకొర సహాయంపై ఆధారపడకుండానే రాష్ట్రంలో అనుకున్న ప్రకారం ఇందిరమ్మ ఇండ్లు నిర్మిస్తున్నామని అన్నారు. కేంద్రం సూచించిన విధంగా రీసర్వే కూడా చేపట్టామని ఇది తుది దశలో ఉందన్నారు. వాస్తవానికి లబ్దిదారుల ఎంపికలో కేంద్ర నిబంధనల కంటే రాష్ట్ర ప్రభుత్వ నిబంధనలే పకడ్బందీగా ఉన్నాయన్నారు. ఇండ్ల నిర్మాణ పనులు కూడా ఆశించిన స్థాయిలో పురోగతిలో ఉన్నాయని సంతృప్తి వ్యక్తం చేశారు. ఒక దశ దిశ లేకుండా గత ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను నిర్మించిందని వీటిలో చాలా వరకు అసంపూర్తిగా నిర్మాణంలో ఉన్నాయని కనీస వసతులు కూడా లేవని అన్నారు. వీటన్నింటికీ అవసరమైన మరమ్మతులు చేపట్టి లబ్దిదారులకు కేటాయించబోతున్నామని తెలిపారు. భూ భారతికి సంబంధించి వచ్చిన దరఖాస్తుల్లో ప్రధానంగా సాదాబైనామాలకు సంబందించినవే ఉన్నాయని ఈ అంశం హైకోర్టు పరిధిలో ఉందని కోర్టు తీర్పురాగానే పరిష్కరించే విధంగా ప్రణాళికలు సిద్ధం చేసి ఉంచామన్నారు.

### తెలంగాణ చరిత్ర, ఉద్యమం, కళలపై పుస్తకాన్ని ఆవిష్కరించిన మంత్రి పొంగులేటి

మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పిఎ, డిప్యూటీ తహశీల్దార్ డాక్టర్ పైళ్ల నవీన్‌రెడ్డి రచించిన తెలంగాణ చరిత్ర, ఉద్యమం, కళలు మరియు సాహిత్యం ఐదవ ఎడిషన్‌ను మంత్రి ఆవిష్కరించారు. పుస్తక రచయిత నవీన్ రెడ్డిని ఈ సందర్భంగా మంత్రి అభినందించారు. మూస పద్ధతిని వదిలి సరికొత్త ఆలోచనా విధానంతో ప్రస్తుత పోటీ పరీక్షలకు అనుగుణంగా పుస్తకాన్ని రచించడం అభినందనీయమన్నారు.

# రైతును రారాజును చేయడమే మోదీ లక్ష్యం

(మొదటి పేజీ తరువాయి)

రైతుల ఖాతాల్లో రూ.3.89 లక్షల కోట్లకుపైగా సొమ్మును జమ చేసిన ఘనత మోదీ ప్రభుత్వానికే దక్కిందన్నారు. తెలంగాణ విషయానికొస్తే 30లక్షల 80 వేల మందికిపైగా రైతుల ఖాతాల్లో ఇప్పటి వరకు రూ.13 వేల కోట్లు జమ చేసినట్టు వివరించారు. ప్రధానమంత్రి కిసాన్ ఉత్సవ్ దివస్ కార్యక్రమంలో భాగంగా కేంద్ర మంత్రి బండి సంజయ్ కరీంనగర్ జిల్లా చొప్పదండి మండల కేంద్రంలో శనివారం జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్రమోదీ వారణాసి నుండి కిసాన్ ఉత్సవ్ దివస్ లో చేసిన ప్రసంగాన్ని బండి సంజయ్ ఆసక్తిగా తిలకించారు. అనంతరం మోదీ బటన్ నొక్కి దేశవ్యాప్తంగా 9.7 కోట్ల మంది రైతుల ఖాతాల్లో కిసాన్ సమ్మాన్ నిధి సొమ్మును జమ చేశారు. కరీంనగర్ జిల్లా విషయానికొస్తే... 1 లక్షా 81 వేల 305 మంది రైతుల ఖాతాల్లో 36 కోట్ల 26 లక్షల 10 వేల రూపాయల కిసాన్ సమ్మాన్ నిధి సొమ్మును జమ చేశారు. ఒక్క చొప్పదండి మండలంలోనే 4 వేల 612 మంది రైతుల అకౌంట్లో 92 లక్షల 24 వేల రూపాయలను జమ చేయడం గమనార్హం.

అనంతరం చొప్పదండిలో అదే వేదికపై జరిగిన సైకిళ్ల పంపిణీ కార్యక్రమంలో బండి సంజయ్ తోపాటు జిల్లా కలెక్టర్ పమేల సత్పతితోపాటు జిల్లా ఉన్నతాధికారులు, బీజేపీ జిల్లా అధ్యక్షులు గంగాడి క్రిష్ణారెడ్డి, మాజీ ఎమ్మెల్యే బొడిగె శోభ తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా బండి సంజయ్ చేసిన ప్రసంగంలోని ముఖ్యాంశాలు.

ఈరోజు కాశీ విశ్వనాథుడి ప్రసాదంగా కిసాన్ సమ్మాన్ నిధి సొమ్మును రైతులకు అందజేయడం గొప్ప కార్యక్రమం. దేశవ్యాప్తంగా 9 కోట్ల 70 లక్షల మంది రైతుల అకౌంట్లో నేరుగా డబ్బులు వేయడం మామూలు విషయం కాదు. ప్రపంచంలోనే ఇంత పెద్ద గొప్ప స్కీం మరొకటి లేదు. ఇది వరల్డ్ రికార్డు. దళారులు, పైరవీలతో పనిలేకుండా నేరుగా ఏటా రూ.6 వేల సొమ్మును రైతుల ఖాతాల్లో జమ చేస్తున్నారు. తొలిసారి 2019 ఫిబ్రవరిలో 9 కోట్ల 70 లక్షల మందికిపైగా రైతుల ఖాతాలో జమ చేశారు. నాటి నుండి నేటి వరకు ఎన్ని ఇబ్బందులు వచ్చినా అధిగమిస్తూ క్రమం తప్పకుండా రైతుల ఖాతాల్లో కిసాన్ సమ్మాన్ నిధి పైసలను జమ చేస్తున్న ఘనత మోదీగారికే దక్కింది. గత ఐదేళ్లలో 19వ విడతలుగా నిధులను చేసినం. ఇప్పటి వరకు ఈ స్కీం కింద 3 లక్షల 69 వేల 561 కోట్లను రైతుల అకౌంట్లో వేశారు. ఈ రోజు 20వ విడత కింద మరో 20 వేల 834 కోట్ల రూపాయలను 9 కోట్ల 70 లక్షల మంది రైతుల ఖాతాల్లో జమ చేయబోతున్నాం.

తెలంగాణ విషయానికొస్తే ఈ స్కీం కింద 30 లక్షల 80 వేల మందికిపైగా రైతులు లబ్ది పొందుతున్నారు. గత 19 దఫాలుగా ఒక్క తెలంగాణ రైతాంగానికి 13 వేల 8 కోట్ల 29 లక్షల రూపాయల నగదును వారి ఖాతాల్లో నేరుగా జమ చేశాం. ఈరోజు మరో 620 కోట్ల రూపాయలు జమ చేస్తుండటం సంతోషంగా ఉంది. ఎన్నికలతో, ఓట్లతో సంబంధం లేకుండా ఎన్ని ఇబ్బందులు వచ్చినా ఠంచన్ గా కోట్లాది మంది రైతుల అకౌంట్లో డబ్బును జమ చేస్తున్న ఘనత మోదీ సర్కార్‌దే. టెన్త్ విద్యార్థులకు సైకిళ్ల పంపిణీకి అద్భుతమైన స్పందన లభిస్తోంది. దేశవ్యాప్తంగా విస్తృత ప్రచారం జరుగుతోంది. ఢిల్లీలో చాలా మంది ఎంపీలు ఇదే విషయంపై అడుగుతున్నారు. రాబోయే రోజుల్లో పేదలను ఆదుకునేందుకు యత్నిస్తా. ప్రభుత్వ పాఠశాలలను మరింతగా అభివృద్ధి చేసేందుకు క్రుషి చేస్తా. వాస్తవానికి సైకిళ్ల పంపిణీ చేయడానికి నిర్మల్ పాదయాత్రలో ఎదురైన అనుభవాలే కారణం. స్కూల్ కు వెళ్లడానికి సైకిల్ లేకపోవడంతో చదువుకు దూరమైన విద్యార్థి దుస్థితిని చూసిన తరువాతే సైకిళ్లను పంపిణీ చేయాలనే ఆలోచన వచ్చిందన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లో బాగా చదివి టెన్త్ ఉత్తీర్ణులయ్యే విద్యార్థులకు భవిష్యత్తులో ఇంటర్ విద్యార్థులకు స్కూటీ ఇచ్చేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఇకపై మీరంతా తల దించుకుని చదవండి. భవిష్యత్తులో తలఎత్తుకునేలా ఉద్యోగాలు చేస్తారు. మీ తల్లిదండ్రులు మిమ్ముల్ని పెంచే దుకు ఎన్ని కష్టాలు పడుతున్నారో గుర్తుకు తెచ్చుకుని కష్టపడి చదవండి.

# గాలిలో కలిసిపోయిన కాంగ్రెస్ 'బీసీ డిక్లరేషన్'!

(మొదటి పేజీ తరువాయి)

కార్యాచరణ చేపట్టలేదు. హైకోర్టు మూడు నెలల్లోగా స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలంటూ చివాట్లు పెట్టిన తర్వాతనే కాంగ్రెస్ ప్రభుత్వం బీసీ రిజర్వేషన్లపై ఆర్డినెన్స్ తీసుకొచ్చింది. 243డి(6) క్లాజ్ ప్రకారం స్థానిక సంస్థల రిజర్వేషన్లను నిర్ణయించే అధికారం రాష్ట్ర ప్రభుత్వానికే ఉంది. అయినా రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం తన బాధ్యతను నిర్వర్తించకుండా, తమ వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకు కేంద్రంపై నిందలు వేస్తోంది. 42% బీసీ డిక్లరేషన్ అనే హామీని కాంగ్రెస్ పార్టీ ఇచ్చింది. అప్పుడు కేంద్ర ప్రభుత్వంతో సంబంధం లేకుండా డిక్లరేషన్‌ను విడుదల చేశారు. ఇప్పుడు ఆ బిల్లును అమలు చేయాల్సిన బాధ్యత కూడా రాష్ట్ర ప్రభుత్వా నిదే. కానీ కేంద్రంపై నెపం మోపడం ఏమిటి? దీనిపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమాధానం చెప్పాలి.

42% బీసీ రిజర్వేషన్ల విషయంలో బీసీలను మోసం చేస్తున్న ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ప్రజలకు క్షమాపణ చెప్పాలి. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామన్నారు. కానీ అసలు నిజం ఏమిటంటే... అందులో కేవలం 32 శాతం మాత్రమే బీసీలకు ఇవ్వాలనుకుంటు న్నారు. మిగతా 10 శాతం మాత్రం ఎంఐఎం చెప్పినట్టు, ఓవైసీ సోదరుల ఒత్తిడితో ముస్లింలకు కేటాయించాలని చూస్తున్నారు. మతపరమైన రిజర్వేషన్లను బీసీ రిజర్వేషన్ పేరిట తేవడాన్ని బిజెపి తీవ్రంగా ఖండిస్తోంది. బీసీల పట్ల నిజమైన చిత్తశుద్ధి ఉంటే... 42% రిజర్వేషన్లలోని ముస్లింలకు కేటాయించిన 10% రిజర్వేషన్లను ఎత్తివేయాలి. బీసీ సామాజిక వర్గానికి చెందిన నరేంద్ర మోదీని ప్రధానమంత్రిగా చేసిన పార్టీ బిజెపి. బీసీ కమిషన్‌ను తీసుకొచ్చి, దానికి రాజ్యాంగబద్ధత కల్పించినది కూడా బీజేపీయే. కేంద్ర కేబినెట్‌లో 27 మంది బీసీ మంత్రులు ఉన్నారు. బిజెపి పాలిత రాష్ట్రాల్లో ఐదుగురు ముఖ్యమంత్రులు బీసీలు. 1947 నుంచి ఇప్పటివరకు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో గానీ, తెలంగాణలో గానీ ఒక్క బీసీని కూడా ముఖ్యమంత్రిగా చేయని పార్టీ కాంగ్రెస్.

రాష్ట్రంలోని తొమ్మిది కార్పొరేషన్‌లకు చైర్మన్లను నియమించగా.. అందుకో కేవలం ఒక్కరే బీసీ కావడం కాంగ్రెస్ వైఖరిని చూపిస్తోంది. కాంగ్రెస్ కేబినెట్‌లో కేవలం ముగ్గురు బీసీ మంత్రులే ఉన్నారు. గత జీహెచ్ఎంసీ ఎన్నికల్లో 50 బీసీ డివిజన్లలో 35 డివిజన్లు మజ్లిస్‌కు కేటాయించారు. దీనివల్ల బీసీల హక్కులను కాలరాశారు. ఇప్పుడు బీసీలను మరోసారి మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాటం చేయాలి.

బీఆర్ఎస్ హయాంలో ఎంబీసీ కార్పొరేషన్‌ను ఏర్పాటు చేశారు. కానీ ఎంబీసీల సంక్షేమం కోసం తగిన విధంగా పనిచేయలేదు. సంచార జాతుల సహా అనేక బీసీ కులాల అభివృద్ధిపై దృష్టి పెట్టలేదు. బీసీలకు పెద్దపీట వేస్తున్న బీజేపీకి బీసీ సమాజం అండగా ఉంది. ఈ విషయాన్ని తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ బీసీలను భారతీయ జనతా పార్టీ నుంచి దూరం చేయాలనే కుట్ర చేస్తోంది. కాంగ్రెస్ పార్టీకి చిత్తశుద్ధి ఉంటే 42% బీసీ రిజర్వేషన్లను పక్కాగా అమలు చేయాలి. దానికి బీజేపీ మద్దతు తెలుపుతుంది. కానీ అందులో 10% ముస్లింలకు రిజర్వేషన్లు కేటాయించడం సరికాదు.

దత్తాత్రేయని గరవర్నర్ గా, బీజేపీ ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షులు డాక్టర్ కె.లక్ష్మణ్‌ని రాజ్యసభ సీటు కేటాయించింది. అనేకమంది బీసీలకు ఇతర పదవులు, హోదా కల్పించింది బీజేపీ మాత్రమే. మరి కాంగ్రెస్ పార్టీ బీసీలకు ఏ పదవులు ఇచ్చింది? కాంగ్రెస్ పార్టీలో బీసీలకు తీవ్ర అన్యాయం జరిగింది. అందువల్ల బీజేపీని ప్రశ్నించే నైతిక హక్కు కాంగ్రెస్ పార్టీకి లేదు. ఈ మహాధర్నాకు వచ్చిన బీసీలను చూసైనా సీఎం రేవంత్ రెడ్డి కళ్లు తెరువాలి. స్థానిక సంస్థల్లో 42% బీసీ రిజర్వేషన్లను తక్షణం అమలు చేయాలి. సీఎం రేవంత్ రెడ్డి 50 సార్లు ఢిల్లీకి వెళ్లినా... అక్కడ కాంగ్రెస్ అధిష్ఠానం నుంచి అపాయింట్‌మెంట్ దొరకడంలేదు. అందుకే జంతర్ మంతర్ వద్ద బీసీ రిజర్వేషన్ల ధర్నా పేరుతో నాటకమాడు తున్నారు.

బీజేపీ ప్రపంచంలోనే అతిపెద్ద పార్టీ. అత్యధికంగా బీసీ ఎంపీలు, మంత్రులు బిజెపిలో ఉన్నారు. బడుగు బలహీన వర్గాల అభివృద్ధికే బీజేపీ విధానాలు కేంద్రీకృతమై ఉన్నాయి. ముద్ర లోన్లు, స్టార్టప్ ఇండియా, స్టాండప్ ఇండియా వంటి పథకాలు బీసీల సంక్షేమం కోసం తీసుకు వచ్చారు. యూపీఏ హయాంలో కేంద్రంలో చిదంబరం మంత్రి పదవిలో ఉన్నప్పుడు, 2011లో సామాజిక, ఆర్థిక, విద్యా, రాజకీయ, కుల స్థితిగతులపై కులగణన జరిపారు. అయితే ఆ గణాంకాలను ఎందుకు బుట్టదాఖలుచేశారు? ఆ రిపోర్టును ఎందుకు బయటపెట్టలేదు?

బీసీ రిజర్వేషన్ల విషయమై మాట్లాడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం... మరి కర్ణాటకలో ఎందుకు అమలు చేయడం లేదు? అక్కడ కూడా మీ ప్రభుత్వమే కదా? కర్ణాటకలో మాదిరిగానే తెలంగాణలో కూడా కాంగ్రెస్ పార్టీ బీసీలను మోసం చేస్తోంది. బీసీలకు పెద్దపీట వేసి న్యాయం చేసేది బీజేపీయే.. రాబోయే ఎన్నికల్లో బీజేపీని గెలిపించాలని కోరుతున్నాం.

# సామాజిక న్యాయం కాంగ్రెస్‌కే సాధ్యం

(మొదటి పేజీ తరువాయి)

తెచ్చేందుకు కాంగ్రెస్ కృషి చేస్తోంది. మా పార్టీ దేశానికి ఏం చేసిందని విమర్శిస్తున్నారు. 140 ఏళ్ల క్రితం దేశ ప్రజల స్వాతంత్ర్యం కోసం కదం తొక్కింది. ఆంగ్లేయులను ఓడించింది. భారత్ నుంచి ఉగ్రవాదులను పారద్రోలేందుకు ఇందిరాగాంధీ కృషి చేశారు. దేశం కోసం ఇందిరాగాంధీ, రాజీవ్‌గాంధీ అమరులయ్యారు. యూపీఏ1 సమయంలో సోనియాగాంధీ ప్రధాని కావాలని అందరూ కోరారు. కానీ, ప్రధాని పదవిని ఆమె త్యాగం చేశారు. 2004లోనే రాహుల్‌గాంధీ కేంద్ర మంత్రి అయ్యేవారు. ఆయన కోరుకుంటే 2009లోనే ప్రధాని అయ్యేవారు. కానీ ప్రధాని, కేంద్ర మంత్రి పదవులు పార్టీ సీనియర్ నేతలకు ఇచ్చారు. కార్యకర్తగానే ప్రజల కోసం రాహుల్‌గాంధీ పనిచేశారు. సామాజిక న్యాయం కోసం 25 ఏళ్లుగా పోరాడుతున్నారు. మరోవైపు నరేంద్ర మోదీ 25 ఏళ్లుగా కుర్చీ వదలట్లేదు. 2001లో సీఎం అయినప్పటి నుంచి ఆయన కుర్చీలోనే ఉన్నారు. భాజపా సంఘ్ పరివార్ మోదీని తప్పించేందుకు ప్రయత్నించింది. కానీ అందుకు ఆయన రాజీ పడలేదు. 75 ఏళ్లు దాటిన వ్యక్తులు కుర్చీ వీడాలని మోహన్ భగవత్ చెప్పారు. కానీ 75 ఏళ్లు దాటినా.. మోదీ అందుకు సిద్ధంగా లేదు. ఇదే నిబంధనతో అద్వాణీ, మనోహర్ జోషిని తప్పించారు. మోదీని సీఎం పదవి నుంచి తప్పించేందుకు గతంలో వాజ్‌పేయి, ప్రధాని పదవి నుంచి తప్పించేందుకు మోహన్ భాగవత్ ప్రయత్నించారు. ఆయన్ను తప్పించడం వారి వల్ల కాలేదు. వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో మోదీకి వ్యతిరేకంగా రాహుల్‌గాంధీ పోరాటం విజయవంతం కాబోతుందని అన్నారు. దేశంలో సామాజిక న్యాయం, దళితులు, ఆదివాసీల సంక్షేమం కోసం కృషి చేసింది కాంగ్రెస్ పార్టీ అని, రేవంత్ రెడ్డి కొనియాడారు. ప్రధాని నరేంద్ర మోడీ నేతృత్వంలో రాజ్యాంగం ప్రమాదంలో ఉందని, 11 ఏళ్లుగా సామాజిక న్యాయం కోసం ఆలోచించడంలేదని, దేశానికి మార్గదర్శనం కోసం మనుసింఘ్వీ నేతృత్వంలో సదస్సు నిర్వహించడం గొప్పవిషయమన్నారు. సామాజిక న్యాయాన్ని ముందుకు తీసుకెళ్లేందుకు కార్యాచరణ చేస్తున్నామన్నారు. తెలంగాణ ప్రజల పక్షాన చెబుతున్నా.. రాహుల్ గాంధీని భారత ప్రధానిని చేసి తీరుతామని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. గతంలో దేశానికి ప్రధాని అయ్యే ఛాన్స్ వచ్చిన రాహుల్ గాంధీ వదులుకున్నారని.. కానీ వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం సాధిస్తుంది రాహుల్ గాంధీ దేశ ప్రధాని అవుతారని జోస్యం చెప్పారు. మోడీని ప్రధాని గద్దె మీద నుంచి కిందకు దించడం ఒక్క రాహుల్ గాంధీకే సాధ్యమన్నారు. మోడీని తరిమికొట్టి భారత రాజ్యాంగాన్ని రక్షిస్తామని పేర్కొన్నారు. మోడీని ఓడిస్తాం.. భారత రాజ్యాంగాన్ని కాపాడుకుంటామన్నారు. మాది ఎప్పటికీ ప్రజల పక్షమేనన్నారు. పాకిస్థాన్ ను ఇందిరా గాంధీ రెండు ముక్కలు చేశారు. తీవ్రవాదంపై పోరాటం చేసి దేశం కోసం ప్రాణత్యాగం చేసిన గొప్ప వ్యక్తులు ఇందిరాగాంధీ, రాజీవ్ గాంధీ అని కొనియాడారు.

## లోకేష్ మాటలు తెలంగాణ ప్రజలు నమ్మరు

(మొదటి పేజీ తరువాయి)

సీఎం అన్నారు. నీళ్లు, నిధులు, నియామకాల పేరిట అధికారంలోకి వచ్చిన టిఆర్ఎస్ 10 సంవత్సరాలు మొద్దు నిద్రపోయి గోదావరి నదిపై ప్రాజెక్టులు పూర్తి చేయకపోవడంతో బనకచర్ల జల వివాదం తెరపైకి వచ్చింది. టిఆర్ఎస్ తెలంగాణ రాష్ట్రానికి ద్రోహం చేసిందని డిప్యూటీ సీఎం ఆరోపించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డిలు ఢిల్లీకి వెళ్లడంతోనే బనకచర్ల ఆగిందని డిప్యూటీ సీఎం తెలిపారు.

దొంగతనంగా కేటీఆర్ లోకేష్ ను ఎందుకు కలిశారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రశ్నించారు, బనకచర్ల కడతామని ఏపీ ప్రభుత్వం అంటే, దాన్ని కట్టనివ్వమని టిఆర్ఎస్ ప్రచారం మొదలుపెట్టాలని తెలంగాణ ప్రజల దృష్టిని మళ్లించాలని రాత్రిపూట కేటీఆర్, లోకేష్ మాట్లాడుకున్నారని డిప్యూటీ సీఎం తెలిపారు. బనకచర్ల విషయంలో బీఆర్ఎస్ టీడీపీ కూడా బలుక్కొని తెలంగాణ ప్రభుత్వంపై కుట్రలు చేస్తున్నాయని డిప్యూటీ సీఎం తెలిపారు. పోలవరం ప్రాజెక్టు కడితే ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని ఏడు మండలాల్లోని రెండు లక్షల ఎకరాలు, లక్షలాదిమంది గిరిజనులు ముంపునకు గురి అవుతారని తెలంగాణ కాంగ్రెస్ నాయకత్వం సోనియాగాంధీకి విన్నపం చేస్తే చట్టం లోంచి ఆ ఏడు మండలాలను తీసివేసి గిరిజనులకు సోనియాగాంధీ న్యాయం చేశారని వివరిం చారు. రాష్ట్ర విభజన తర్వాత బిజెపి, బీఆర్ఎస్ కుమ్మక్కై ఏడు మండలాలు, రెండు లక్షల ఎకరాలకు సంబంధించి ఆర్డినెన్స్ తీసుకువచ్చారని డిప్యూటీ సీఎం వివరించారు. ఏడు మండలాలకు సంబంధించిన ఆర్డినెన్స్‌ను ప్రశ్నిస్తాం. తెలంగాణ ప్రజలను గుండెలో పెట్టుకొని కాపాడుతాం అన్నారు.

నీళ్ల పేరు చెప్పి అధికారంలోకి వచ్చిన టిఆర్ఎస్ 10 సంవత్సరాల పాలనలో అటు గోదావరి కానీ ఇటు కృష్ణా నదిపై ఒక్కటంటే ఒక్క ప్రాజెక్టును పూర్తి చేయలేదని అన్నారు. కృష్ణా నదిపై నిర్మించిన జూరాల, నెట్టెంపాడు, కోయిల్ సాగర్, కల్వకుర్తి ఎత్తిపోతల శ్రీశైలం, నాగార్జునసాగర్ ప్రాజెక్టులన్ని కాంగ్రెస్ ప్రభుత్వాలు చేపట్టి పూర్తి చేశాయి అన్నారు. గోదావరి నదిపై ఎస్సారెస్పీ, శ్రీపాద ఎల్లంపల్లి, దేవాదుల ఎత్తిపోతల, ఇందిరా, రాజీవ్ సాగర్ ప్రాజెక్టులన్ని కాంగ్రెస్ ప్రభుత్వాలే ప్రారంభించారని తెలిపారు. కృష్ణా నదిపై నిర్మించాల్సిన పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టుకు సంబంధించి కాంగ్రెస్ ప్రభుత్వం జీవో జారీ చేయగా 10 సంవత్సరాలు పరిపాలించిన టిఆర్ఎస్ ఒక ప్రాజెక్టును పూర్తి చేయలేకపోయింది అన్నారు.

గోదావరి నదిపై 152 మీటర్ల ఎత్తులో ప్రాణహిత చేవెళ్ల నిర్మించాలని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిపాదించగా నాటి సీఎం కేసీఆర్ దానికంటే కింది భాగాన 100 మీటర్ల ఎత్తులో కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మించారని తెలిపారు. 38 వేల కోట్లతో పూర్తయ్యే ప్రాణహిత చేవెళ్లను వదిలిపెట్టి 1.20 లక్షల కోట్లతో కాళేశ్వరం నిర్మించగా అది కృంగి కూలిపోయిందని అన్నారు. 10 సంవత్సరాల టిఆర్ఎస్ పాలనలో నీళ్లు రాలేదు, నిధుల దోపిడీ జరిగింది, ఎవరు ఎక్కడ ఏం మాట్లాడినా అరెస్టులకు దిగి రాష్ట్రం మొత్తం భయభ్రాంతుల వాతావరణాన్ని సృష్టించారనీ డిప్యూటీ సీఎం అన్నారు. రాయలసీమ ఎత్తిపోతల పై ప్రాంతంలో తెలంగాణ భూభాగంలో ఒక డ్యామ్ కడితే పెద్ద ఎత్తున కృష్ణ నీటిని తీసుకునే అవకాశం ఉన్న నాటి టిఆర్ఎస్ నేతలు ఎందుకు ఆలోచన చేయలేదని అన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకాన్ని వేగవంతం చేశామని తెలిపారు.

పర్యాటక రంగంలో తెలంగాణ ప్రపంచాన్ని ఆకర్షించేలా పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు కృషి చేస్తున్నారని తెలిపారు. అధికారంలోకి వచ్చిన నాటి నుంచి అప్పుల భారం ఉన్నప్పటికీ వాటిని అధిగమించి గత ప్రభుత్వ పెద్దలు చేసిన అప్పులకు 6,500 కోట్లు ప్రతినెల వడ్డీ కడుతూ, ప్రభుత్వ ఉద్యోగులకు ప్రతినెల మొదటి తేదీనే జీతాలు ఇస్తున్నాం అన్నారు. ఇందిరమ్మ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి నేటి వరకు ప్రజల సంక్షేమం కోసం లక్ష కోట్ల రూపాయలు ఖర్చు చేసినట్లు డిప్యూటీ సీఎం వివరించారు.

ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఆరోగ్యశ్రీ వైద్య పరిమితిని 10 లక్షలకు పెంచాం, ఇప్పటివరకు ఆర్టీసీ బస్సుల్లో మహిళలు 200 కోట్ల సార్లు ఉచితంగా ప్రయాణం చేశారని ఈ ఖర్చును రాష్ట్ర ప్రభుత్వం 6680 కోట్లు మహిళల పక్షాన ఆర్టీసీకి చెల్లించిందని తెలిపారు. దేశ చరిత్రలో ఎక్కడా లేనివిధంగా పేదలకు 5 లక్షలతో ఒక్కో ఇంటిని నిర్మిస్తున్నాం ప్రతి నియోజకవర్గంలో 3500 ఇళ్ల చొప్పున రాష్ట్రవ్యాప్తంగా నాలుగున్నర లక్షల ఇళ్లు మొదటి దశలో నిర్మించేందుకు 22,500 కోట్లు ఖర్చు చేస్తూ రాష్ట్రవ్యాప్తంగా వడివడిగా ఇందిరమ్మ ఇల్లు నిర్మిస్తున్నాం గత పది సంవత్సరాల కాలంలో ఒక్క ఇల్లు పేదలకు పంచలేదు అని డిప్యూటీ సీఎం వివరించారు.

### కొల్లాపూర్‌లోని రాజకీయ ఓనమాలు దిద్దుకున్నాను: భట్టి

మా సోదరుడు స్వర్గీయ మల్లు అనంత రాములు 1980లో నాగర్ కర్నూల్ ఎంపీగా పోటీ చేసిన సమయంలో తాను విద్యార్థిగా ఉన్నానని, ఆ సమయంలో తనను కొల్లాపూర్ ఇన్చార్జిగా నియమించారని ఆనాడే తాను రాజకీయ ఓనమాలు దిద్దుకున్నారని వివరించారు.

నియోజకవర్గ ఇన్చార్జిగా ఊరూరా తిరిగి ప్రజలతో మమేకం కావడం కొల్లాపూర్ తోనే ప్రారంభమైందని, తనకు మధిర నియోజకవర్గంతో ఎంతటి అనుబంధం ఉందో కొల్లాపూర్ తోను అంతే అనుబంధం ఉందని డిప్యూటీ సీఎం తెలిపారు.

## క్రీడా పాలసీ లేకపోవడం వల్ల యువత పెడదారి

(మొదటి పేజీ తరువాయి)

పెరిగిపోయాయి. డ్రగ్స్, గంజాయి నియంత్రణకు ఈగల్ ఫోర్స్ ను ఏర్పాటు చేశాం. దేశంలో క్రీడలను ప్రోత్సహించకపోవడం వల్ల యువత డ్రగ్స్ కు అలవాటు పడే ప్రమాదం ఉంది. తెలంగాణ చైతన్యవంతమైన గడ్డ. తెలంగాణ ఉద్యమంలో యువత ముందుండి పోరాడారు. అలాంటి యువత ఇప్పుడు వ్యసనాల బారిన పడుతున్నారు. క్రీడల్లో తెలంగాణ ప్రపంచంతోనే పోటీ పడేలా క్రీడా పాలసీ ని తీసుకు వస్తున్నాం. క్రీడల్లో రాజకీయ జోక్యం తగ్గించడానికి పబ్లిక్ , ప్రైవేట్ భాగస్వామ్యం లో క్రీడా పాలసీ ఉంటుంది. క్రీడలతో పాటు వివిధ రంగాల్లో విజయవంతమైన వారితో బోర్డు ఏర్పాటు చేశాం. రాష్ట్ర ప్రభుత్వం ఈ విషయంలో పరిమితమైన పాత్ర పోషిస్తుంది. 1956 లో జరిగిన ఒలంపిక్స్‌లో నాలుగో స్థానం సాధించిన ఫుట్ బాల్ జట్టులో హైదరాబాద్‌కు చెందిన వారు 9 మంది ఉన్నారు. అజారుద్దీన్, వీవీఎస్ లక్ష్మణ్, రవికాంత్ రెడ్డి, సిరాజ్, నిక్కత్ జరీన్ , దీప్తి లాంటి అనేక మంది క్రీడాకారులు తెలంగాణ నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్నారు. సిరాజ్, నిక్కత్ జరీన్ కు గ్రూప్ వన్ ఉద్యోగం తో పాటు హైదరాబాద్ లో ఇంటి స్థలం ఇచ్చి ప్రోత్సహించాం.

ఫారా ఒలంపిక్స్ లో రాణించిన దీప్తికి కోటి రూపాయల నగదు బహుమతితో పాటు ఇంటి స్థలం ఇచ్చాం. చదువులోనే కాదు క్రీడల్లో రాణించినా రాష్ట్ర ప్రభుత్వం గుర్తిస్తుందనే సందేశం ఇచ్చాం. గత ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల క్రీడా మైదానాలు ఫంక్షన్ హాల్స్ గా మారాయి. సన్బర్న్ లాంటి ఈవెంట్స్ కు వేదికగా మారాయి. తెలంగాణలో స్పోర్ట్స్ యూనివర్సిటీ, స్పోర్ట్స్ అకాడమీ ఏర్పాటు చేస్తున్నాం. 140 కోట్ల జనాభా ఉన్న భారత దేశానికి ఒలంపిక్స్ లో ఒక్క గోల్డ్ మెడల్ రాకపోవడం దేశానికే అవమానం.ఒలంపిక్స్ లో దేశానికి 71వ స్థానం రావడం అందరూ ఆలోచించాల్సిన విషయం. దక్షిణ కొరియాలో ఒక్క స్పోర్ట్స్ యూనివర్సిటీకి 16 బంగారు పత కాలు వచ్చాయి.. ఒక్క అమ్మాయి కి 3 పతకాలు గెలుచుకుంది. క్రీడలకు తెలంగాణ ను వేదిక చేయడానికి ప్రయత్నం చేస్తున్నాం. విజన్ డాక్యుమెంట్ 2047 లో స్పోర్ట్స్ పాలసీ కి ఒక ఛాప్టర్ కేటాయించాం. నేషనల్ గేమ్స్ , కామన్వెల్త్ గేమ్స్, వరల్డ్ మిలటరీ గేమ్స్ ను నిర్వహించిన చరిత్ర హైదరాబాద్ కు ఉంది. వచ్చే ఒలంపిక్స్ నిర్వహణకు సిద్ధమని మనం ప్రకటించాం.. కాని అందులో ఒక్క పతకం కూడా రాకపోతే మన మొహం ఎక్కడ పెట్టుకుంటాం.?

డ్రగ్స్ సప్లై చేసేవాళ్లు తెలంగాణ వైపు చూస్తే ధైర్యం లేకుండా ఈగల్ ఫోర్స్ ను ఏర్పాటు చేశాం. గంజాయి, డ్రగ్స్ తీసుకునే వారు ఎంతటి పెద్దవారైనా ఈగల్‌ఫోర్స్ వదిలిపెట్టదు.



## మన ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో
# అలీ నవాబ్‌కు పరామర్శ

**కోరుట్ల, ఆగస్టు 02(వార్తా వేదిక సూర్య):**
తెలంగాణ స్టేట్ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు అలీ నవాబ్ అనారోగ్యంతో ఉన్న విషయం తెలుసుకొని మన ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ప్రధాన కార్యదర్శి కతిరాజ్ శంకర్, ఉపాధ్యక్షులు గిన్నెల శ్రీకాంత్, సహాయ కార్య దర్శి వనతడుపుల సంజీవ్, లీగల్ అడ్వైజర్ బద్రి సృజన్, అలీ నవాబ్ ఇంటికి వెళ్లి అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తామని భరోసా ఇచ్చి పరామర్శించారు. ఆయన యోగ క్షేమాలు అడిగి తెలుసుకొని సమయానికి మాత్రలు వేసుకొని వైద్యుల సూచన మేరకు ఆహారం తీసుకోవాలని ఆరోగ్యంపై తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. కష్టకాలంలో తనను ఆదరించిన ప్రతి ఒక్క పాత్రికేయునికి అన్ని విధాలుగా రుణపడి ఉంటానని టైగర్ అలీ నవాజ్ స్పష్టం చేశారు.

## బిడ్డకు తల్లిపాలు శ్రేయస్కరం : గౌరీ

**మైలర్‌దేవ్‌పల్లి,ఆగస్టు 02(వార్తా వేదిక సూర్య):** తల్లి పాలు బిడ్డకు ఎంతో శ్రేయస్కరమని శివరాం పల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పబ్లిక్ హెల్త్ మేనేజర్ గౌరీ అన్నారు. ప్రపంచ తల్లి పాల దినోత్సవం సందర్భంగా రాజేంద్రనగర్ సర్కిల్ మైలర్ దేవ్ పల్లి డివిజన్ పరిధిలో మార్కండేయ నగర్‌లోని బస్తీ దవాఖాన లో అంగన్వాడీ కేంద్రం ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. తల్లిపాల



ప్రాముఖ్యతను వివరిస్తూ బిడ్డకు అందించవలసిన ముర్రుపాలను, వాటిలో ఉండే పోషకాలను వివరించారు. తల్లి తీసుకోవలసిన ఆహార నియమాలను తెలియజేశారు ఈ కార్యక్రమం లో అంగన్వాడీ టీచర్ రత్న, ఎ ఎన్ ఎం ప్రేమదేవి, ఆశవర్కర్లు, బాలింతలు గర్భిణీలు పాల్గొన్నారు.

## చెన్నూరులో గ్రంథాలయ భవనానికి శంకుస్థాపన

**చెన్నూర్, ఆగస్టు 02(వార్తా వేదిక సూర్య):** మంచిర్యాల జిల్లా చెన్నూరు పట్టణ కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో రూ.19 లక్షల వ్యయంతో నిర్మించనున్న గ్రంథాలయ భవనానికి శంకుస్థాపన చేసిన తెలంగాణ రాష్ట్ర కార్మిక, ఉపాధి మరియు గనుల శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి, ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న పిల్లలకు అవసరమైన వనరులు, మంచి వాతావరణం కల్పించడమే మా లక్ష్యం, ఈ గ్రంథాలయం విద్యార్థుల్లో విజ్ఞానాన్ని పెంపొందించే కేంద్రంగా నిలవనుంది, అని పేర్కొన్నారు. విద్యను ప్రోత్సహించడంలో పాఠశాలల పాత్ర ఎంతో ముఖ్యమైందని, ప్రభుత్వం విద్యా రంగ అభివృద్ధికి కట్టుబడి పని చేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు, స్థానిక ప్రజాప్రతి నిధులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## రేవంత్ ప్రభుత్వం బీసీల హక్కులను విస్మరిస్తోంది

**- బీజేపీ నేతలు ఆగ్రహం**

**మైలర్‌దేవ్‌పల్లి, ఆగస్టు 02(వార్తా వేదిక సూర్య):** కాంగ్రెస్ ప్రభుత్వం ముస్లింలకు బీసీ కోటాలో 10% రిజర్వేషన్ కేటాయించడం అవినీతిపరమైన చర్యగా అభి వర్ణిస్తూ, బీసీలకు పూర్తిగా 42% రిజర్వేషన్ ఇవ్వాలంటూ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావు ఆధ్వర్యంలో ఇందిరా పార్క్ వద్ద మహాధర్నా నిర్వహిచారు. ఈ




మహాధర్నాలో రాజేంద్రనగర్ నియోజకవర్గ ఇంచార్జ్, మైలర్‌దేవ్‌పల్లి డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస రెడ్డి గారు నియోజకవర్గ నాయకులు, డివిజన్ నాయకులు, పార్టీ కార్యకర్తలతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, కామారెడ్డి బీసీ డిక్లరేషన్‌ను వెంటనే అమలు చేయాలని, బీజేపీ డిమాండ్ చేసింది. కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలను మోసం చేస్తూ ఇచ్చిన హామీలను అమలు చేయకుండా కాలయాపన చేస్తోందని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు.

డిక్లరేషన్‌ను అమలు చేయకపోతే, బీజేపీ మరింత తీవ్ర స్థాయిలో ఉద్యమాన్ని ఉధృతం చేస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాజేంద్రనగర్ అసెంబ్లీ కన్వీనర్ మల్లేశ్ యాదవ్, జోగి రవి, నారాగూడెం మల్లారెడ్డి, రావుల భాస్కర్, మైలర్‌దేవ్‌పల్లి డివిజన్ అధ్యక్షుడు గోదా పాండు యాదవ్, మాజీ అధ్యక్షులు అడిగే జనార్ధన్, నెల్లుట్ల జగన్, సంతు గాడ్, బి. నరసింహ, ఎన్. మురళీధర్ రెడ్డి, వెంకటరమణ గుప్తా, శంకర్ రెడ్డి, అంజి, కొండల్, రామారావు, ఆదిముల శేఖర్, జి. శంకర్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే సంజయ్ రైతులకు బహిరంగ క్షమాపణ చెప్పాలి

**రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు డిమాండ్**



**కోరుట్ల, ఆగస్టు 02(వార్తా వేదిక సూర్య):**
కోరుట్ల నియోజకవర్గంలో రైతులకు యూరియా సరఫరా సరిపడ చేయడం లేదని ప్రభుత్వం పై అసత్య ఆరోపణలు చేసిన కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ బహిరంగ చర్చకు రాకుండా హైదరాబాద్ పారిపోయాడు అంటూ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీసీనియర్ నాయకుడు జువ్వడి కృష్ణారావుతీవ్రంగా మండిపడ్డారు ఇటీవల కోరుట్ల ఎమ్మెల్యే సంజయ్ రైతులకు యూరియా సరఫరా లో జింకు రెట్టింపు ధరకు కొనుగోలు చేస్తేనే పట్టాదారు పాస్ బుక్ కు ఒక బస్తా యూరియా ఇస్తున్నారని ప్రభుత్వం పై తీవ్రమైన ఆరోపణలు పత్రికముకంగా చేశారు దీనికి స్పందించిన రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులుజువ్వడి కృష్ణారావు యూరియా సరఫరా విషయంలో రైతులకు ఏమాత్రం ఇబ్బంది కలగకుండా సరఫరా చేస్తున్నదితెలంగాణ ప్రభుత్వమని అలాగే జింకు కొనుగోలుకు ఏ ఒక్క రైతును కూడా ఇబ్బంది పెట్టడం లేదని ఈ విషయం నిరూపించడానికి తాను బహిరంగ చర్చకు సిద్ధమని ఈనెల 2న కోరుట్ల మండలం ఐలాపూర్ రైతు వేదిక వద్దకు బహిరంగ చర్చకు రావాల్సిందిగా జువ్వాడి కృష్ణారావు డిమాండ్ చేసిన విషయం విధితమే అయితే స్థానిక ఎమ్మెల్యే ఈరోజు రైతు వేదిక వద్దకు బహిరంగ చర్చకు రాకుండా హైదరాబాద్ పారిపోయాడని కృష్ణ రావు అన్నారు ఐలాపూర్ రైతు వేదిక వద్ద బహిరంగ చర్చ కోసం అన్ని ఏర్పాట్లు చేసినప్పటికీ ఎమ్మెల్యే సంజయ్ చర్చకు రాకుండా వెళ్ళిపోయాడు ఈ సందర్భంగా జువాడి కృష్ణారావు మాట్లాడుతూ గతంలో టిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వం అధికారంలో ఉన్న సమయంలో పంట ప్రారంభమైన నాటి నుండి రైతులకు సరఫరా చేసినటువంటి యూరియా కంటే ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం 4అంతలఎక్కువ యూరియా సరఫరా చేసిందని అన్నారు టిఆర్ఎస్ ప్రభుత్వం సరఫరా చేసిన యూరియా కంటే ఈరోజు వరకు రాష్ట్ర ప్రభుత్వం 2166 టన్నుల యూరియా అదనంగా సరఫరా చేసిందని అన్నారు కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం రాష్ట్రానికి యూరియా సరఫరా చేయడంలో కోతవిధిస్తుందని అయినప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం దూరదృష్టి తో రైతులకు సరిపడా యూరియా అందించిందని అన్నారు ఒక రాష్ట్ర ప్రభుత్వం సొంత బడ్జెట్ నుండి 21 వేల కోట్ల రూపాయల రైతు రుణాలను మాఫీ చేసింది భారతదేశంలో తెలంగాణ రాష్ట్రంలోని కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఒక్కటేనని అన్నారు దీంతోపాటు తొమ్మిది రోజుల్లో 9,000 కోట్ల రూపాయలు రైతు భరోసా పథకం ద్వారా అందజేసిందని అన్నారు అలాగే రేషన్ కార్డులు అర్హులందరికీ పంపిణీ చేస్తున్నామని దీంతోపాటు ధన వంతుడు బీదవాడు అనే తేడా లేకుండా ధనవంతుడితో సమానంగా బీదవాడు భోజనం చేయాలని ఉద్దేశంతో భారతదేశంలోనే మొట్టమొదటిసారిగా సన్న బియ్యం పంపిణీ పథకాన్ని ప్రారంభించింది కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అని అన్నారు అలాగే రేషన్ కార్డు ఇచ్చిన ప్రతి ఒక్కరికి ఆరోగ్యశ్రీ పథకం కింద చేర్చిందని ఈ పథకాన్ని 5 లక్షల రూపాయల నుండి 10 లక్షల రూపాయల వరకు పెంచిందని గుర్తు చేశారు కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారెంటీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ వస్తున్నదని దీంతో బెంబేలెత్తిన టిఆర్ఎస్ పార్టీ నాయకులు రాష్ట్ర ప్రభుత్వం పై అసత్య ఆరోపణలు చేసి పబ్బం గడుపుకుంటున్నారని రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాల పట్ల ఏమాత్రం అవగాహన ఎమ్మెల్యే సంజయ్ కి లేదని నెలలో మూడు వారాలు హైదరాబాదులోనే ఉంటాడని కేవలం ఒక్క వారం రోజులు నియోజకవర్గంలో ఉంటాడని ఆ వారం రోజుల్లో రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను పంపిణీ చేసి తెల్లవారితే హైదరాబాదు చేరుతాడు అని అన్నారు.


మెట్పల్లిలోనే ఉంటానని నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉండి సేవ చేస్తానని మాట ఇచ్చి నెలలో మూడు వారాలు హైదరాబాదులోనే గడుపుతున్నాడని అన్నారు. ఇది ప్రజలు గమనించాలని కోరారు ఈ కార్యక్రమంలో జువ్వాడి కృష్ణారావుతో పాటు కోరుట్ల నియోజకవర్గంలోని ఆ యామండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎన్ఎస్‌యుఐ అధ్యక్షులు మాజీ జడ్పిటిసిలు మాజీ మండల పరిషత్ అధ్యక్షులు మాజీ ఎంపీటీసీలు మాజీ సర్పంచులు, రైతులు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# కోరుట్ల పట్టణంలోని త్రిశక్తి మాత ఆలయంలో లక్ష గాజుల అర్చన

**కోరుట్ల, ఆగస్టు 02(వార్తా వేదిక సూర్య):** కోరుట్ల పట్టణంలోని ఝాన్సీ రోడ్ లో గల గణేశ నవదుర్గా మండలి ఆధ్వర్యంలో త్రిశక్తి మాత ఆలయంలో శ్రావణమాసం రెండవ శుక్రవారం సందర్భంగా లక్ష గాజుల అర్చన కార్యక్రమం నిర్వహించారు. ఇట్టి కార్యక్రమంలో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని, అమ్మవారిని దర్శించుకొని, ప్రత్యేక పూజలు నిర్వహించి, అనంతరం లక్ష గాజుల అర్చన కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఈ సందర్భంగా గణేశ నవదుర్గా మండలి అధ్యక్షులు కటుకం గణేష్ మాట్లాడుతూ శ్రావణమాసం మహిళలకు అతి పవిత్రమైన మాసంగా పిలవబడుతుందని, అందులో భాగంగానే శ్రావణమాసం రెండవ శుక్రవారం సందర్భంగా ఆలయంలో లలిత సహస్రనామ పారాయణం నిర్వహించి, అనంతరం లక్ష గాజుల అర్చన కార్యక్రమం చేపట్టడం జరిగిందని ఆయన తెలిపారు.

దేవతలకు అత్యంత ప్రీతికరమైన మాసం. లక్ష్మీదేవి ఎంతో ఇష్టమైన ఈ మాసంలో ప్రతిరోజు ఉదయం, సాయంత్రం దీపారాధన చేయడం వల్ల దీర్ఘ సుమంగళి ప్రాప్తంతో పాటు అష్ట ఐశ్వర్యాలు



కలుగుతాయని పెద్దల ఉవాచ తిథిలతో కూడా సంబంధం లేకుండా అష్టమి, నవమి, అమావాస్య రోజుల్లో కూడా పూజలు, పండుగలు చేసే మాసం ఈ శ్రావణమాసం మాత్రమే. అందుకే దీన్ని అత్యంత శుభప్రదమైన మాసంగా భావిస్తారు. ఈ శ్రావణమాసంలో శివకేశవులను నిష్టతో అత్యంత భక్తి శ్రద్ధలతో పూజిస్తారని ఆయన అన్నారు. శ్రావణ సోమవారం, శ్రావణ మంగళవారం, శ్రావణ శుక్రవారం, శ్రావణ శనివారం ఇలా ఈ మాసంలో ప్రతిరోజు విశిష్టతతో కూడుకున్నదే. ఈ మాసంలో చేసే పూజలు విశేషమైన ఫలితాలు ఇస్తాయని భక్తుల నమ్మకం. ఈ శ్రావణమాసంలోనే వ్రతాలు, నోములు, ఉపవాసాలు పూజలు ఆచరిస్తారు. అందుకే ఈ మాసాన్ని ఆధ్యాత్మిక మాసం అని కూడా అంటారని కటుకం గణేష్ వివరించారు. అంతేకాకుండా శ్రావణమాసం మహిళలకు ఎంతో ప్రీతికరమైన పవిత్రమైనమాసం. ఎందుకంటే మహిళలు చేసే వ్రతాలు ఈ నెలలో ఎక్కువగా ఉంటాయి. అందుకే ఈ నెలను వ్రతాల మాసం అని, సౌభాగ్యాన్ని అందించే మాసమని పెద్దలు చెబుతారని కటుకం గణేష్ పేర్కొన్నారు. ఆలయానికి విచ్చేసిన భక్తుల సౌకర్యార్థం ఉచిత అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షులు కటుకం గణేష్, ప్రధాన కార్యదర్శి గజ్జెల శంకర్, కోశాధికారి అడువాల ప్రభాకర్, సభ్యులు గాజుల రమేష్, కరెంటు విజయ్, చింతకింది సత్యనారాయణ, కార్తీక్, ముల్క గంగాధర్ ఆలయ అర్చకులు శివ తదితరులు పాల్గొన్నారు.

# పరిసరాల పరిశుభ్రతపై శ్రద్ధ చూపాలి



**ప్రజలకు సూచించిన కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి**

**మైలర్‌దేవ్‌పల్లి, ఆగస్టు 02(వార్తా వేదిక సూర్య):**
రాజేంద్ర నగర్ నియోజకవర్గం, మైలార్‌దేవ్‌పల్లి డివిజన్‌లోని మధుబన్ కాలనీలో 'మాన్‌సూన్ జీహెచ్ఎంసీ స్పెషల్ డ్రైవ్' స్వచ్ఛ భారత్ కార్యక్రమంలో భాగంగా, రాజేంద్ర నగర్ ఇంచార్జ్ డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు. వర్షాకాలానికి సంబంధించిన సమస్యల పరిష్కారంపై దృష్టి సారించిన ఈ డ్రైవ్‌లో, లెగసీ వ్యర్థాలు, నిర్మాణ శిథిలాలు, మరియు ఆకుపచ్చ వ్యర్థాలను తొలగించేందుకు ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాలు శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ శ్రీనివాస్ రెడ్డి వివిధ విభాగాల అధికారులతో కలిసి బస్తీలో పర్యటించి, పారిశుద్ధ్య పనులను పర్యవేక్షించారు. అనంతరం విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు దోమల నివారణ, పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. ప్రజలు తమ వంతు బాధ్యతగా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, స్వచ్ఛభారత్ ఉద్యమంలో పాలుపంచుకోవాలని ఆయన కోరారు. ప్రధానమంత్రి పిలుపునకు అనుగుణంగా...





ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ మాట్లాడుతూ, మన ప్రియతమ ప్రధాని నరేంద్ర మోడీ పరిశుభ్రత కోసం సామూహిక ఉద్యమానికి నాయకత్వం వహిస్తున్నారని తెలిపారు. మహాత్మా గాంధీ కలలు కన్న పరిశుభ్ర భారతదేశాన్ని నెరవేర్చడానికి ప్రజలందరూ సహకరించాలని ప్రధాని ఇచ్చిన పిలుపును గుర్తు చేశారు. నరేంద్ర మోడీ సోషల్ మీడియా ద్వారా ప్రజల భాగస్వామ్యాన్ని ఎల్లప్పుడూ ప్రోత్సహించారని, అందులో భాగంగానే 'మై క్లీన్ ఇండియా' డ్రైవ్‌ను కూడా ప్రారంభించారని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో ఏఎంహెచ్ఓ రజనీకాంత్, డీపీఓ స్వాతి మేడమ్, వెటర్నరీ శ్రీకాంత్, ఎంటోమలజీ ఏఈ ఉదయ్ కిరణ్, శానిటరీ జవాన్ శేఖర్, రాంకీ నరసింహ రెడ్డి, ఎస్ఎఫ్ఏ జాషువా, విశాల్, యూసీడీ, యూబీడీ, శానిటరీ, ఎంటోమలజీ, వెటరినరీ స్టాఫ్, ఆర్పీలు మరియు సీనియర్ నాయకులు బుచ్చిరెడ్డి, ఎల్వీ రెడ్డి, నరసింహారెడ్డి, గోవర్ధన్, కిషోర్, ఉత్తమ్, కృష్ణారెడ్డి, అవినాష్, సత్యం, రాజ్ కుమార్, రామకృష్ణ, అమరేష్, మల్లికార్జున్, బస్తీ వాసులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# సింగరేణి కార్మిక కుటుంబాన్ని పరామర్శించిన మంత్రి వివేక్ వెంకటస్వామి

**చెన్నూర్, ఆగస్టు 02(వార్తా వేదిక సూర్య):**
మంచిర్యాల జిల్లా మందమర్రి సింగరేణి కె.కె.5 మైన్ లో విధులు నిర్వహిస్తున్న, కార్మికుడు రాచపల్లి శ్రవణ్ నిన్న రాత్రి 20 డిప్ 32 ఆఫ్ లెవెల్ వద్ద సైడ్ వాల్ కూలిపోయిన ఘటనలో దురదృష్టవశాత్తు ప్రాణాలు కోల్పోయిన, విషాద ఘటనపై తెలంగాణ రాష్ట్ర కార్మిక, ఉపాధి, గనుల శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి స్పందించి, ఉదయం మందమర్రి ఏరియా హాస్పిటల్ కు చేరుకొని మంత్రి, మృతదేహానికి నివాళులు అర్పించి బాధిత కుటుంబాన్ని ప్రత్యక్షంగా పరామర్శించారు. ఆయన కుటుంబ సభ్యులతో మాట్లాడి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. కార్మికుని సేవలకు గౌరవం తెలుపుతూ, ప్రతి కార్మికుడు మన సొంత కుటుంబ సభ్యుడే, వారి త్యాగం అసాధారణం వారి రక్తం బూదిదిబ్బల్లోనే కాదు, ఈ రాష్ట్ర అభివృద్ధిలో కూడా కలిసి ఉంది. అని మంత్రి వివేక్ వ్యాఖ్యానించారు. మంత్రి బాధిత కుటుంబానికి అన్ని విధాలుగా ఆర్థిక, న్యాయ, ప్రభుత్వ సహాయాన్ని, అందించేందుకు హామీ ఇచ్చారు. కుటుంబ సభ్యుల కోసం తక్షణ పరిహారం, ఒకరికి ఉద్యోగావకాశం, కలిపిస్తాం అని తెలిపారు. పనివేళ భద్రతా ప్రమాణాలపై విచారణ కోసం అధికారులను ఆదేశించారు. సింగరేణి కార్మికుల భద్రత పట్ల రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా కట్టుబడి కలిగిఉందని, ఇలాంటి ఘటనలు





పునరావృతం కాకుండా సాంకేతిక, భద్రతా పరంగా తగిన సంస్కరణలు తీసుకురావాలని, సింగరేణి కంపెనీ ఉన్నతాధికారులను మంత్రి వివేక్ వెంకటస్వామి ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మంత్రితో పాటు స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు, సింగరేణి యూనియన్ నాయకులు, అధికార ప్రతినిధులు పాల్గొన్నారు.

# జూబ్లిహిల్స్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం

**సికింద్రాబాద్, ఆగస్టు 02(వార్తా వేదిక సూర్య):**
సోమాజిగూడ డివిజన్ కార్పొరేటర్ వనం సంగీత శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో శనివారం పిజెఆర్ కమ్యూనిటీ హాల్లో జూబ్లిహిల్స్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి వర్యులు పొన్నం ప్రభాకర్, వ్యవసాయ శాఖ మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వరరావు ఎస్సీ కార్పొరేషన్ ఇంచార్జి ప్రీతం, లైబ్రరీ చైర్మన్ రియాజ్, కార్పొరేటర్ సిఎన్ రెడ్డి తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ...




రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలు తోనే రానున్న జూబ్లిహిల్స్ నియోజకవర్గ ఉపఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. అదేవిధంగా బిఆర్ఎస్ బీజేపీ పార్టీ కి డిపాజిట్లు కూడా దక్కావని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మనోజ్ యాదవ్, కిరణ్, NSUI నేతలు స్వామి, కుందన్, విజయ్ యాదవ్, హరికృష్ణ, బాషా, ఎన్.గణేష్, జి.గణేష్, రవి, సరిత, తదితరులు పాల్గొన్నారు

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY





## ఘనంగా కంఠమహేశ్వరుడికి బోనాలు

**భూదాన్ పోచంపల్లి, ఆగస్ట్ 2(వార్త వేదిక సూర్య):** మున్సిపల్ పరిధిలోని ముక్తాపూర్‌లో గౌడ సంఘం ఆధ్వర్యంన కంఠ మేశ్వర స్వామి సురమాంబకు గౌడ కులస్తులంతా భక్తిశ్రద్ధలతో బోనాల కార్యక్రమాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. సాంప్రదాయకంగా బోనాలతో ర్యాలీగా వెళ్లి కంట మహేశ్వర స్వామికి నైవేద్యాన్ని సమర్పించారు. భక్తులు భక్తిశ్రద్ధలతో పూజలు చేసి తమ మొక్కు లను చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా యువత కేరింతలతో డ్యాన్సులు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మునుకుంట్ల బాలచంద్రం గౌడ్ , మాజీ ఎంపీటీసీ గుండ్ల హరి శంకర్ గౌడ్, గౌడ సంఘం అధ్యక్షుడు పుట్టపాక బాలయ్య గౌడ్, చెన్నకేశవ స్వామి దేవాలయ చైర్మన్ గుండ్ల రమేష్ గౌడ్, పిఎసిఎస్ డైరెక్టర్ సిద్ధగోని రాజ మల్లేష్ గౌడ్, గౌడ సంఘం ఉప అధ్యక్షులు మునుకుంట్ల బాలరత్నం , కార్యదర్శి గుండ్ల దర్శన్ , సభ్యులు ఇట్ట మోని మహేష్, పుట్టపాక రమేష్ , ఉదుగు బాలయ్య, మణికుంట్ల చంద్రమౌళి , కారింగు శ్రీనివాస్, కొత్తపాక రాజు , పుట్టపాక అశోక్ , మునుకుంట్ల పాండు , తదితరులు పాల్గొన్నారు .

## ప్రభుత్వ పాఠశాలకు స్మార్ట్ బోర్డ్ బెంచిలు అందజేత

**భూదాన్ పోచంపల్లి, ఆగస్ట్ 2(వార్త వేదిక సూర్య):** మండలంలోని జిబ్లక్ పల్లి గ్రామం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు దాస్ సేవా సమితి హైదరాబాద్ ఆధ్వర్యంలో 40 వేల విలువ గల రెండు గ్రీన్ బోర్డ్స్, మూడు లక్షల తో ఐఎఫ్ పి స్మార్ట్ బోర్డ్, నాలుగు లక్షల విలువ గల బెంచీలను ప్రతినిధులు అందజేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు యాదగిరి మాట్లాడుతూ విద్యార్థులు



క్రమశిక్షణతో విద్యను అభ్యసించి పాఠశాలకు తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. పాఠశాల అభివృద్ధికి అందరూ సహకరించాలని కోరారు. పాఠశాలకు సామాగ్రిని అందజేసిన దాస్ సేవా సమితి ప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు . ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కలిముద్దీన్, వెంకట్ రెడ్డి, విజయలక్ష్మి, వేలాంగిని మేరీ , నర్సిరెడ్డి మంజుల, జ్యోతి ,నరసింహ, ఏ ఏ పీ సి చైర్మన్ నర్సమ్మ , తదితరులు పాల్గొన్నారు .

## రెవిన్యూ అధికారులను తప్పుదోవ పట్టించిన గ్రామస్తులపై చర్యలు తీసుకోవాలి

**మోత్కూరు, ఆగస్ట్ 2(వార్త వేదిక సూర్య):** గత పదేళ్ళ క్రితం తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు నేపథ్యంలో అప్పటి బి.ఆర్.ఎస్ ప్రభుత్వం పేదింటి ఆడబిడ్డల వివాహాలకు కళ్యాణ లక్ష్మి పథకాన్ని ప్రవేశపెట్టగా ఆ పథకాన్ని నేడు కాంగ్రెస్ ప్రభుత్వం కొనసాగిస్తుంది. ఈ క్రమంలో మోత్కూరు మండలం పాలడుగు గ్రామంలో 2011లో జరిగిన ఓ పెళ్లి ఈ మధ్యకాలంలో జరిగినట్టుగా తప్పుడు పత్రాలు సృష్టించి ఓ లబ్ధిదారుడు ఇటీవల కళ్యాణ లక్ష్మి చెక్కు అందుకోవడం పట్ల పలువురు విస్మయం వ్యక్తం చేస్తున్నారు. ఈ కళ్యాణ లక్ష్మి



చెక్కును అందుకోవడానికి తప్పుడు సర్టిఫికెట్లు జారీ చేసిన వారిపై, వారికి సహకరించి రెవిన్యూ అధికారులను తప్పుదోవ పట్టించిన గ్రామస్తులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మనిటరింగ్ జిల్లా కమిటీ సభ్యులు దాసరి తిరుమలేష్ శనివారం నాడు విడుదల చేసిన ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని కోరారు.

## "పనకబండ"లో తల్లిపాలు వారోత్సవాలు

**మోత్కూరు, ఆగస్ట్ 2(వార్త వేదిక సూర్య):** తల్లిపాలు వారోత్సవాలలో భాగంగా మండలంలోని పనకబండ గ్రామంలో శనివారం నాడు గర్భిణీ స్త్రీలు , తల్లులతో ర్యాలీ నిర్వహించారు. "డబ్బా పాలు వద్దు," ముర్రు పాలు ముద్దు" ఈ సందర్భంగా అంగన్ వాడీ టీచర్ టి.రేణుక మాట్లాడుతూ కేంద్రాలలో గర్భిణీ స్త్రీలకు, తల్లులకు, గ్రామస్తులకు పుట్టిన ప్రతిబిడ్డ ముర్రు పాలు




తాగించాలని ముర్రుపాలు గురించి వివరించారు. ముర్రుపాలు అమృతం అని, టీకా లాగా పనిచేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో తల్లులు ఎం.డి. సల్మా, డి రజిత, పి.హారిక, వి. శ్యామల, బి. భార్గవి, సింధు తదితరులు పాల్గొన్నారు.

## ముత్యాలమ్మ ఆలయానికి లైట్లు, సామాగ్రికి లక్ష రూపాయలు విరాళం

**మోత్కూరు, ఆగస్ట్ 2(వార్త వేదిక సూర్య):** మోత్కూరు మండలం దత్తప్ప గూడెంలో ఉన్నటువంటి ముత్యాలమ్మ ఆలయానికి లైట్లు లేకపోవడంతో రానున్న బోనాల పండుగలకు ప్రజలు ఇబ్బందులు పడవల్సిన పరిస్థితి ఏర్పడుతుందని ఆ గ్రామ యువకులు అదే గ్రామానికి చెందిన ఏ.పీ.ఐ.డి.సి మాజీ డైరెక్టర్, జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కంచర్ల యాదగిరిరెడ్డిని కరెంటు స్తంభాలు, లైట్లు, వేయాలని కోరగా వెంటనే స్పందించిన యాదగిరి రెడ్డి 10 స్తంభాలు తెప్పించినట్లు యువకులు తెలిపారు. ప్రజలకు ఇబ్బందులు లేకుండా కరెంటు స్తంభాలు, లైట్లు సామాగ్రి తెప్పించిన యాదగిరి రెడ్డికి ఆ గ్రామ యువకులు కృతజ్ఞతలు తెలిపారు.






## వైద్యాధికారులు అందుబాటులో ఉండి పేషెంట్‌లకు నాణ్యమైన వైద్యం అందించాలి

**యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత రావు**

**యాదాద్రి భువనగిరి, ఆగస్ట్ 2(వార్త వేదిక సూర్య):** వైద్యాధికారులు అందుబాటులో ఉండి పేషెంట్ లకు నాణ్యమైన వైద్యం అందించాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత రావు అన్నారు.శనివారం రోజు బొమ్మలరామారం మండల కేంద్రంలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. అటెండెన్స్ రిజిస్టర్ పరిశీలించారు. ఆసుపత్రి లో ఎంత మంది విధులు నిర్వహిస్తున్నారని,డాక్టర్, వైద్య సిబ్బంది వచ్చార లేదా అని అడిగి తెలుసుకున్నారు గర్భిణి స్త్రీ లతో మాట్లాడారు రెగ్యులర్ గా చెకప్ కి వస్తున్నరా అని అడిగారు మెడిసిన్స్ ఇస్తున్నారా అని గర్భిణీ స్త్రీ ని అడిగి తెలుసుకున్నారు.గర్భిణి గా ఉన్నపుడు మంచి పోషకాహారం కలిగిన ఉన్న ఆహారం తీసుకోవాలని, ఆకుకూరలు,పండ్లు , పల్లి పట్టి, గుడ్లు రెగ్యులర్ టీ తీసుకోవాలన్నారు. చెకప్ లు కూడా చేసుకోవాలన్నారు. డెలివరీకి ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లాలని సూచించారు. ప్రభుత్వ ఆసుపత్రి లో మంచి వైద్య సదుపాయాలు ఉన్నాయి అని చెప్పారు. ఆశ వర్కర్స్ రెగ్యులర్‌గా మీతో మాట్లాడుతున్నారా అని అడిగి తెలుసుకున్నారు. భువనగిరి ఆసుపత్రిలో డెలివరీ అయిన అఖిల కుటుంబ




సభ్యులతో ఫోన్‌లో మాట్లాడుతూ డాక్టర్స్ ఎలా చూసుకున్నారు అని, మీకు ఆసుపత్రిలో ఏమి అయినా ఇబ్బందులు వచ్చాయా అని అఖిల ను అడిగి తెలుసుకున్నారు.అనంతరం ఆసుపత్రి ఆవరణలో ఉన్న ఆయుర్వేద ఆసుపత్రిని కూడా సందర్శించారు. రెగ్యులర్‌గా డాక్టర్ ఎంత మంది వస్తున్నారని అడిగారు,ఏ ఏ మెడిసిన్ పేషెంట్లు తీసుకెళుంటారు అని అడిగి తెలుసుకున్నారు. వైద్యాధికారులు ఎప్పుడు అందుబాటులో ఉంటూ ప్రజలకు సేవ చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు, సిబ్బంది సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## విధినిర్వహణలో నిర్లక్ష్యంగా వ్యవహరించిన అధికారులపై చర్యలు తీసుకోవాలి

**- సిపిఎం డిమాండ్**

**మోత్కూరు, ఆగస్ట్ 2(వార్త వేదిక సూర్య):** మండలంలోని పాలడుగు గ్రామంలో జరిగిన కళ్యాణ లక్ష్మి పథకం అమలులో నిర్లక్ష్యంగా వ్యవహరించిన అధికారులపై చర్యలు తీసుకోవాలని, సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు బొల్లు యాదగిరి మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు "లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం నాడు నిర్లక్ష్యంగా వ్యవహరించిన అధికారులపై చర్యలు తీసుకోవాలని కోరుతూ తహశీల్దార్ జ్యోతి కి సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం పేదలకోసం ప్రవేశపెట్టిన కళ్యాణలక్ష్మి పథకాన్ని అధికారుల నిర్లక్ష్యంతో అబాసు పాలు చేస్తున్నారని, అధికారులు క్షేత్రస్థాయిలోకి వెళ్లి విచారణ జరపకుండా ఆర్థిక ప్రలోభాలకులోనై, ఆర్ఐ శ్రీనివాస్ తప్పుడు రిపోర్ట్ ఇవ్వడంతో ప్రభుత్వ సొమ్ము దుర్వినియోగం కావడంతో పాటు, పైరవీలకు ప్రాముఖ్యత పెరిగిందని అన్నారు. ఈ ఘటనతో అధికారుల వైఫల్యం స్పష్టంగా కనిపించిందని, పాలడుగు గ్రామంలో జరిగిన ఇలాంటి ఘటనలు భవిష్యత్‌లో పునరా



వృతం కాకుండా విధులపట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించిన అధికారులపై కఠిన చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కళ్యాణ లక్ష్మి నిధుల దుర్వినియోగం విషయంపై వెంటనే చర్యలు తీసుకోవాలని, లేనియెడల తమ పార్టీ ఆధ్వర్యంలో జిల్లా ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తామని హెచ్చరించారు.

## అర్ధతరంగా నిలిచిపోయిన ఎలక్ట్రిక్ బస్సు..

**ప్రయాణికుల అవస్థలు**

**మోత్కూరు, ఆగస్ట్ 2(వార్త వేదిక సూర్య):** మోత్కూరు మున్సిపల్ కేంద్రంలో సూర్యాపేట డిపోకు చెందిన ఎలక్ట్రిక్ బస్సు తాత్కాలికంగా నిలిచిపోయి ప్రయాణికులు తీవ్ర అసౌకర్యాలకు గురయ్యారు. ఈ ఘటన శనివారం చోటు చేసుకుంది.వివరాలలోకి వెళితే, సూర్యాపేట నుండి ఉప్పల్ కు వెళ్లే క్రమంలో సూర్యాపేట డిపోకు చెందిన టీజీ 29 టి 3781 నెంబర్ గల ఎలక్ట్రిక్ బ్యాటరీ బస్సు మోత్కూర్ పట్టణంలోని టీ.వీ.ఎస్ .షోరూమ్ ఎదురుగా టెక్నికల్ లోపం కారణంగా గంటన్నరసేపు నిలిచిపోయింది. మధ్యాహ్నం రెండున్నర గంటల సమయంలో ఈ సమస్య తలెత్తింది. డ్రైవర్ మరమ్మతుల కోసం ఎంతో శ్రమించినా ఫలితం లేకపోవడంతో డిపో మేనేజర్ కు సమాచారం అందించారు..ఈ సమయంలో బస్సులో సుమారు 35 మంది ప్రయాణికులు ఉన్నారు. ప్రధానంగా ఈ మార్గంలో తొర్రూరు, సూర్యాపేట ప్రాంతాలనుంచి పెద్దఎత్తున ప్రయాణికులు ఉప్పల్ , హైదరాబాద్, జగ్గదిరిగుట్టకు వెళ్తుంటారు.. ప్రయాణంలో అంతరాయం ఏర్పడడంతో వారు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు.. ప్రయాణికులకు ఇబ్బందులు కల్గకుండా కండక్టర్ ఇతర బస్సులు ఏర్పాటు చేసేందుకు




ప్రయత్నాలు చేశారు.. అయితే ఈ మార్గంలో తొర్రూరు డిపో బస్సులే ఎక్కువగా ఉండడంతో, సూర్యాపేట డిపో బస్సు ప్రయాణికులను సకాలంలో గమ్యస్థానాలకు పంపించడంలో గంటన్నర సేపు ఇబ్బందులు పడ్డారు.. అధికారులు స్పందించి, ప్రయాణికులను సురక్షితంగా వేరే బస్సులకు మారుస్తూ పంపించేశారు. ఈ ఘటనపై సూర్యాపేట డిపో మేనేజర్ లక్ష్మీనారాయణ మాట్లాడుతూ, 'ఇది టెక్నికల్ సమస్య మాత్రమే. ప్రయాణికులకు ఇబ్బందులు కలగకుండా తగిన చర్యలు తీసుకున్నామని, ప్రస్తుతం టెక్నీషియన్లు బస్సు వద్దకు చేరుకుని మరమ్మతులు చేస్తున్నారని తెలిపారు.

## ముర్రుపాలు అమృతం...

**మోత్కూరు, అగష్టు 02 ( వార్త వేదిక సూర్య):** తల్లుల నుంచి వచ్చే ముర్రుపాలు అమృతమని, పుట్టిన ప్రతి బిడ్డ ముర్రుపాలు తాగిస్తే పుట్టిన ప్రతిబిడ్డ క్షేమంగా ఉంటారని అంగన్ వాడీ సూపర్వైజర్ సి.హెచ్ జ్యోతి అన్నారు. శని వారం నాడు మోత్కూరు మున్సిపల్ పరిధిలోని కొండగడప గ్రామంలో తల్లుల వారోత్సవాల భాగంగా ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. ఈ కార్య క్రమంలో అంగన్ వాడీ టీచర్ రేణుక, ఆయా మంగమ్మ, గర్భిణీ స్త్రీలు, తల్లులు తదితరులు పాల్గొన్నారు. "పాలడుగు"లో మండలంలోని పాలాడ గ్రామంలో రెండవ అంగన్వాడి కేంద్రంలో తల్లిపాల వారోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు కొంపల్లి లలిత,బద్దం విజయలక్ష్మి, ఏ.ఎన్.ఎం పారిజాత, ఆశ వర్కర్లు సప్న, ఫాతిమా, చిన్నారులు, తల్లులు పాల్గొన్నారు.










## నూతన ఎస్ఐను కలిసిన ఎమ్మార్పీఎస్ నాయకులు

**మోటకొండూరు, ఆగస్ట్ 2(వార్త వేదిక సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూర్ మండలం పోలీస్ స్టేషన్ కు నూతన ఎస్సైగా బాధ్యతలు చేపట్టిన డి.అశోక్ కుమార్‌ని శనివారం రోజున ఎమ్మార్పీఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బొట్ల శంకర్ ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి భైరపాక నాగరాజు, ఆలేరు నియోజకవర్గ ఇంచార్జ్ బొట్ల శ్రీనివాస్, జిల్లా ఉపాధ్యక్షులు వెల్మజాల యాదయ్య, మండల అధ్యక్షులు వంగపల్లి చిరంజీవి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ బొట్ల పరమేష్, ఎంఎస్ఎఫ్ మండల కార్యదర్శి కొల్లూరు మధు తదితరులు పాల్గొన్నారు.

## సిపిఎస్ రద్దు కోసం మహాధర్నా

**పిఆర్‌టియు టిఎస్ యాదాద్రి భువనగిరి జిల్లా ప్రధాన కార్యదర్శి జి.మధుసూదన్**

**మోటకొండూరు, ఆగస్ట్ 2(వార్త వేదిక సూర్య):** కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ రద్దు కోసం సెప్టెంబర్ 1న ఇందిరా పార్క్ వద్ద మహాధర్నాను చేపట్టనున్నట్లు పిఆర్‌టియు టి ఎస్ యాదాద్రి భువనగిరి జిల్లా ప్రధాన కార్యదర్శి జి మధుసూదన్ అన్నారు. శనివారం మోటకొండూరు మండలంలో వివిధ పాఠశాలలో పి ఆర్ టి యు సభ్యత్వ నమోదు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసి మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో పేర్కొన్నట్లుగా పాత పింఛన్ విధానాన్ని పునరుద్ధరించాలని ఆయన డిమాండ్ చేశారు. ఉపాధ్యాయుల



సమస్యలను పరిష్కరించడంలో సంఘం రాజీ పడని పోరాటాలు చేసిందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు కే ఉమా శేఖర్, మండల ప్రధాన కార్యదర్శి శ్రీపతి నరేందర్, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు కే సోమయ్య, నర్సిరెడ్డి, జిల్లా కార్యదర్శి బి రమేష్ తదితరులు పాల్గొన్నారు

## కేఎచ్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు

**శిబిరాన్ని ప్రారంభించిన కొప్పుల నారాయణ రెడ్డి**

**ఆత్మకూరు (ఎం), ఆగస్టు 02 (వార్త వేదిక సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు (ఎం) మండలం సింగారం గ్రామంలో కేఎచ్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మల్లారెడ్డి హాస్పిటల్ వారి అనుబంధంతో ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమాన్ని కేఎచ్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ కొప్పుల హరిదీప్ రెడ్డి అయినటువంటి తండ్రి కొప్పుల నారాయణరెడ్డి చేత శిబిరాన్ని ప్రారంభించి, గ్రామస్తులకు వైద్య సేవలు నిర్వహించారు.ఈ వైద్య సేవలో షుగర్ వ్యాధి సమస్యలు,దీర్ఘ కాలిక




సమస్యలు,గుండె సమస్యలు,థైరాయిడ్ సమస్యలు,కీళ్ల నొప్పులు,కాళ్ల నొప్పులు,తల నొప్పిమైగ్రేన్,పక్షవాతము, ఫిట్స్,శ్వాస సమస్యలు,కడుపునొప్పి,జ్వరం,మలేరియా జ్వరం,డెంగ్యూ జ్వరం,టీబీ వ్యాధి,వెన్ను నొప్పి వట్టి వ్యాధులకు ఉచితంగా సేవలు అందించారు.ఇట్టి కార్యక్రమంలో మాజీ సర్పంచ్ జామ యాదయ్య, మాజీ ఎంపీటీసీ సభ్యులు పల్లెర్ల సత్యనారాయణ,వైద్య సిబ్బంది, గ్రామప్రజలు తదితరులు పాల్గొన్నారు.

విలేకరులు కావలెను:
వార్త వేదిక సూర్య దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణలోని ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని పనిచేయుటకు రిపోర్టర్లు కావలెను.
యాదాద్రి భువనగిరి: యాదగిరిగుట్ట, యాదగిరిగుట్ట టౌన్, యాదగిరిగుట్ట రూరల్, బొమ్మలరామారం, గుండాల, అడ్డగూడూరు, ఆలేరు, భువనగిరి, భువనగిరి రూరల్, బీబీనగర్, తిరుమలగిరి, స్వర్ణగిరి దేవాలయం, రాజాపేట మండలాల విలేకర్లు కావలెను.
నల్లగొండ : చిట్యాల, నార్కట్‌పల్లి, కనగల్, తిప్పర్తి, మిర్యాలగూడ, మిర్యాలగూడ రూరల్, మాల్, మర్రిగూడెం, చింతపల్లి, గుర్రంపోడు, కోదాడ, సూర్యాపేట, నకిరేకల్, కట్టంగూర్, హుజూర్‌నగర్, మఠంపల్లి, త్రిపురారం, చందంపేట, దిండి మండలాలలో రిపోర్టర్స్ కావలెను.
అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును
పూర్తి వివరాలకు సంప్రదించగలరు.
పోలోజు శ్రీనివాసాచారి
చైర్మన్ & ఎడిటర్.
9985389183

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY








## దేశానికి విశిష్ట సేవలు అందించిన రమేష్ సేవలు అభినందనీయం

**మోత్కూరు, ఆగస్ట్ 2(వార్త వేదిక సూర్య):**
దేశానికి గత 22 సంవత్సరాలుగా విశిష్ట సేవలందించిన జినుకల రమేష్ సేవలు అభినందనీయమని ఎం.ఈ.ఓ, మోత్కూరు జడ్పీ.హెచ్.ఎస్ ప్రధానోపాధ్యాయులు తీపి రెడ్డి గోపాల్ రెడ్డి అన్నారు.శనివారం నాడు స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మోత్కూరు పట్టణానికి చెందిన ఆర్మీ జవాన్ రమేష్ ఇటీవల పదవీరమణ చేసిన రమేష్‌కు, ఎస్.బి.ఐ కానిస్టేబుల్ పనిచేస్తున్న శ్రీనివాస్ లకు ఉపాధ్యాయులచే ఘనంగా సన్మానం చేశారు .. ఈ సందర్భంగా గోపాల్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకుంటే జీవితంలో అనుకున్న లక్ష్యాన్ని చేరుకోగలుగుతారని అందుకు ఉదాహరణ రమేష్ నేనని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు దర్శనం వెంకన్న, తౌర్ర ఉప్పలయ్య, అరవింద రాయుడు , టి అంజయ్య,,ఈ రాంప్రసాద్,, వెంకటాచారి,,డి వెంకటయ్య రవీందర్ ,రవి, లలిత కుమారి మంజుల శ్రీనివాస్, రవికుమార్ ,శ్రీనివాస్ కవిత తదితరులు పాల్గొన్నారు.

## ఆపరేషన్ మస్కాన్ విశిష్ట సేవలు

### స్కోప్ సంస్థ కురిమేటి యాదయ్యను సన్మానించిన సిపి సుధీర్ బాబు

**మోత్కూరు, ఆగస్టు0 2 (వార్త వేదిక సూర్య):**
ఆపరేషన్ ముస్కాన్ కార్యక్రమంలో 115 మంది బాల కార్మికులను విముక్తి కల్పించడంలో కీలక పాత్ర పోషించిన స్కోప్ స్వచ్ఛంద సంస్థ మండల కో- ఆర్డినేటర్ కురిమేటి యాదయ్యను శనివారం సీపీ సుధీర్ బాబు ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా సి.పి.మాట్లా డుతూ బాల కార్మికులు లేని సమాజం నిర్మాణంలో ప్రతి ఒక్కరూ తమవంతు బాధ్యతను నిర్వర్తించాలన్నారు. భువనగిరి డివిజన్ పరిధిలో 11వ సారి నిర్వహించిన ఆపరేషన్ మస్కాన్ కార్యక్రమంలో చురుకుగా పాల్గొన్న యాదయ్య సేవలను రాచకొండ సి.పి.గుర్తించారు. శనివారం నాడు కురిమేటి యాదయ్య ను



రాచకొండ సిపి జి. సుధీర్‌బాబు నేరెడ్ మెట్ లోని రాచకొండ పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో, అప్రిసియేషన్ సర్టిఫికెట్ ను ఆయనకు అందజేశారు. ఈ సందర్భంగా యాదయ్య స్థానిక విలేకరులతో మాట్లాడుతూ యాదాద్రి భువనగిరి డివిజన్ పరిధిలో 115 మంది బాల కార్మికుల విముక్తి కల్పించనని తన సేవలను రాచకొండ సిపి సుధీర్ బాబు గుర్తించడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. బాల కార్మికులు లేని సమాజం కొరకు తాను నిరంతరం శ్రమిస్తానని యాదయ్య తెలిపారు.

## రైతులకు ఎల్లప్పుడూ అండగా ఉంటాం..

**- మాజీ ఎమ్మెల్సీ కర్నే ప్రభాకర్**

**సంస్థాన్ నారాయణపురం,ఆగస్ట్ 2(వార్త వేదిక సూర్య):**
ఫ్లోరిన్ రక్కసి తో బాధపడుతున్న మునుగోడు నియోజకవర్గం ప్రజలకు విముక్తి కోసం గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో సాగునీరు తాగునీరు కోసం నాటి ముఖ్యమంత్రి కే చంద్రశేఖర్ రావు చర్లగూడెం ప్రాజెక్టు నిర్మాణం ప్రారంభించడం జరిగిందని మాజీ శాసన మండలి సభ్యులు కర్నె ప్రభాకర్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన శనివారం నారాయణపురం మండల కేంద్రము లో రైతులతో మాట్లాడుతూ ఆ ప్రాజెక్టు ఇప్పటివరకు 75% పూర్తి అయిందని మిగతా 25 శాతం పూర్తి చేసినప్పటికీ ఆ ప్రాజెక్టు ఎడమ కాలువ(గ్రావిటీ )ద్వారా సంస్థాన్ నారాయణపురం మండలంలోని



పల్లగట్టు తండా పరిధిలోని మొల్కచెరువు వరకే వస్తుందని తద్వారా నారాయణపురం మండలంలోని అన్ని గ్రామాల్లో మరియు చౌటుప్పల్ మండలం ప్రజలకు, రైతులకు సాగునీరు త్రాగునీరు ఇబ్బంది అవుతుందని గుర్తించి ముఖ్యమంత్రి కేసీఆర్ తో చర్చించి రాచకొండ ఎత్తిపోతల పథకానికి రూపకల్పన చేశామని అన్నారు. ఈ ప్రాజెక్టు నిర్మాణం వల్ల లిఫ్ట్ ద్వారా భూపని దాని చెరువులో నీరు నింపడంతో నారాయణపురం మరియు చౌటుప్పల్ మండలంలోని అన్ని చెరువుల్లో నీరు వస్తుందని తెలిపారు.

కానీ ఆ రాచకొండ ఎత్తిపోతల పథకానికి సంబంధించి ఈ కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటివరకు ఎలాంటి పనులను ప్రారంభించలేదు, తద్వారా నారాయణపురం మరియు చౌటుప్పల్ మండల రైతులకు ప్రజలకు సాగునీరు మరియు తాగునీరు ఇబ్బందిగా ఏర్పడింది. దీనిని దృష్టిలో ఉంచుకొని రైతులందరూ సాగునీరు త్రాగునీరు కోసం మరో ఉద్యమం ప్రారంభం చేస్తామని మాజీ ఎమ్మెల్సీ కర్నే ప్రభాకర్ తో వివరించారు.

దానికి ఆయన సంపూర్ణ మద్దతు తెలియజేస్తూ మీతో పాటు నేను సాగునీరు త్రాగునీరు కోసం ఉద్యమం కొనసాగిస్తానని అది ఎంతవరకు అయినా సరే మీతో పాటు నేను అని అన్నారు. త్వరలోనే దీనిపై సమగ్రంగా చర్చించి ఉద్యమం రూప కల్పన చేస్తామని రైతులు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, రైతులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# స్వర్ణగిరిలో శోభాయమానంగా శ్రీవారి వసంతోత్సవం

### అంగరంగ వైభవంగా జరిగిన శ్రీ వేంకటేశ్వర స్వామి వారి నిత్య కళ్యాణోత్సవం

**యాదాద్రి భువనగిరి/స్వర్ణగిరి, ఆగస్ట్ 2(వార్త వేదిక సూర్య):**
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం దక్షిణాయణం శ్రావణము శుక్ల పక్షములు వర్ష ఋతువు అష్టమి శనివారము ఆగష్టు 2 వ తేది అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడైన స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి ప్రాతః కాలంలో అర్చక స్వాములు సుప్రభాత సేవను విశేషంగా నిర్వహించడం జరిగింది.సుప్రభాతసేవ అనంతరం శ్రీ మహాలక్ష్మి అమ్మవారు,ముప్పది మూడు కోట్ల దేవతలు కొలువుతీరినట్టి గోపృష్ట దర్శనాన్ని చేయించడం జరిగింది. ఉదయం 5:45 నిమిషాలకు శ్రీ వేంకటేశ్వర స్వామివారికి నిత్యారాధన నిమిత్తం అర్చక స్వాములు వేదమంత్రోచ్ఛారణలతో సువర్ణ బిందె తీర్థమును బంగారుబావి నుండి తీసుకువచ్చారు. ఉదయం 6 గంటలకు అలంకార ప్రియుడైన స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి అర్చక స్వాములు మేళతాళ మృదంగ మంగళ ధ్వనుల మధ్య సుగంధ భరితమైన పుష్పమాలలతో తోమాల సేవను నయన మనోహరంగా నిర్వహించారు.ఉదయం 7 గంటలకు శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని మని మయ శోభిత స్వర్ణాభరణాలతో పరిమళభరిత పుష్పమాలలతో శోభాయమానంగా అలంకరించి సహస్ర నామార్చన సేవను ఘనంగా నిర్వహించారు. ఉదయం స్వర్ణగిరి క్షేత్రంలో లోక కళ్యాణం కోసం అర్చక స్వాములు అష్ట ఐశ్వర్య ప్రాప్తి కోసం మహాలక్ష్మి హోవనం నిర్వహించారు.ప్రముఖ పుణ్యక్షేత్రమైన స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దేవస్థానం లో శ్రావణ మాసం సందర్భంగా శ్రీ పద్మావతి అమ్మవారికి నిత్యార్చనలు పూర్తి అయిన తరువాత,నవ కలశ పూర్వక పంచామృతాభిషేకం నిర్వహించారు.స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దివ్యక్షేత్రం లో శ్రీ అష్టలక్ష్మి మండపంలో శ్రీ పద్మావతి గోదా దేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి పంచామృతములు, పసుపు,సుగంధ ద్రవ్యాలతో వేదమంత్రోచ్ఛారణలతో వసంతోత్సవ సేవను శోభాయ మానంగా నిర్వహించడం జరిగింది. అనంతరం అర్చక స్వాములు కర్పూర మంగళహారతులు సమర్పించారు.

ఈరోజు స్వర్ణ గిరి దివ్య క్షేత్రంలో బిగ్ టివి మరియు లిమ్స్ హాస్పటల్ సౌజన్యంతో ఉచిత మెగా వైద్య శిబిరం.ఉదయం 10:30 లకు విశ్వేశ్వరుడైన శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి పట్టు పీతాంబరాలు ధరింపజేసి మరియు సుగంధ భరిత పుష్పమాలలతో



అలంకరించి అర్చక స్వాములు స్వామివారి నిత్య కళ్యాణ మహోత్సవాన్ని శ్రీవారి వైభవోత్సవ మండపంలో వేదమంత్రాలతో మంగళ ధ్వనుల మధ్య అంగరంగ వైభవంగా నిర్వహించారు.భక్తులు శ్రీ స్వామివారి కల్యాణ మహోత్సవాన్ని తిలకించి ఆనంద పరవశులైనారు.ప్రతిరోజు స్వర్ణగిరి దివ్య క్షేత్రంలో అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడి అన్న ప్రసాద వితరణలో భాగంగా ఈరోజు సుమారు 5000 మందికి పైగా భక్తులు నిత్యాన్న ప్రసాదాన్ని స్వీకరించారు. సాయంత్రం 6:30 కు ఆదిమధ్యాంతరహితుడైన స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని మాడవీధులలో శోభాయ మానంగా ఊరేగిస్తూ భక్తుల గోవింద నామస్మరణలతో మేళతాళ మృదంగ మంగళ ధ్వనుల మధ్య శ్రీ స్వామివారి తిరువీధి ఉత్సవ సేవను ఘనంగా నిర్వహించారు.తిరువీధి ఉత్సవ సేవ అనంతరం శ్రీ వేంకటేశ్వర స్వామి వారు దేదీప్యమానంగా వెలుగుతున్న సహస్రదీప కాంతుల మధ్య ఊయలలో ఆసీనులై భక్తులకు దర్శనమిచ్చారు. అర్చక స్వాములు వేదమంత్రోచ్ఛారణలతో శ్రీ స్వామివారిని అర్చించి కర్పూర మంగళహారతులు సమర్పించారు.భక్తులు నయనానంద కరంగా శ్రీవారినీ దర్శించుకున్నారు.స్వర్ణగిరి దివ్య దేవస్థానంలో సాయంత్రం 7:30 నిమిషాలకు శ్రావణమాసం పురస్కరించుకొని శ్రీ పద్మావతి అమ్మవారికి సహస్ర కుంకుమార్చన సేవ అర్చక స్వాములు నిర్వహించారు.

స్వర్ణగిరి శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దివ్య క్షేత్రంలో శనివారం సందర్భంగా జల నారాయణ స్వామి వారికి మంగళహారతులు సమర్పించారు. స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని పలువురు ప్రముఖులు దర్శించుకున్నారు.

# అధికారుల కండ్ల ముందే యథేచ్ఛగా మట్టి తవ్వకాలు

- మామూలు మత్తులో ప్రభుత్వ అధికారులు అంటున్న ప్రజలు
- ప్రకృతి అందాలను కనుమరుగు చేస్తున్న మట్టి వ్యాపారస్తులు
- ఇందిరమ్మ ఇండ్ల పేరుతో మట్టి మాఫియా ఆగడాలు
- చూసి చూడనట్లుగా మైనింగ్ ఇరిగేషన్ రెవెన్యూ అధికారులు
- మట్టి మాదే.. వ్యాపారం మాదే.. మాకెవ్వరు అడ్డు..!
- కాపాడుకోలేకపోతే ప్రమాదమంటున్న ప్రజలు



**సంస్థాన్ నారాయణపురం, ఆగస్ట్ 2(వార్త వేదిక సూర్య):**
మండలంలోని మట్టి మాఫియా ఆగడాలు రోజురోజుకు మితిమిరిపోతున్నాయి. నారాయణపురం రెవిన్యూ పరిధిలో గల ప్రభుత్వ భూముల్లో నిబంధన లకు విరుద్ధంగా . జెసిబి ఓనర్ లో రెవెన్యూ, మైనింగ్ ఇరిగేషన్ శాఖ నుంచి అనుమతులు పొందాల్సి ఉంటుంది. ఎటువంటి అనుమతులు లేకుండా తరలిస్తున్నారు. అధికారుల కండ్ల ముందు టిప్పర్లు వెళుతున్న మామూళ్ల మత్తులో చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారనే విమర్శలు వినిపి స్తున్నాయి. గుట్టలను తొవ్వుతూ వ్యాపారులు కోట్లుకు పడిగెత్తుతున్నారు. సంబంధిత శాఖల అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు. ఫలక్నామా గుడిగుట్ట, జానకమ్మ చెర్వు, వెంకం భావి తండా తదితర ప్రాంతాలలో టిప్పర్లు. ట్రాక్టర్లు అధిక సంఖ్యలో మట్టిని తోడేస్తున్న అధికారులు పట్టించుకోకపోవడం ద్వారాపలువురు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

రాచ కొండగుట్టలలో ఏలాంటి మైనింగ్ అనుమతులు లేకుండా మాయం చేస్తున్నారు. రాచకొండ రెవిన్యూ పరిధిలో ప్రతీ సంవత్సరం రాజకీయ నాయకుల అండదండలతో రాచకొండ ప్రాంతంలో ప్రభుత్వ భూములను అడవి సంపదను కొల్లగొడు తున్నారు. అయితే తాజాగా జిల్లాలో అధికారుల సహకారంతోనే గుట్టను తొలుస్తున్నారని ఆరోపణలపై స్థానిక ప్రజల అగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

సంవత్సరాలు అక్రమ తవ్వకాలు చేపడుతున్న మట్టి వ్యాపారి 'తవ్వుకో.. అమ్ముకో..' అని భరోసానిచ్చిన అధికార పార్టీ నేతలు రూ.కోట్ల విలువైన మట్టిని కొల్లగొట్టిన మట్టి వ్యాపారులు చోద్యం చూస్తున్న మైనింగ్, ఇరిగేషన్ రెవిన్యూ శాఖల అధికారులు

సంస్థాన్ నారాయణపురం శివారులో కనుమరుగవుతున్న. గుట్టలపై కన్నేసిన వ్యాపారి రూ.కోట్ల విలువైన మట్టిని కొల్లగొడుతున్నారు. మట్టి వ్యాపారంతో రూ.కోట్లకు పడగలెత్తాడు. అధికార పార్టీ నేతల అండదండలు ఉండడంతో మట్టి వ్యాపారి ఆగడాలకు అడ్డూ అదుపు లేకుండా పోయింది.

మట్టి గుట్టలన్నీ కర్పూరంలా కరిగిపోతున్నాయి. ఏళ్లుగా 'మూడు పువ్వులు - ఆరు కాయలు'గా సాగుతుండడంతో ఉన్న మట్టి గుట్టలు ఆనవాళ్లు లేకుండా పోతున్నాయి. రూ.వందల కోట్ల విలువైన మట్టిని అక్రమార్కులు అక్రమంగా అమ్ముకుంటున్నా అధికారులు కనీసం అటుగా కన్నెత్తి కూడా చూడకపోవడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

ప్రభుత్వ భూముల్లో ఉన్న గుట్టల్లో దట్టమైన చెట్ల నుంచి వీచే చల్లటి గాలులతో వాహనదారులకు ఎంతో హాయిగా అనిపించేది. సుమారు రెండు కిలోమీటర్ల మేర ప్రయాణం చేసినా కనిపించే గుట్టలు ఇదే తరహా ఆహ్లాదాన్ని అందించేవి. కానీ ఇప్పుడు ఆ గుట్టలు మాయమైపోయాయి. మట్టి వ్యాపారి ధన దాసోహానికి బైపాస్ రోడ్డుకు ఆనుకొని పచ్చని చెట్లతో కప్పబడి కనిపించిన గుట్టలన్నీ ఆవిరైపోయాయి.

గుట్టలు తనకోసమేవెలిశాయన్నట్లుగా వ్యాపారి ఏళ్లుగా తన అక్రమ సంపాదనకు అడ్డాగా చేసుకుంటున్నారు. 'ఒకప్పుడు ఇక్కడ పెద్ద ఎత్తున గుట్టలు ఉండేవి' అని చెప్పుకునే పరిస్థితికి ఉండేది పక్కనే ఉన్న ప్రభుత్వ భూముల్లోని మట్టి గుట్టలపై కన్నేశాడు. పగలూ రాత్రీ అనే తేడా లేకుండా గుట్టలను కొల్లగొట్టి మట్టి అమ్మకాలు సాగిస్తున్నారు.

# ఆగస్టులో మాదిగల అమరవీరుల ధర్మ పోరాటం నెరవేర్చుకున్నాం

**- చిలకమర్రి గణేష్**

**సంస్థాన్ నారాయణపురం, ఆగస్ట్ 2(వార్త వేదిక సూర్య):**
మాదిగ అమరవీరుల ఆశయాల సాధన కోసం ఆగస్టు నెలలో జరిగే కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ ఉద్యమకారుల ఫోరం సభ్యులు చిలకమర్రి గణేష్ మండల కేంద్రంలోని ప్రకటనలో తెలియజేయడం జరిగింది అనంతరం అమరవీరుల కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి ఆర్థిక సహాయం అందజేసినట్లు తెలిపారు.

బొమ్మలరామారం మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ మొదటి ఉద్యమ కారులు కీర్తిశేషులు మైలారం రాములు మాదిగ తుడి సాయిలు మాదిగ బాసారం బిక్షపతి మాదిగ నర్సింహ్మ మాదిగ గార్లకు నివాళులు అర్పిస్తూ వారి కుటుంబ సభ్యులను సత్కరించడం జరిగింది. వారు కోరిన కోరికను నెరవేర్చుట కోసం ఆగస్టులో



సుప్రీంకోర్టు న్యాయమూర్తులు మాదిగల ధర్మ పోరాటం నెరవేర్చిన తెలంగాణ ప్రభుత్వం రేవంత్ రెడ్డి తక్షణమే రాష్ట్రవ్యాప్తంగా ఎస్సీ వర్గీకరణను అసెంబ్లీలో తీర్మానం చేసి అమలుపరిచిన రాష్ట్ర ప్రభుత్వ పాలకులకు ధన్యవాదాలు తెలుపుతూ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న సంక్షేమ పథకాలలో ఉద్యమంలో పాల్గొన్న అమరవీరుల కుటుంబాలను మొదటి అవకాశం కల్పిస్తూ ఉద్యమ కార్యకర్తలను ఆదుకోవాలని మరియు బాసారం బిక్షపతి కుటుంబానికి 5000 రూపాయలు ఆర్థిక సహాయార్థం చేసినారు. కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మార్పీఎస్ ఉద్యమకారుల ఫోరం సభ్యులు చిలకమర్రి గణేష్ మాదిగ,వుట్ల యాదగిరి మాదిగ, పరే వెంకటేష్ మాదిగ, తుడి నారాయణ మాదిగ, బాసారం నరసింహ మాదిగ, తుడి నరసింహా మాదిగ, మాజీ వార్డు సభ్యులు బాబు మాదిగ మహిళా నాయకురాలు పాల్గొన్నారు.

# పి.ఎం.కిసాన్ సమ్మాన్ నిధి టీవీ ప్రసారాలలో వీక్షించిన భాజపా నాయకులు

**మోత్కూరు, ఆగస్ట్ 2(వార్త వేదిక సూర్య):**
భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పి. ఎం కిసాన్ సమ్మన్ నిధి యోజన 20వ విడత మొత్తాన్ని విడుదల చేశారు. సేవాపూరి లోని బనౌని లో జరిగిన ఈ నిధుల విడతను అధికారికంగా శనివారం నాడు విడుదల చేశారు. ఈ విడత దేశ వ్యాప్తంగా 9.7 కోట్ల మంది రైతుల బ్యాంకు ఖాతాలోకి నేరుగా 20 కోట్లు బదిలీ చేశారని మండల భా.జ.పా నాయకులు తెలిపారు. జూన్ 18 2024న ప్రధాన మోడీ 9.26 కోట్ల మంది రైతులకు. సమ్మాన్ నిధిని విడుదల చేశారన్నారు. ప్రధాని మోడీ టీవీ ప్రసంగాన్ని మండలంలో దత్తప్ప గూడెం గ్రామంలో టివి ప్రసారాల మధ్య ఆ గ్రామ ఏఈ.ఓ సింహ ప్రసాద్ తోపాటు మండల భాజపా ఉపాధ్యక్షులు గుంటి సతీష్ మండల నాయకులు నాయిని ఉపేందర్ వీక్షించారు.





పట్టణ శాఖ ఆధ్వర్యంలో......
నరేంద్ర మోడీ కిసాన్ సమ్మాన్ సహానిది విడుదల చేయడం పట్ల భా.జ.పా. పట్టణ అధ్యక్షురాలు చాలా మంజుల రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. శనివారం నాడు ఆమె విలేకరులతో మాట్లాడుతూ దేశవ్యాప్తంగా రైతాంగానికి పెట్టుబడి సహాయం కింద సమంత తప్పకుండా రైతు ఖాతాలలో జమ చేయడంపట్ల హర్షించదగ్గ విషయమన్నారు. ఈ సమావేశంలో భాజపా జిల్లా సీనియర్ నాయకులు. కొనతం నాగార్జున రెడ్డి, గౌరు శ్రీనివాస్ గుప్తా, మాజీ పట్టణ అధ్యక్షులు పోచం సోమయ్య, పట్టణ ప్రధాన కార్యదర్శి అన్నెపు సత్యనారాయణ, ఉపాధ్యక్షులు కందుకూరి ప్రకాష్ స్థానిక నాయకులు చేకూరి మల్లేశం, కొత్తకొండ ఉషారాణి, వనం రేణుక, టంగుటూరి వెంకన్న , సందీప్ తదితరులు పాల్గొన్నారు.






## 72 గంటలు నిరవదిక నిరాహార దీక్షను విజయవంతం చేయాలి

**నల్లగొండ,ఆగస్టు 02(వార్తా వేదిక సూర్య):** రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు కామారెడ్డి డిక్లరేషన్ ప్రకారం బీసీలకు అన్ని రంగాల్లో 42 శాతం రిజర్వేషన్ ను తక్షణమే అమలు చేయాలని యునైటెడ్ పూలే ఫ్రెంట్ ఉమ్మడి జిల్లా ఇంచార్జ్ రాంకోటి ప్రజాపతి,రాచమల్ల బాలకృష్ణలు డిమాండ్ చేశారు. శనివారం నల్లగొండ ప్రెస్క్లబ్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ బీసీలకు 42 శాతం రిజర్వేషన్ బిల్లు సాధనకై తెలంగాణ జాగృతి, యునైటెడ్ పులే ప్రంట్ ఆధ్వర్యంలో ఈనెల 4, 5,6,7 తేదీల్లో ఇందిరా పార్కు వద్ద కల్వకుంట్ల కవిత చేపట్టే 72 గంటల నిరాహార దీక్షను విజయవంతం చేయాలని కోరారు కాబోయే ముఖ్యమంత్రులమని చెప్పుకునే జిల్లా మంత్రులు, ఎంపీలు బీసీ రిజర్వేషన్పై ప్రభుత్వాన్ని ప్రశ్నించాలన్నారు. బీసీలంతా నల్లగొండ జిల్లాలో రెడ్డిలను గెలిపించుకున్నారని వారు ఇప్పటికైనా బీసీల రిజర్వేషన్ కోసం ప్రశ్నించాలని లేని పక్షంలో బీసీల చేతుల్లో భూస్థాపితం తప్పదని గుర్తు చేశారు.అడుగున ఉన్న బీసీ బిల్లులు పార్లమెంట్లో, అసెంబ్లీలకు పంపి 9వ షెడ్యూల్లో చేర్చిన ఘనత కల్వకుంట్ల కవితకే దక్కిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మోస పూరిత కుట్రలో బీసీ రిజర్వేషన్ బిల్లు ఆపాలని చూస్తుందన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ బిల్లు సాధనకై బీసీలు అంత ఏకమై ఉద్యమించాలని పిలుపునిచ్చారు .ఈ కార్యక్రమంలో బీసీ నాయకులు వెలుగు శంకర్, దళిత సంఘం రాములు, యాదవ సంఘం దోటి గణేష్,పగిళ్ల భాస్కర్,విశ్వకర్మ సంఘం శ్రీనివాస చారి, నరేష్, కుమ్మర సంఘం జిల్లా నాయకులు నగేష్, సంధ్యారాణి, మంజుల,తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల జాబితాలో పూర్తిగా అర్హులే ఉండాలి

**- జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి**

**నల్లగొండ,ఆగస్టు 02(వార్తా వేదిక సూర్య):** ఇందిరమ్మ ఇండ్ల పురోగతి తక్కువగా ఉన్న మండలాలలో ఈ నెల 10 నాటికి 50% పురోగతి వచ్చేలా చర్యలు తీసుకోవాలని, జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదేశించారు. శనివారం ఆమె పెద్దఊర ఎంపిడివో కార్యాలయంలో నాగార్జున సాగర్ నియోజక వర్గ పరిధిలో ఇందిరమ్మ ఇండ్ల పై ఎంపిడివోలు,ఏ ఈ, ఏ పి ఎం, పంచాయతీ కార్యదర్శులతో సమీక్ష




నిర్వహించారు. ఇల్లు మంజూరై నిర్మించుకోనెందుకు ఆర్థిక స్థితి లేని లబ్ధిదారుకు స్వయం సహాయక మహిళా సంఘాల ద్వారా ఋణ సహాయం అందించి ఇల్లు నిర్మించుకునే విధంగా చర్యలు తీసుకోవాలని ఏ పి ఎం లను ఆదేశించారు. ఇందిరమ్మ ఇండ్ల జాబితాలో పూర్తిగా అర్హులే ఉండాలన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ కస్తూరిబా గాంధీ బాలిక విద్యాలయాన్ని సందర్శించి విద్యార్థులతో ముఖాముఖి మాట్లాడారు. అంతేకాక పాఠశాల ఆవరణ, వంటగది, స్టార్ రూమ్ ను, పరిసరాలను, పరిశీలించారు. విద్యార్థులకు సరైన భోజనం విద్యను అందించాలని చెప్పారు. ఆ తర్వాత ప్రాథమిక వైద్య ఆరోగ కేంద్రాన్ని సందర్శించి ఓపి రిజిస్టర్, ఏఎన్ సి, మందుల స్టాక్ రిజిస్టర్లను పరిశీలించారు. మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్, గృహ నిర్మాణ శాఖ పిడి రాజకుమార్, ఎంపీడీవో లు,తహసిల్దార్ తదితరులు ఉన్నారు.

## గడి బురుజు భూములను ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలి

**- అఖిల పక్ష పార్టీలు ప్రజా సంఘాల తీర్మానం**

**కోరుట్ల, ఆగస్టు 02(వార్తా వేదిక సూర్య):** కోరుట్ల పట్టణంలోని కోట,గడి బురుజుల యొక్క గ్రామ కుంటనాకు చెందిన భూములను, భూ కబ్జాల నుండి కాపాడాలని ప్రజా సంఘాలు డిమాండ్ చేశారు..శనివారం రోజున కురుట్ల డివిజన్ లోని సి.ప్రభాకర్ భవనంలో అఖిలపక్ష పార్టీలు మరియు ప్రజా సంఘాల ఆధ్వర్యంలోని సమావేశం సుతారి రాములు అధ్యక్షతన,ఈ సమావేశంలో ప్రజా సంఘాలు నాయకులు మాట్లాడుతూ గడి బురుజు ఆభది స్థలం 3-21 గుంటల స్థలాన్ని ప్రజా ప్రయోజనాల నిముత్తం గతంలో మునిసిపల్ కౌన్సిలర్ తీర్మానం ప్రకారం కూరగాయల మార్కెట్ కు లేదా మున్సిపల్ పార్కులకు కేటాయించాలని తీర్మానం ఇచ్చారు, గతంలో గడి బురుజుల చుట్టూ 300 మీటర్ స్థలాన్ని వదిలీ



పెట్టి , ఇంటి నిర్మాణానికి చేపట్టాలని నిబంధన బలపరచడమైనది, అట్టి నిబంధనలను యధావిధిగా కొనసాగించాలని తీర్మానించడం అయినది. విక్కి తీర్మానాన్ని జిల్లా కలెక్టర్ కి , పార్లమెంట్ సభ్యుడు అరవింద్ కి, శాసనసభ్యుడు సంజయ్ కి, కోరుట్ల నియోజకవర్గం కాంగ్రెస్ ఇంచార్జి సభ్యులు జువ్వాడి నర్సింగ్ రావు గార్ల, దృష్టి సారించి వెంటనే ప్రభుత్వం పరంగా తగు చర్యలు తీసుకొని ఆ గ్రామ కంఠస్థల భూములను వెంటనే ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలని తీర్మానం చేయడం జరిగింది. ఈ సమావేశంలో సిపిఐ చెన్న విశ్వనాథ్, సిపిఎం జిల్లా కమిటీ సభ్యుడు జి. తిరుపతి నాయక్, సిపిఐ(ఎంల్) చింత భూమేశ్వర్, కాంగ్రెస్ నాయకుడు వేగ్యారపు మురళి, బి ఆర్ ఎస్ నాయకుడు ఎస్డి . అన్వర్ ,టీడీపీ నాయకుడు గజ్జెలి రాజ గణేష్, ఎస్పీ రాష్ట్ర కార్యదర్శి ఎండీ. ముజాయిత్, తెలంగాణ గిరిజన సంఘం (టీజీస్) జిల్లా కార్యదర్శి మహిపాల్ నాయక్, సిపిఐ సీనియర్ నాయకుడు మౌలానా, రామీల రాంబాబు, సిపిఎం జిల్లా కమిటీ సభ్యుడు కుంచం శంకర్, ఎల్లా పోశయ్య, బి ఆర్ ఎస్ భూపల్లి నగేష్,సిపిఐ(ఎంల్) మాస్ లైన్ తదితర నాయకులు పాల్గొన్నారు.

# క్రికెట్ టోర్నమెంట్‌లో రాష్ట్ర స్థాయిలో రాణించాలి

**-జిల్లాస్థాయి క్రికెట్ టోర్నమెంట్‌లో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేసిన దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ తనయుడు బిఆర్ఎస్ పార్టీ యువ నాయకులు రమావత్ హిమావంత్ కుమార్**

**దేవరకొండ, ఆగస్టు 02(వార్తా వేదిక సూర్య):** దేవరకొండ నియోజకవర్గం కొండమల్లేపల్లి మండల పరిధిలోని గుమ్మడవెల్లి గ్రామంలో జరిగినటువంటి క్రికెట్ క్రీడలలో రాష్ట్ర స్థాయిలో రాణించి నియోజకవర్గాన్ని మంచి గుర్తింపు తీసుకురావా లని దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ తనయుడు బిఆర్ఎస్ పార్టీ యువ నాయకులు రమావత్ హిమావంత్ కుమార్ అన్నారు. శనివారం కొండమల్లేపల్లి మండలం గుమ్మడవెల్లి గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ యువ నాయకులు రమావత్ హిమావంత్



కుమార్ పుట్టినరోజు సందర్భంగా నిర్వహించిన జిల్లాస్థాయి క్రికెట్ టోర్నమెంట్‌లో గెలుపొందిన విజేతలకు మొదటి బహుమతి 20116,రెండవ బహుమతి 15116,మూడవ బహుమతి, 10116 బహుమతులను బిఆర్ఎస్ పార్టీ యువ నాయకులు రమావత్ హిమావంత్ కుమార్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత అన్ని రంగాల్లో రాణించాలని ఆయన కోరారు. క్రీడలతో శరీర దృఢత్వం పెంపొందుతుంది అని ఆయన అన్నారు. జిల్లాస్థాయిలో క్రీడలలో రాణించాలని ఆయన సూచించారు. యువతకు అండగా ఉంటానని ఆయన భరోసా ఇచ్చారు. అనంతరం గుమ్మడవల్లి గ్రామ యువత హిమావంత్ కుమార్, పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేసారు.

ఈ కార్యక్రమంలో షేక్ జహంగీర్ లాలయ్య, గిరి, లతీఫ్, శంకర్, చింటూ, మల్లేష్. విష్ణు, కోటేష్ రమేష్. శివ. పరమేష్. రాకేష్. నాని, ఏడుకొండలు, సాయినాథ్. పంగ రాకేష్ గోవర్ధన్, ఉదయ్,ఇలియాస్ పటేల్, హరికృష్ణ,వెంకటేష్,మున్నా, షేక్ ఇస్మాయిల్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలి

**పాలడుగు ప్రభావతి, ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి**

**నల్లగొండ,ఆగస్టు 02(వార్తా వేదిక సూర్య):**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని అఖిల భారత ప్రజాతంత్ర మహిళ సంఘం (ఐద్వా) జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు ప్రభావతి డిమాండ్ చేశారు.

ఈరోజు నల్లగొండలోని దొడ్డి కొమరయ్య భవనంలో ఐద్వా జిల్లా ఆఫీస్ బేరర్ల సమావేశం జిల్లా అధ్యక్షురాలు పోలె బోయిన వరలక్ష్మి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా పాలడుగు ప్రభావతి మాట్లాడుతూ, "రాష్ట్ర ప్రభుత్వం ప్రతి మహిళకు నెలకు ?2500 చెల్లిస్తామని ఎన్నికల సమయంలో హామీ ఇచ్చింది. కానీ ఇప్పటి వరకు అమలు కాలేదు. కళ్యాణలక్ష్మి ద్వారా లక్ష రూపాయలతో పాటు తులం బంగారం ఇవ్వాలని చెప్పిన హామీ కూడా మరిచిపోయారు. అర్హత ఉన్న ప్రతి కుటుంబానికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలి. విద్యా, వైద్యం ఉచితంగా అందించాలి" అని అన్నారు. రాష్ట్రంలో మద్యం ఏరులై పారుతోంది. ఇప్పుడు ప్రతి గ్రామానికి బెల్ట్‌షాప్ అనుమతించడం అనాలోచిత చర్య. మహిళలపై అఘా యిత్యాలు, హత్యలు, వేధింపులు పెరుగుతున్నాయి. చిన్నారులపై జరిగిన కేసుల్లో పాస్ట్ ట్రాక్ కోర్టుల ద్వారా విచారణ వేగవంతం




చేయాలి. 3 నుంచి 6 నెలల్లోనే నిందితులకు శిక్షలు ఖరారు చేయాలి అని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు."జిల్లా వ్యాప్తంగా గ్రామస్థాయిలో పరిశీలన చేపట్టి, మహిళల సమస్యలపై ఉద్యమాలు, పోరాటాలు చేస్తామని" ఐద్వా వర్గాలు ప్రకటించాయి.ఈ సమావేశంలో రాష్ట్ర కమిటీ సభ్యులు కొండ అనురాధ, జిట్టా సరోజ, జిల్లా ఆఫీసు బేరర్లు ఎండి సుల్తానా, దామెర లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# వృత్తి సమస్యల పరిష్కారం కోసం అమరవీరుల స్ఫూర్తితో గీత కార్మికులు ఉద్యమించాలి

**కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు బొలగాని జయ రాములు**

**రామన్నపేట, ఆగస్ట్ 2(వార్త వేదిక సూర్య):** కల్లుగీత కార్మికుల సమస్యలపై నిరంతరం పనిచేసి తమ జీవితాలను త్యాగం చేసిన అమరవీరులను స్మరిస్తూ వారి స్ఫూర్తితో గీత కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ఉద్యమించాల్సిన అవసరం కల్లు గీత కార్మికులకు ఉన్నదని కల్లు గీత కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు జిల్లా ప్రధాన కార్యదర్శి బోలగాని జయరాములు గీత కార్మిక సోదరులకు పిలుపునిచ్చారు. శనివారం రోజున రామన్నపేట పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ గెస్ట్ హౌస్ లో తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఆగస్టు 2 నుండి 18 వరకు రాష్ట్రవ్యాప్తంగా కల్లు గీత కార్మిక ఉద్యమము లో పనిచేసి అమరులైన అమరులను స్మరిస్తూ జరుపు అమరుల యాధిలో సామాజిక చైతన్య యాత్ర ను రామన్నపేట మండల కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఈ ప్రాంత కల్లు గీత కార్మిక ఉద్యమంలో కీలక భూమిక వహించిన అమరజీవి మునుకుంట్ల ఎల్లయ్య చిత్రపటానికి పూలమాలవేసి కల్లు గీత కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బోలగాని జయరాములు నివాళులర్పిస్తూ జోహార్లు అర్పించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో బోలగాని



జయరాములు మాట్లాడుతూ గీత కార్మికుల హక్కుల కోసం సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పనిచేసే మునుకుంట్ల ఎల్లయ్య మన మధ్యన లేకపోవడం చాలా బాధాకరమని వారి ఆశయ సాధన కోసం మనమంతా పనిచేయాల్సిన అవసరం ఉన్నదని తెలిపారు. కల్లుగీత కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలు తక్షణమే ప్రభుత్వం పరిష్కరించాలని, కల్లు గీత కార్మికుల సంక్షేమానికి 5000 కోట్ల రూపాయలు కేటాయిస్తూ ప్రతి కుటుంబానికి రెండు లక్షల రూపాయల ఆర్థిక సహకారం అందించాలని ప్రతి గీత కార్మికుడికి మోటార్ బైక్ ను అందించాలని. తాటి చెట్టు నుండి పడి మరణించిన వారికి శాశ్వత వికలాంగులకు పది లక్షల ఎక్స్గ్రేషియా ఇవ్వాలని, జిల్లాలో పెండింగ్లో ఉన్న ఎక్స్గ్రేషియాలకు తక్షణమే నిధులు విడుదల చేసి బాధిత కుటుంబాలకు అందించాలని. వృత్తి చేస్తున్న ప్రతి గీత కార్మికుడికి సేఫ్టీమోకులు అందించాలని, గీత కార్మికులకు 4000 రూపాయల వృద్ధాప్య పెన్షన్ ఇవ్వాలని. గీత కార్మికులు సహజ మరణం పొందిన 5 లక్షల రూపాయల ఎక్స్గ్రేషియా ఇచ్చే విధంగా గీతన్న బీమా పథకాన్ని వర్తింపచేయాలని.తాటి ఈత వనాల పెంపకం కోసం5 ఎకరాల భూమి కేటాయించాలని నీటి సౌకర్యం కల్పించాలని ప్రతి జిల్లా మండల కేంద్రంలో నీరా దుకాణాలు ఏర్పాటు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు బావండ్లపల్లి బాలరాజు, మండల అధ్యక్షులు ఎర్ర రవీందర్, జిల్లా నాయకులు కూనూరు మల్లేశం, మండల కోశాధికారి మునుకుట్ల లెనిన్, కూనూరు శ్రీనివాస్, భూపతి నరసింహ, బావండ్లపల్లి సత్యం, గోపగోని శంకరయ్య, వీరమల్ల ముత్తయ్య, అంతటి మల్లేశ%శ%, ఎర్ర మల్లేష్,ఎర్ర సత్తయ్య, బాలగోని నరసింహ, రామ లక్ష్మయ్య, బొడిగె రమేష్, వీరమల్ల ముత్తయ్య, దంతూరి సైదులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌లో పేదలకు సంక్షేమ పథకాలు ఇందిరమ్మ ఇండ్లు, ఉచిత విద్యుత్, సన్న బియ్యం

**ఈనెల 5న మంత్రి శ్రీధర్ బాబు చేతుల మీదుగా కొత్త రేషన్ కార్డుల పంపిణీ కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి**

**మహేశ్వరం, ఆగస్టు 02(వార్తా వేదిక సూర్య):**

మహేశ్వరం నియోజకవర్గంలో కొత్త రేషన్ కార్డులను ఈనెల 5న రంగారెడ్డి జిల్లా ఇన్చార్జి , ఐటీశాఖా మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, పంపిణీ చేస్తారని కాంగ్రెస్ నేత, నియోజకవర్గం ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి తెలిపారు.

ఈ సందర్భంగా మాట్లాడుతూ... గత 10 ఏళ్లల్లో బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదన్నారు. పుట్టిన పిల్లల పేర్లు సైతం నమోదు చేసేందుకు గత గులాబీ ప్రభుత్వం వెనకాడిందన్నారు. ఆడపిల్లలు పుట్టినింటి నుంచి మెట్టినింటికి వెళ్లినా రేషన్ కార్డులు అప్ డేట్ చేయకపోవటం వల్ల ఉచిత బియ్యం అందక పేదలు ఇబ్బందులు పడ్డారని కిచ్చెన్న గుర్తు చేశారు.బాలాపూర్ మండలానికి 8వేల 547, కందుకూర్ 63, మహేశ్వరం మండలానికి 3 వేల 309 కొత్త రేషన్ కార్డులు మంజూరు అయ్యాయి. ఆర్కేపురం,



సరూర్ నగర్ డివిజన్లు మినహా దాదాపు 12 వేల కొత్త కార్డులు మంజూరు అయ్యాయి.అలాగే అత్తారింటికి వచ్చిన మహిళలు, పుట్టిన పిల్లల పేర్ల నమోదు, అప్ డేట్ అయిన రేషన్ కార్డుల మొత్తం బాలాపూర్ మండలంలో 1353, కందుకూర్ లో 114, మహేశ్వరం మండలంలో 297 మంది పాత రేషన్ కార్డులు ఉన్నాయి.మంత్రి శ్రీధర్ బాబు, పంపిణీ చేసిన తర్వాత ఇందిరమ్మ కమిటీ సభ్యులు. రేషన్ కార్డుల లబ్దిదారుల ఇంటికి వెళ్లి అందజేయాలని సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చే సంక్షేమ పథకాలు, ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డులు, సన్నబియ్యం, ఉచిత విద్యుత్ సహా ఉచిత బస్సు ప్రయాణాన్ని వాడవాడానా ప్రజలకు అవగాహన కల్పించాలని కోరారు.

రేషన్ కార్డు లబ్ధిదారులందరినీ మంత్రి శ్రీధర్ బాబు,సభకు తీసుకురావాలని ఇందిరమ్మ కమిటీలు, కాంగ్రెస్ నేతలకు సూచించారు.అర్హులైన వారికి కొత్త రేషన్ కార్డులు రాకపోతే. అప్ డేట్ కాకున్నా. తమ దృష్టికి తీసుకురావాలన్నారు.

కొత్త రేషన్ కార్డులు, సన్నబియ్యం పంపిణీ నిరంతర ప్రక్రియ రాష్ట్రవ్యాప్తంగా కాంగ్రెస్ ప్రభుత్వం కొనసాగిస్తుందని కేఎల్ఆర్, తెలిపారు.

# ఎమ్మెల్యేల అనర్హత మీద గొంతుచించుకునే నైతిక అర్హత బిఆర్ఎస్ నాయకులకు లేదు

**రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ కప్పాటి పాండురంగా రెడ్డి**

**మహేశ్వరం, ఆగస్టు 02(వార్తా వేదిక సూర్య):** పార్టీ ఫిరాయింపులను పరాకాష్టకు తీసుకుపోయిందే కేసీయార్ కదా అని రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ కప్పాటి పాండురంగా రెడ్డి కందు కూరు మండల కేంద్రములో నిర్వహించిన విలేఖరుల సమావేశంలో అన్నారు. వైస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా వుండగా టిఆర్ఎస్ అధినేత కెసిఆర్ ఒంటెద్దు పోకడలను నచ్చని శాసనసభ్యులు టిఆర్ఎస్ పార్టీ నుండి నాడు కాంగ్రెస్ పార్టీలో చేరితే కెసిఆర్ ఏమన్నాడు. రాజశేఖరరెడ్డి శాసనసభ్యులను సంతలో పశువులను కొన్నట్లుగా కొంటున్నాడు అన్న కేసిఆర్ తాను అధికారంలోకి వచ్చాక తెలుగుదేశం, కాంగ్రెస్, వైఎస్ఆర్ కాంగ్రెస్ ఎస్,పి నుండే కాకుండా సిద్దాంతాలకు మారుపేరుగా చెప్పుకొనే కమ్యూనిస్టు పార్టీలనూ కూడ వదల్లేదు.. అసలు బీఆర్ఎస్ తప్ప మరో పార్టీయే ఉండకూడదనే అప్రజాస్వామిక, నియంత పోకడలతో కదా నానా ప్రయత్నాలు, ప్రలోభాలు.. చివరకు సైద్ధాంతిక నిబద్దత అని పదే పదే చెప్పుకునే పార్టీల సభ్యులను కూడా పొల్యూట్ చేసి, పార్టీ మార్పించి, లేదా కోవర్టులుగా మార్చుకునిఎన్ని, ఎన్నని, ఎన్నెన్నని ప్రలోబాలు,కుట్రలు, కుంతంత్రాలు చేసారు. 2014లో కాంగ్రెస్ తరుపున 21 మంది



ఎమ్మెల్యేలు అందులో ఏడుగురిని టిఆర్ఎస్‌లో చేర్చుకున్నారు. తెలుగుదేశం పార్టీ నుండి 15 మంది ఎమ్మెల్యేలు గెలిస్తే అందులో 12 మందిని టిఆర్ఎస్ లో చేర్చుకున్నారు, వైసిపి నుంచి ముగ్గురు ఎమ్మెల్యేలను ఒక ఎంపిని టిఆర్ఎస్ లో చేర్చుకున్నారు. బిఎస్పి నుంచి ఇద్దరు ఎమ్మెల్యేలు గెలిస్తే వారిని చేర్చుకున్నారు. ఎంపిల విషయానికి వస్తే కాంగ్రెస్ నుంచి నల్గొండ నుండి ఎంపిగా గెలిచిన గుత్తా సుంఖేందర్ రెడ్డిని, టిడిపి నుండి చామకూరా మల్లారెడ్డి ని టిఆర్ఎస్ లో చేర్చుకున్నారు.

2014 నుంచి 2023 వరకు కాంగ్రెస్ ఎమ్మెల్సీలను బిఆర్ఎస్ లో చేర్చుకుని మండలినలో కాంగ్రెస్ లేకుండా చేసింది బిఆర్ఎస్ పార్టీ.

2018 లో ప్రజలు బిఅర్ఎస్ కి 88 సీట్లతో మంచి మెజారిటీ ఇచ్చినా కెసిఅర్ పిరాయింపులు చేపట్టారు. కాంగ్రెస్ పార్టీ నుంచి 19 మంది గెలిస్తే 12 మందిని టిఅర్ఎస్ లో చేర్చుకున్నారు. తెలుగుదేశం నుండి ఇద్దరు గెలిస్తే వారిద్దిరినీ బిఅర్ఎస్ లో చేర్చుకున్నారు. ఇంత అప్రజాస్వామ్యకంగా వ్యవరించి నేడు నీతులు మాట్లాడుతూ ఉప ఎన్నకలకూ సిద్దిం కావాలంటూ నిసిగ్గుగా ప్రజలను మభ్యపెట్టాలని చూస్తూన్నారని పాండురంగా రెడ్డి అన్నారు.

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY




# దసలి పట్టు రైతులపై ఫారెస్ట్ అధికారుల దౌర్జన్యాలు నిలిపివేయాలి

**- సిపిఎం పార్టీ, తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం (టాగ్స్) ఆధ్వర్యంలో మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి కి వినతి పత్రం ఇచ్చిన నాయకులు**

**- దసలి పట్టు పరిశ్రమపై, పురుగులపై ఆధారపడిన రైతులు జీవిస్తున్న ఆదివాసీలను, పేదలను అటవీ అధికారుల దాడుల నుండి రక్షించి జీవించే హక్కు కల్పించాలి.**

చెన్నూర్, ఆగస్టు 02(వార్తా వేదిక సూర్య): చెన్నూరు, బెల్లంపల్లి నియోజకవర్గం లోని సుమారు 1000 మందికిపైగా ఆదివాసీలు, పేదలు మూడు తరాల కాలంగా అడవిపై ఆధారపడి అడవిలోని మద్ది చెట్ల పైన పట్టుపురుగులను పెంచి ప్రభుత్వానికి ఆదాయం వచ్చే విధంగా ఎంతో కృషి చేస్తున్నారు, దేశంలోనే మంచి నాణ్యత కలిగిన పట్టుదారం చెన్నూర్ కేంద్రం నుండి అందిస్తున్నారు, ప్రభుత్వానికి కూడా అదనపు ఆదాయాన్ని అందిస్తున్నారు, దసిలిపై ఆధారపడి జీవిస్తున్న ఆదివాసులకు,
పేదలకు మరే ఇతర ఆదాయలు లేవూ, కనీసం వ్యవసాయ భూమి కూడ లేదు, పట్టపురుగుల పెంపకమే వీరి ప్రధాన జీవనాధారం,



అలాంటి ఆదివాసులను, పేదలను అడవిని ధ్వంసం చేస్తున్నారనే పేరుతో వాళ్ళు వేసిన పట్టుపురుగులను చెట్లపై నుండి కింద పడేయడం, పట్టపురుగులు చనిపోయేలా చేయడం, పట్టు పురుగులను నీటిలో పడేయడం, వాటిని కాపాడుకునేందుకు అడవిలోకి వెళ్లిన రైతులను కిడ్నాప్ చేయడం, ఫారెస్ట్ ఆఫీసులో బంధించి వేధింపులకు గురి చేయడం జరుగుతుంది. ఎన్నడూ లేని విధంగా ఈ రెండు సంవత్సరాల కాలంలో అటవీశాఖ అధికారుల వేధింపులు రోజురోజుకు పెరిగిపోతున్నాయి, అటవీ హక్కుల చట్టం ప్రకారం అడవి ఉత్పత్తుల పైన జీవించే హక్కు ఉన్నప్పటికీ చట్టాన్ని తుంగలో తొక్కుతున్నారు. ఆదివాసీల, పేదల బ్రతుకులను ఫారెస్ట్ అధికారులు ప్రశ్నార్థకం చేస్తున్నారు, ఒకపక్క వ్యవసాయ భూమి లేదు, మరోపక్క పట్టుపురుగుల పెంపకం కూడా కోల్పోతున్నారు, వీటి మూలంగా దీనిపై ఆధారపడి జీవిస్తున్నవారు. తమ ఊరు విడిచిపెట్టి వలసలు పోయే దుస్థితికి అటవీ అధికారులు తీసుకువస్తున్నారు, కాబట్టి 2006 చట్టం ప్రకారం అడవిపై ఆధారపడి జీవిస్తున్న ఆదివాసులకు రక్షణ కల్పించి, ఆదివాసీలను, పేదలను వేధిస్తున్న అటవీ శాఖ అధికారులపై చర్యలు తీసుకొని, దసిలి పరిశ్రమపై దారపడి జీవిస్తున్న వారి ఉపాధిని కాపాడాలని, ఫారెస్ట్ అధికారుల దౌర్జన్యాలు అరికట్టే విధంగా తగు చర్యలు తీసుకోవాలని కోరుచున్నాము. అని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి సంకె రవి, తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం (టాగ్స్) జిల్లా కార్యదర్శి ఎర్మ పున్నం, ఐద్వా జిల్లా కార్యదర్శి సామల ఉమారాణి, ఆదివాసీ నాయకులు మెసినేని జయశ్రీ, సడన్ సమ్మక్క, పంగిడి జ్యోతి, రాజేశ్వరి, రాజేందర్, రమాదేవి, దసలి రైతులు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వ విధానాలతో కూదేలైన చేనేత పరిశ్రమ

**నేతన్న భరోసా, చేనేత రుణమాఫి, పథకాలు ఏలాంటి షరతులు లేకుండా అమలు చెయ్యాలి**

**వృత్తిరక్షణ, వృత్తిదారుల సంక్షేమానికి ప్రత్యేక చర్యలు చేపట్టాలి**

**సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి ఎండీ జాహంగీర్**

చౌటుప్పల్, ఆగస్టు2, (వార్త వేదిక సూర్య): వ్యవసాయం తరువాత దేశంలో అత్యంత నైపుణ్యం కలిగిన చేనేత పరిశ్రమ మోడీ ప్రభుత్వ విదానాలతో పూర్తిగా నిర్వీర్యం అయిందని, పనులులేక చేనేత కార్మికులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి ఎండీ జాహంగీర్ అన్నారు. ఆయన మాట్లాడుతూ.... గతంలో చేనేత కార్మికులకు ఉన్న ఐసీఐసీ లోంబార్డ్, హెల్త్ఇన్సరెన్స్, హౌజ్ కం వర్క్ షెడ్, చేనేత సబ్సిడీ లాంటి అనేక సంక్షేమ పథకాలతో పాటు చేనేత సంక్షేమబోర్డును రద్దు చేసి, ఎన్నడూ లేనివిధంగా నూలు, రంగులు ముడి సరుకులపై మరియు నేసిన బట్టలపై కూడ %స్టర్% పేరుతో పన్నులు వేసి, పదకొండేండ్ల బీజేపీ ప్రభుత్వ పాలనలో చేనేత రంగాన్ని పూర్తిగా నిర్వీర్యం చేసిందని



విమర్శించ్చారు. చేనేత సంక్షేమ బోర్డును పునరుద్దరించి, నేసిన బట్టలను ప్రభుత్వమే కొనుగోలు చెయ్యాలని కోరారు. ఇల్లులేని నిరుపేద చేనేత కార్మికులకు ఇంటి స్థలంతో పాటు, కేంద్రం 10 లక్షలు, రాష్ట్ర ప్రభుత్వం 5 లక్షలతో హౌజ్ కం వర్క్ షెడ్ నిర్మించి ఇవ్వాలని, జియోట్యాగ్ కలిగిన ప్రతి చేనేత కార్మికునికి నేతన్న భరోసా, చేనేత రుణమాఫి ఏలాంటి షరతులు లేకుండా లక్ష రుణమాఫి అమలు చెయ్యాలని కోరారు. వృత్తిరక్షణ, వృత్తిదారుల సంక్షేమానికి ప్రత్యేక చర్యలు చెప్పట్టాలని డిమాండ్ చేశారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన జాబ్ క్యాలెండర్ ప్రకారం

# తక్షణమే ఉద్యోగాలు భర్తీ చేయాలి

చెన్నూర్, ఆగస్టు 02. (వార్త వేదిక సూర్య): మంచిర్యాల జిల్లా కేంద్రంలో బీఆర్ఎస్వి అద్యర్యంలో నిరసన అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం సమర్పణ, ఈ సందర్భంగా బిఆర్ఎస్వి జిల్లా అధ్యక్షులు బడికల శ్రావణ్ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడక ముందు కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ప్రాంతంలో ఉన్నటువంటి యువతీ యువకులకు రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామని, జాబ్ క్యాలెండర్ రిలీజ్ చేసి ఈరోజుతోని సంవత్సరం గడుస్తున్నా, కూడా వారికి ఉద్యోగాలు ఇవ్వకుండా అబద్ధపు మాటలతోనే గద్దెనెక్కినటువంటి కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటి వరకు కూడా తెలంగాణ ప్రాంతంలో ఉన్నటువంటి నిరుద్యోగుల సమస్యలను పట్టించుకోకుండా యువతీ, యువకుల విద్యార్థుల భవిష్యత్తును అంధకారం చేసే విధంగా అబద్ధం మాటలు చెబుతూ, వారిచ్చినటువంటి జాబ్ కాలండర్ ప్రకారం రెండు లక్షల ఉద్యోగాలు భర్తీ చేయకుండా వారి జీవితాలను నాశనం చేయడానికి కాంగ్రెస్ పార్టీ రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇంకా కూడా నిరుద్యోగుల జీవితాలతో ఆడుకోవడం సిగ్గుమాలిన చర్య అని బిఆర్ఎస్వి పక్షాన తెలియజేస్తున్నాను, అంతేకాకుండా తెలంగాణ ప్రాంతంలో ఉన్నటువంటి నిరుద్యోగులకు 4000 నిరుద్యోగ భృతి ఇస్తామని హామీ ఇచ్చి నేటి వరకు కూడా అమలు చేయకపోవడం చాలా దారుణమని, ఈ ప్రభుత్వాన్ని బీఆర్ఎస్వి పక్షాన తెలియజేస్తున్నాం, మీరు ఇచ్చినటువంటి జాబ్ క్యాలెండర్ ప్రకారం ఉద్యోగాలు భర్తీ చేయాలని నిరుద్యోగులకు 4000 నిరుద్యోగ భృతి ఇవ్వాలని



బీఆర్ఎస్వీ పక్షాన డిమాండ్ చేస్తాం లేనిపక్షంలో బిఆర్ఎస్వీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేస్తామని రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి హెచ్చరిస్తున్నాం, అని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్వి జిల్లా అధ్యక్షులు బడికల శ్రావణ్



చెన్నూరు పట్టణ బిఆర్ఎస్వీ అధ్యక్షులు ఎండి నాయబ్, కొప్పుల రవీందర్ బీఆర్ఎస్వీ నాయకులు అజయ్, చంద్ర కిరణ్, రామిడి లక్మి కాంత్, సాయి కృష్ణ, శివ, మనీ, తాంద్ర నరేష్, వేల్పుల సాగర్, చిలుక అజయ్, సాయికిరణ్, సంతోష్ బి ఆర్ ఎస్ వి కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



## పశువులకు గర్భకోశ చికిత్స మరియు ఆరోగ్య శిబిరం ఏర్పాటు

చౌటుప్పల్, ఆగస్టు2, (వార్త వేదిక సూర్య): ఈరోజు చౌటుప్పల్ మండలం పీపల్ పహాడ్ గ్రామంలో సత్యసాయి సేవా సంస్థ మరియు పశువైద్య మరియు పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో పశువుల కు గర్భకోశ చికిత్స మరియు ఆరోగ్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ శిబిరంలో
జిల్లా పశు వైద్య మరియు పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ మోతిలాల్ మాట్లాడుతూ గర్భకోశ వ్యాధి చికిత్స శిబిరాలు మరియు పశు వైద్య ఆరోగ్య శిబిరాలను పాడి రైతు సోదరులు మరియు గొర్రెలు మేకల పెంపకదారులు వినియోగించుకొని తమ పశువులకు వివిధ రకాల వ్యాధుల నుంచి రక్షణ పొందాలని సూచించడం జరిగింది . ఈ శిబిరంలో సత్యసాయి సేవా సంస్థ డాక్టర్ పున్నయ్య మాట్లాడుతూ ఇలాంటి శిబిరాలను రైతు సోదరులందరూ వినియోగించు కోవాలి. ఈ శిబిరం నందు 27 పశువులు గర్భ కోశ వ్యాధుల చికిత్స, 157 పశువుల కు నట్టల మందులు, సాధారణ చికిత్సలు,ఈ శిబిరం లో మండల పశు వైద్యాధికారి శ్రీధర్ రెడ్డి, గోపి రెడ్డి, సహాయ సంచాలకులు,బోనగిరి ఏరియా పశు వైద్యశాల, చంద్రా రెడ్డి, బాలకృష్ణ, శ్రీనివాస్, వెంకన్న, నవీన్ రెడ్డి మరియు మండల పశు వైద్య సిబ్బంది, గోపాలమిత్రలు, పశుమిత్రలు, కార్గిల్ కంపెనీ సుమన్, ఇంటర్వెట్, సుధాకర్, వర్ష గ్రూప్ అభిలాషరెడ్డి, ఫీడ్ బజార్, వేణుగ్రామస్థులు అశ్వనికుమార్, పకీర్. అంజిరెడ్డి, తోటకూర. రవి, మెట్టు. నాగిరెడ్డి, పల్లె. బాలిరెడ్డీ, తూర్పునూరి నర్సింహా, గలయ్య, శ్రీశైలం, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## మోడల్ స్కూల్లో ఖాళీ సీట్ల భర్తీకి దరఖాస్తుల ఆహ్వానం


నాంపల్లి, ఆగస్టు 02(వార్త వేదిక సూర్య): నల్గొండ జిల్లా నాంపల్లి మండలం లోని పెద్దాపురం ఆదర్శ పాఠశాలలో 6,7,8,9 తరగతులలో అదేవిధంగా ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరంలో ఎం.ఇ.సి మరియు సి ఇ సి గ్రూపుల్లో ఖాళీ సీట్లు గలవు అర్హత



గల విద్యార్థులు సోమవారం రోజు పాఠశాలకు విచ్చేసి దరఖాస్తు చేసుకోగలరని పాఠశాల/కళాశాల ప్రిన్సిపల్ జి.భాగ్యలక్ష్మి తెలిపారు.

## సంఘ భవన నిర్మాణం కోసం బీజేపీ నేత రఘును కలిసిన మున్నూరు కాపు సంఘ సభ్యులు

కోరుట్ల, ఆగస్టు 02(వార్తా వేదిక సూర్య): బిజెపి రాష్ట్ర నాయకులు డాక్టర్ రఘు ను కలిసిన మెట్ పల్లి మున్నూరు కాపు సంఘ సభ్యులు కలిసి ఎంపీ ధర్మపురి అరవింద్ నిధుల నుండి వారి కాపు సంఘం భవన నిర్మాణం కోసం కోసం నిధులు కేటా



యించాలని రాష్ట్ర నాయకులు బిజెపి నేత డాక్టర్ రఘును కోరారు , సానుకూలంగా స్పందించిన రఘు ఎంపీ అరవింద్ దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు, ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ పట్టణ అధ్యక్షులు బోడ్ల రమేష్ జిల్లా నాయకులు శ్రీకర్ గౌడ్ చింతల సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ జర్నలిస్ట్ కర్నే రవికుమార్ 30 వ వర్ధంతి నిర్వహించిన కర్నే ప్రభాకర్ మాజీ ఎమ్మెల్సీ

సంస్థాన్ నారాయణపురం వార్తా వేదిక సూర్య న్యూస్ (శనివారం )ఆగస్టు 2
పత్రిక రంగంలో విశిష్టత సేవలు అందించి పత్రిక రంగానికి వన్నె తెచ్చిన కర్నే రవికుమార్ 30 వ వర్ధంతి మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించి ఆయన స్మారక కేంద్రం వద్ద పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించానా మాజీ ఎమ్మెల్సీ కర్నే ప్రభాకర్ ఈ సందర్భంగా మాట్లాడుతూ పేద ప్రజల సమస్యలను గుర్తించి ఎప్పటికప్పుడు పరిష్కరించాలని నాటి ప్రభుత్వాలపైన తన కలంతో తెలియజేస్తూ సమస్యల పరిష్కారానికి మార్గం వేసిన మహా వ్యక్తి కర్నే రవి . ఏ రోజు తన స్వార్థం కోసం పనిచేయకుండా గ్రామ అభివృద్ధికై అనునిత్యం పాటు శ్రమించిన వ్యక్తి మండలానికి ప్రత్యేకంగా సబ్స్టేషన్ నిర్మాణంలో ముఖ్యపాత్ర వహించిన వ్యక్తి ఈ కార్యక్రమంలో మాజీ .బి.ఆర్.ఎస్ మండల




అధ్యక్షులు శ్రీరాముల నర్సింహ్మ గ్రామ శాఖ అధ్యక్షులు తెలంగాణ బిక్షం . వద్దేపల్లి రాములు సాగర్. రాచకొండ గిరి .రవి. కొండ గిరి. పాశం కృష్ణ. ఉప్పల ఆంజనేయులు. వివిధ పత్రికల విలేకరులు పాల్గొనడం జరిగింది

# డాక్టర్ సురేందర్‌కు నెల్సన్ మండేలా అంతర్జాతీయ అవార్డు

హైదరాబాద్, ఆగస్టు2, (వార్త వేదిక సూర్య): ప్రముఖ స్వచ్ఛంద సేవకులు సేవ్ ఎర్త్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు డాక్టర్ టి సురేందర్ విశ్వగురు వరల్డ్ రికార్డ్స్ ఇండియన్ ఐకాన్, కరోనా వారియర్, స్వదేశీ గాను ప్రపంచ శాంతి దూత నోబెల్ అవార్డు గ్రహీత నెల్సన్ మండేలా స్మారక అంతర్జాతీయ అవార్డుకు ఎంపిక చేయడం జరిగింది. మా మూవీ అసోసియేషన్ ఈసీ మెంబర్ డాక్టర్ చింతకుంట మాణిక్ రావు, సీనియర్




భూషణ్, సేవరత్న, పర్యావరణ మిత్ర, వనమాలి తదితర అవార్డులతో పాటు ఆయన అవార్డుల ఖాతాలో మరో అంతర్జాతీయ అవార్డు చేరింది. ఫ్రెండ్షిప్ మినిస్ట్రీస్ వారు ఆయన చేస్తున్న పర్యావరణ పరిరక్షణ, జల సంరక్షణ తో పాటు తలసేమియా పిల్లల కోసం ఉచిత రక్తదాన శిబిరాలు అదేవిధంగా ఉచిత వైద్యం కోసం ఆయన చేస్తున్న కృషికి జర్నలిస్ట్ హాస్యబ్రహ్మ బిరుదాంకితులు డాక్టర్ శంకర్ నారాయణ చేతుల మీదుగా జ్ఞాపికను అందజేయడం జరిగిందని ఫ్రెండ్షిప్ మినిస్ట్రీస్ వ్యవస్థాపకులు డాక్టర్ విల్సన్ ఆలూరి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్కూల్ లైఫ్ చిత్ర నిర్మాత కథా నాయకుడు మహేష్ నాయికలు తదితరులు పాల్గొన్నారు.

## అమరులను యాది చేసుకుందాం..హక్కులకై పోరాడుదాం

నల్లగొండ,ఆగస్టు 02(వార్తా వేదిక సూర్య): ఈనెల రెండవ తారీకు నుండి 18 వ తారీకు వరకు కొనసాగుతున్న అమరుల యాదిలో సామాజిక చైతన్య యాత్రలో గీతా కార్మికులు శ్రేయోభిలాషులు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని, తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పామునుగుండ్ల అచ్చాలు కోరారు. శనివారం నల్గొండ జిల్లా నార్కట్పల్లి మండలం ఔరవాణి గ్రామంలో అమరజీవి బైరు మల్లయ్య విగ్రహం వద్ద యాత్ర ను ప్రారంభించారు. ఈ యాత్రను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలో తమ హక్కుల కోసం పోరాడి అమరులైన గీతా కార్మికులని గుర్తు చేసుకుంటూ, గీతా కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చేందుకు ఈనెల 2 నుండి ఆగస్టు 18 సర్దార్ సర్వాయి పాపన్న జయంతి రోజు యాత్రను ముగిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంల లో తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు కొండ వెంకన్న, సహాయ కార్యదర్శి రాచకొండ వెంకట్ గౌడ్, కల్లూరి కంట్ల మహేశ్వర్ గౌడ్,ఉప్పల గోపాలు, గుడుగుంట్ల బుచ్చి రాములు,బైరు మల్లయ్య కుమారులు భాస్కర్,నరేందర్,రవి జిల్లా చేతివృత్తుల నాయకుడు చెరుకు పెద్దలు, ఎస్సార్ వెంకటేశ్వర్లు మామిడి హనుమంతు ఔరవాణి సొసైటీ అధ్యక్షులు నరసింహ వెంకటేశం లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.






## నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్ల పనులను త్వరగా పూర్తి చేయాలి

**యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు**

యాదాద్రి భువనగిరి, ఆగస్ట్ 2(వార్త వేదిక సూర్య): నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్ల పనులను త్వరగా పూర్తి చేయాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు.శనివారం రోజు తుర్కపల్లి మండలం ముల్కలపల్లి గ్రామంలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్ల పనులను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. కలెక్టర్ లబ్ధిదారులతో మాట్లాడుతూ నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేయాలన్నారు.గ్రామంలో మొత్తం ఎన్ని ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణంలోఉన్నాయని, ఇంకా నిర్మాణం ప్రారంభించని ఇండ్లు ఎన్ని ఉన్నాయని అని ఎంపి డి ఓ ని అడిగి తెలుసుకున్నారు.ఇప్పటి వరకు నిర్మాణాపు పనులు పూర్తి అయినంత వరకు లబ్ధిదారులకు వాళ్ళ అకౌంట్ లలో డబ్బులు జమ అయ్యాయా అని సంబంధిత అధికారులు అడిగి తెలుసుకున్నారు. నిర్మాణ పనులు వేగవంతం చేయాలని చెప్పారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు సిమెంట్,ఇటుక, స్టీల్ తక్కువ ధరకు మాట్లాడి ఇప్పిస్తున్నారా అని, తక్కువ ధరకే ఇప్పించాలని సంబంధిత అధికారులను కోరారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో, హౌసింగ్ సిబ్బంది,సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



# టాప్ డైరెక్టర్స్‌తో కెవిఎన్

నిర్మాణ సంస్థ కెవిఎన్ ప్రొడక్షన్స్ గురించి అందరికీ తెలిసిందే. శాండల్ వుడ్ కు చెందిన ఆ బ్యానర్.. ఇప్పుడు పాన్ ఇండియా లెవెల్ లో సందడి చేస్తోంది. కన్నడ సినిమాలతో తన ప్రస్థానాన్ని స్టార్ట్ చేసిన కేవీఎన్ ప్రొడక్షన్స్.. ఇప్పుడు కోలీవుడ్, మాలీవుడ్, టాలీవుడ్ లోకి ఎంట్రీ ఇచ్చింది. భారీ సినిమాలను నిర్మిస్తోంది.. నిర్మించనుంది కూడా.. ఐదేళ్ల క్రితం వెంకట్ కె.నారాయణ, నిషా వెంకట్ కేవీఎన్ ప్రొడక్షన్స్ ను స్టార్ట్ చేయగా.. బ్యానర్ నుంచి తొలి సినిమా సకత్ 2021లో రిలీజ్ అయింది. సింపుల్ సుని ఆ మూవీకి దర్శకత్వం వహించారు. ఆ తర్వాత ఏడాది బై టూ లవ్ పేరుతో మరో సినిమాను తీసుకొచ్చింది. హరి సంతోష్ దర్శకత్వంలో ఆ మూవీ రూపొంది థియేటర్స్ లో సందడి చేసింది. ఆ తర్వాత కాస్త గ్యాప్ ఇచ్చిన బ్యానర్.. తమ దృష్టిని ప్రాంతీయ సినిమాల నుంచి పాన్ ఇండియా చిత్రాల వైపు మళ్లించింది. ఇప్పుడు వివిధ సినిమాలు నిర్మిస్తోంది. కన్నడలో కెడి – ది డెవిల్ పేరుతో రూపొందిస్తున్న మూవీ.. మరికొన్ని రోజుల్లో విడుదల కానుంది. పాన్ ఇండియా స్థాయిలో ఆ సినిమాను రిలీజ్ చేయనున్నారు మేకర్స్. అదే సమయంలో కన్నడ స్టార్ హీరో యష్ నటిస్తున్న లేటెస్ట్ మూవీ టాక్సిక్ నూ కేవీఎన్ సంస్థ నిర్మిస్తోంది. యష్ కూడా అందులో నిర్మాణ భాగస్వామిగా ఉన్నారు. వచ్చే ఏడాది మార్చిలో కన్నడతోపాటు ఇంగ్లీష్ లో కూడా టాక్సిక్ రిలీజ్ కానుంది. తెలుగు, తమిళ, మలయాళ భాషల్లో డబ్బింగ్ వెర్షన్ ను విడుదల చేయనున్నారు ఆ మూవీ మేకర్స్. ఇప్పుడు కోలీవుడ్ లోకి విజయ్ దళపతి జన నాయగన్ మూవీతో ఎంట్రీ ఇచ్చిన కేవీఎన్.. మాలీవుడ్ లో మరో సినిమా నిర్మిస్తోంది. ప్రస్తుతం టాలీవుడ్ పై ఫోకస్ పెట్టింది. అందులో భాగంగా ఇప్పుడు బాబీ కొల్లితో వర్క్ చేయనుంది. ఆయన బర్త్ డే సందర్భంగా ప్రాజెక్ట్ ను అనౌన్స్ చేసింది. మెగాస్టార్ చిరంజీవి ఆ సినిమాలో హీరోగా నటించనున్నారట. అయితే ఇప్పుడు సోషల్ మీడియాలో కేవీఎన్ ప్రొడక్షన్ దూకుడు హాట్ టాపిక్ గా మారింది. ఒకేసారి టాలీవుడ్, కోలీవుడ్, మాలీవుడ్ లోకి ఎంట్రీ ఇస్తుండడం విశేషం. పాన్ ఇండియా రేంజ్ లో నిర్మాణ రంగంలో ఏలేందుకు సిద్ధంగా ఉన్నట్లు కనిపిస్తోంది. అదే సమయంలో ఇప్పుడు మరో విషయం కూడా నెట్టింట చర్చనీయాంశంగా మారింది. తెలుగులో బాబీ కొల్లి మాత్రమే కాకుండా.. యంగ్ డైరెక్టర్ చందూ మొండేటి సహా పలువురు దర్శకులు ఇప్పటికే కేవీఎన్ కాంపౌండ్ లో ఉన్నట్లు తెలుస్తోంది. ఏ డైరెక్టర్ కు అయినా హిట్ పడటమే లేట్.. కేవీఎన్ బ్యానర్ నుంచి అడ్వాన్స్ వచ్చేస్తుందని ప్రచారం జరుగుతోంది. తమ సంస్థపై సినిమా తీయాలని రిజర్వ్ చేసుకుంటున్నారని సమాచారం. ఇప్పుడు అగ్ర నిర్మాణ సంస్థల్లో ఒకటైన మైత్రీ మూవీ మేకర్స్ కూడా ఒకప్పుడు అదే పని చేసిన విషయం తెలిసిందే. డైరెక్టర్ కు హిట్ పడితే చాలు.. అడ్వాన్స్ చెల్లించేవారు. అలా సూపర్ హిట్లు, భారీ సినిమాలతో ప్రముఖ నిర్మాణ సంస్థగా పేరు సంపాదించుకుంది మైత్రీ. ఇప్పుడు కేవీఎన్ ప్రొడక్షన్స్ కూడా అదే చేస్తుంది.

# అందాల ప్రణీత

కన్నడ మూవీ 'పోర్కి'తో ఇండస్ట్రీలో అడుగు పెట్టిన ప్రణీత సుభాష్ టాలీవుడ్‌లో పలు సినిమాల్లో నటించిన విషయం తెల్సిందే. 2010లో 'ఎమ్ పిల్లో ఎమ్ పిల్లాడో' సినిమాతో టాలీవుడ్‌లో అడుగు పెట్టింది. ఆ సినిమా కమర్షియల్‌గా పెద్ద విజయాన్ని సొంతం చేసుకోలేదు. అయినా కూడా బావా సినిమాలో ఆఫర్ దక్కించుకుంది. తెలుగులో బ్యాక్ టు బ్యాక్ సినిమాలు చేసిన ప్రణీత తమిళ్‌లో ఉదయన్ సినిమాతో ఎంట్రీ ఇచ్చింది. కన్నడం, తెలుగు, తమిళ్ భాషల్లో వరుస సినిమాలు చేసిన ప్రణీత సుభాష్ సౌత్ ఇండియాలో మంచి పేరు దక్కించుకుంది. పవన్ కళ్యాణ్‌తో నటించిన 'అత్తారింటికి దారేది' సినిమాతో టాలీవుడ్‌లో టాప్ స్టార్ హీరోయిన్‌గా ప్రణీత నిలిచింది. తన సినిమాలతో పాటు సేవా కార్యక్రమాల కారణంగా ప్రణీత వార్తల్లో నిలుస్తూ ఉంది. వరుస సినిమాలతో ప్రణీత సుభాష్ ఈ అమ్మడు పెళ్లి చేసుకుని తల్లి అయిన తర్వాత కూడా సినిమా ఇండస్ట్రీలో కొనసాగుతూ ఉంది. గత ఏడాది ఈమె నటించిన తంకమణి, రమణ అవతారం సినిమాల్లో నటించింది. ఈ ఏడాదిలో రెండు మూడు సినిమాలు చేస్తున్నట్లు తెలుస్తోంది. ఆ సినిమాలు ఎప్పుడు రాబోతున్నాయి అనేది తెలియాల్సి ఉంది.



ప్రణీత సుభాష్ హీరోయిన్‌గా కాకుండా ఈ మధ్య కాలంలో క్యారెక్టర్ ఆర్టిస్టుగానూ పలు సినిమాల్లో కనిపిస్తుంది. పెళ్లి చేసుకున్న తర్వాత కూడా ఇండస్ట్రీలో వరుసగా సినిమాలు చేస్తున్న హీరోయిన్స్‌లో ప్రణీత సుభాష్ ఒకరు. ఈమె తెలుగులో చివరగా ఎన్టీఆర్ కథానాయకుడు సినిమాలో నటించింది. ఆ సినిమాలో గెస్ట్ రోల్ అయినప్పటికీ సీనియర్ హీరోయిన్ కృష్ణ కుమారిగా మెప్పించింది.

ప్రణీత అందాల ఫోటో షూట్ ప్రణీత సినిమాలతోనే కాకుండా రెగ్యులర్‌గా సోషల్ మీడియాలో అందాల ఆరబోత ఫోటోలను షేర్ చేయడం ద్వారా వార్తల్లో నిలుస్తున్న విషయం తెల్సిందే. వయసు పెరుగుతున్నా, తల్లి అయినా కూడా ప్రణీత చాలా అందంగా కనిపిస్తుందని నెటిజన్స్ కామెంట్స్ చేస్తూ ఉంటారు. తాజాగా మరోసారి ప్రణీత అందమైన ఫోటోలను షేర్ చేసింది. ఈసారి అంతకు మించి అన్నట్లుగా ఉందంటూ నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు. వైట్ కలర్ షర్ట్ వేసుకున్న ప్రణీత పై బటన్ తొలగించి మరీ క్లీ వేజ్ షో చేస్తూ కవ్విస్తోంది. ఈ స్టైలిష్ అందాల ఆరబోత ఫోటోలకి నెటిజన్స్ తెగ కామెంట్స్ చేస్తున్నారు. ఆకట్టుకునే అందం తో పాటు ప్రణీత కళ్లలో మెరుపు కనిపిస్తుందని అంటున్నారు. సెకండ్ ఇన్నింగ్స్‌లో సీనియర్ హీరోయిన్స్ తెలుగులో 'హలో గురు ప్రేమకోసమే' సినిమాతో ఆకట్టుకుంది. టాలీవుడ్ నుంచి పలు ఆఫర్లు వస్తున్నప్పటికీ కొన్ని కారణాల వల్ల తిరస్కరించినట్లు తెలుస్తోంది. పెళ్లి అయిన సమయంలో ఆ తర్వాత ప్రెగ్నెంట్ సమయంలో ప్రణీత సినిమాలకు దూరంగా ఉంది. ఇప్పుడు మళ్లీ వరుస సినిమాలు చేయడం కోసం వెయిట్ చేస్తుంది. ఇప్పటికే కొన్ని సినిమాలు చేస్తున్న ఈ అమ్మడు త్వరలోనే సెకండ్ ఇన్నింగ్స్ మొదలు పెట్టి క్యారెక్టర్ ఆర్టిస్టుగా మరిన్ని సినిమాలు చేయాలని అభిమానులు కోరుకుంటున్నారు.

# 'సుందరకాండ' నుంచి ప్లే ఫుల్ మెలోడీ



హీరో నారా రోహిత్ తన మైల్ స్టోన్ 20వ మూవీ 'సుందరకాండ'తో అలరించబోతున్నారు. నూతన దర్శకుడు వెంకటేష్ నిమ్మలపూడి దర్శకత్వం వహిస్తున్నారు. సందీప్ పిక్చర్ ప్యాలెస్ బ్యానర్‌పై సంతోష్ చిన్నపొల్ల, గౌతమ్ రెడ్డి, రాకేష్ మహంకాళి నిర్మిస్తున్నారు. ఈ మూవీ ప్రమోషనల్ కంటెంట్ స్ట్రాంగ్ బజ్‌ను క్రియేట్ చేసింది. తాజాగా మేకర్స్ మేకర్స్ ప్లీజ్ మేమ్ సాంగ్ ని రిలీజ్ చేశారు. ప్లీజ్ మేమ్ సాంగ్ మోడ్రన్ బీట్‌లతో పాటు తెలుగుదనం కూడా మిక్స్ అయి క్యాచీ, క్రేజీగా వుంది. శ్రీహర్ష ఇమాని రాసిన లిరిక్స్ ఫన్ ఫుల్ గా పాటకి పర్ఫెక్ట్‌గా సెట్ అయ్యాయి. వీడియోలో హీరో తన ఫ్రెండ్స్‌తో కలిసి శ్రీదేవిని ఇంప్రెస్ చేయడానికి చేసే ప్రయత్నాలు సరదాగా వున్నాయి. అర్జున్ చాందీ, దీపక్ బ్లూ, అరవింద్ శ్రీనివాస్, సాయిశరణ్, రేష్మా శ్యామ్, హరిప్రియా, లవితా లోబో కలిసి పాడిన ఈ పాటఅదిరిపోయింది. అందరి వాయిస్ మిక్స్‌తో పాటకి ఎనర్జీ రెట్టింపు అయ్యింది. విశ్వరఘు చేసిన కొరియోగ్రఫీ స్టైలిష్‌గా వుంది. నారా రోహిత్ – శ్రీదేవి విజయ్ కుమార్ కెమిస్ట్రీ బ్యూటీఫుల్ గా వుంది. "ప్లీజ్ మేమ్" పాట సినిమా ఆల్బమ్‌కి ఫ్రెష్ అండ్ ఫన్ టచ్ ఇచ్చి బ్యూటిఫుల్ ట్రాక్‌గా నిలిచింది. ఈ చిత్రంలో వృతి వాఘాని కథానాయికగా నటించారు. గణేష్ చతుర్థి సందర్భంగా ఆగస్టు 27న సినిమా విడుదల కానుంది.

## స్పోర్ట్స్ | SPORTS

# సత్తాచాటిన భారత బౌలర్లు

### ఇంగ్లాండ్ 247 ఆలౌట్

ఇంగ్లాండ్, ఇండియా జట్ల మధ్య జరుగుతున్న ఐదో టెస్టు రసవత్తరంగా జరుగుతోంది. తొలి ఇన్నింగ్స్ లో ఇంగ్లాండ్ ను నిలువరించిన భారత్.. తమ రెండో ఇన్నింగ్స్ ను మెరుగ్గా ప్రారంభించింది. శుక్రవారం రెండోరోజు ఆటముగిసేసరికి రెండో ఇన్నింగ్స్ లో భారత్ 18 ఓవర్లలో రెండు వికెట్లకు 75 పరుగులు చేసింది. విధ్వంసక ఓపెనర్ యశస్వి జైస్వాల్ సూపర్ ఫిఫ్టీ (49 బంతుల్లో 51 బ్యాటింగ్, 7 ఫోర్లు, 2 సిక్సర్లు) సూపర్ టచ్ లో కనిపించాడు. క్రీజులో అతనితోపాటు నైట్ వాచ్ మన్ ఆకాశ్ దీప్ (4 బ్యాటింగ్) ఉన్నాడు. ఓవరాల్ గా ఇండియా ఆధిక్యం 52 పరుగులకు చేరుకుంది. ఓపెనర్ కేటఎల్ రాహుల్ (7), సాయి సుదర్శన్ (11) విఫలమయ్యారు. జోష్ టంగ్, గస్ అట్కిన్సన్ చెరో వికెట్ తీశారు. శనివారం మొత్తం బ్యాటింగ్ చేసి, వీలైనంత ఎక్కువగా టార్గెట్ ను ఇంగ్లాండ్ కు విధించాలని టీమిండియా భావిస్తోంది. అంతకుముందు ఇంగ్లాండ్ తొలి ఇన్నింగ్స్ లో 247 పరుగులకు ఆలౌట్ కాగా, ఇండియా 224 పరుగులు చేసింది. ఐదు టెస్టుల అండర్సన్– టెండూల్కర్ ట్రోఫీలో 2–1తో ఇంగ్లాండ్ ఆధిక్యంలో ఉంది. పేసర్లకు స్వర్గధామమైన ఈ వికెట్ పై బౌలర్లు శుక్రవారం పండుగ చేసుకున్నారు. రెండో రోజు ఏకంగా 16 వికెట్లు నేలకూలడం విశేషం. అంతకుముందు ఓవర్ నైట్ స్కోరు 204/6 తో తొలి ఇన్నింగ్స్ కొనసాగించిన ఇండియా.. మరో 20 జోడించి మిగతా నాలుగు వికెట్లు కోల్పోయింది. కరుణ్ నాయర్ తన అర్థ సెంచరీకి మరో ఐదు పరుగులు జోడించి ఔటవగా, గస్ అట్కిన్సన్ భారత లోయర్ ఆర్డర్ ను కకావికలం చేశాడు. వాషింగ్టన్ సుందర్ (26)లతోపాటు మహ్మద్ సిరాజ్, ప్రసిధ్ కృష్ణను ఔట్ చేసి, ఫైఫర్ పూర్తి చేసుకున్నాడు. దీంతో భారత ఇన్నింగ్స్ 224 పరుగుల వద్ద ముగిసింది. మిగతా బౌలర్లలో జోష్ టంగ్ కు ఒక వికెట్ దక్కింది. తొలి ఇన్నింగ్స్ ప్రారంభించిన ఇంగ్లాండ్ అదిరే ఆరంభం దక్కింది. ఓపెనర్లు జాక్ క్రాలీ (64), బెన్ డకెట్ (43) జట్టుకు శుభారంభాన్నిచ్చారు. తొలి వికెట్ కు వేగవంతంగా ఆడి 77 బంతుల్లోనే 92 పరుగులు జోడించారు.

అయితే డకెట్ వికెట్ తీసిన ఆకాశ్ దీప్ బ్రేక్ ఇచ్చాడు. ఆ తర్వాత ప్రసిధ్ నాలుగు, సిరాజ్ మూడు వికెట్లతో చెలరేగి ఇంగ్లాండ్ బ్యాటింగ్ లైనప్ ను దెబ్బ తీశారు. మిడిలార్డర్ బ్యాటర్ హేరీ బ్రూక్ అద్భుతమైన ఫిఫ్టీ (53)తో చెలరేగడంతో ఇంగ్లాండ్ కు 23 పరుగుల ఆధిక్యం దక్కింది. ఈ మ్యాచ్ లో కేవలం ముగ్గురు పేసర్లు మాత్రమే బరిలోకి దిగగా, వారే ఇంగ్లాండ్ ఆలౌట్ చేయడం విశేషం. ఇక ఇంగ్లాండ్ వెటరన్ పేసర్ క్రిస్ వోక్స్ గాయం కారణంగా ఈ టెస్టులో అందుబాటులో ఉండటం లేదు. దీంతో ముగ్గురు పేసర్లతోనే ఇంగ్లాండ్.. రెండో ఇన్నింగ్స్ లో బౌలింగ్ చేయించనుంది. ఇక వీలైనంత ఎక్కువ పరుగులు చేసి, ఇంగ్లాండ్ కు కాస్త కష్ట సాధ్యమైన టార్గెట్ నిర్దేశించాలని టీమిండియా పట్టుదలగా ఉంది. అలాగే ఈ మైదానంలో అత్యధిక ఛేదన 263 కావడం విశేషం. ఇంగ్లాండ్ కు అంతకంటే ఎక్కువ టార్గెట్ విధించాలని విశ్లేషకులు సూచిస్తున్నారు.

### సాయి సుదర్శన్, బెన్ డకెట్ మధ్య తీవ్ర వాగ్వాదం

ప్రస్తుతం ఇంగ్లాండ్, భారత్ మధ్య జరుగుతున్న టెస్ట్ సిరీస్ చివరి దశకు చేరుకుంది. ఓవల్ మైదానంలో జరుగుతున్న ఐదవ టెస్ట్ మ్యాచ్ లో ఇరు జట్ల మధ్య మాటల యుద్ధం, వాదనలు సర్వసాధారణంగా మారాయి. రెండో రోజు ఆటలో కూడా అదే పరిస్థితి కనిపించింది. సాయి సుదర్శన్, బెన్ డకెట్ మధ్య తీవ్ర వాగ్వాదం చోటుచేసుకుంది. ఈ ఘటన ఆ తర్వాత మ్యాచ్ లో మరింత ఉద్రిక్తతను



పెంచింది.రెండో రోజు ఆట ముగింపులో టీమిండియా యువ బ్యాట్స్‌మెన్ సాయి సుదర్శన్, ఇంగ్లండ్ ఓపెనర్ బెన్ డకెట్ మధ్య తీవ్ర వాగ్వాదం జరిగింది. సాయి సుదర్శన్ అవుట్ అయి పెవిలియన్ వైపు వెళ్తున్నప్పుడు, డకెట్ ఏదో అనడంతో ఈ గొడవ మొదలైంది. ఓవల్ టెస్ట్ రెండో రోజు ఆట చివరి సెషన్‌లో, భారత రెండో ఇన్నింగ్స్ సమయంలో ఈ ఘటన చోటుచేసుకుంది. 18వ ఓవర్‌లో, గస్ అట్కిన్సన్ బౌలింగ్‌లో సాయి సుదర్శన్‌ను ఎల్బీడబ్ల్యూగా అంపైర్ అవుట్ ఇచ్చాడు.సుదర్శన్ డీఆర్ఎస్ తీసుకున్నప్పటికీ, మూడో అంపైర్ కూడా అవుట్ అని నిర్ధారించాడు. దీంతో సాయి సుదర్శన్ నిరాశగా పెవిలియన్ వైపు నడుస్తున్నాడు. అదే సమయంలో, ఫీల్డింగ్ చేస్తున్న బెన్ డకెట్ సాయి సుదర్శన్‌ను ఉద్దేశించి ఏదో అన్నాడు. ఆ మాటలు విని సుదర్శన్ ఒక్కసారిగా వెనక్కి తిరిగి, డకెట్‌కు గట్టిగా బదులిచ్చాడు. ఆ తర్వాతే అతను పెవిలియన్‌కు వెళ్లాడు. వారి మధ్య సంభాషణ ఏమిటనేది స్పష్టంగా తెలియకపోయినా, ఈ సంఘటన మ్యాచ్‌లో ఉద్రిక్తతను మరింత పెంచింది. రెండో రోజు ఆటలో ఇరు జట్ల ఆటగాళ్ల మధ్య చాలా వాదనలు జరిగాయి.ఓవల్ టెస్ట్‌లో భారత బౌలర్ మహ్మద్ సిరాజ్ ఒక అరుదైన రికార్డును నెలకొల్పాడు. టెస్ట్ క్రికెట్‌లో 200 వికెట్లు పూర్తి చేసుకున్నాడు.

# 2025 ఆసియా కప్‌లో బుమ్రా ఆడటం కష్టమే

భారత క్రికెట్ జట్టు స్టార్ పేసర్ జస్ప్రీత్ బుమ్రా ఇంగ్లండ్‌తో జరుగుతున్న 5వ టెస్ట్ మ్యాచ్ ఆడటం లేదు. కెన్నింగ్టన్ ఓవల్‌లో జరుగుతున్న సిరీస్‌లోని కీలకమైన చివరి టెస్టులో బుమ్రా లేడు. వాస్తవానికి చివరి టెస్ట్ నుంచి అతడికి బీసీసీఐ విశ్రాంతి ఇచ్చింది. బుమ్రా త్వరలో జరగనున్న ఆసియా కప్‌లో ఆడటం కష్టమేనని వార్తలు వస్తున్నాయి. ఇంగ్లండ్‌తో నిర్వహిస్తున్న ఐదు మ్యాచ్‌ల టెస్ట్ సిరీస్‌లో కేవలం 3 టెస్టులు మాత్రమే బుమ్రా అందుబాటులో ఉంటాడని సిరీస్ కు ముందే బీసీసీఐ స్పష్టం చేసింది. అందుకు తగ్గట్లుగానే స్టార్ పేసర్ మూడు టెస్టులు మాత్రమే ఆడాడు, రెండు టెస్టులకు అందుబాటులో లేడు. శుక్రవారం ప్రారంభమైన చివరి టెస్టు జట్టు నుంచి బుమ్రాను రిలీజ్ చేశారు. ముఖ్యమైన విషయం ఏంటంటే, కెన్నింగ్టన్ ఓవల్‌లో ప్రాక్టీస్ సెషన్‌కు కూడా బుమ్రా రాలేదు. ఇంగ్లాండ్ టెస్ట్ కెప్టెన్ బెన్ స్టోక్స్ సైతం ఈ టెస్టు ఆడటం లేదు. కానీ బుమ్రాలా కాకుండా స్టోక్స్ తన జట్టుతోనే ఉన్నాడు. ఆల్ రౌండర్ ప్రాక్టీస్ సెషన్‌లకు హాజరయ్యాడు. కానీ జస్ప్రీత్ బుమ్రా ఆ పని చేయలేదు.వర్క్‌లోడ్ కింద జస్ప్రీత్ బుమ్రా ఆసియా కప్ నుంచి సైతం దూరంగా ఉండే అవకాశం ఉంది.



2025 ఆసియా కప్ టీ20 ఫార్మాట్‌లో జరుగుతుంది. ఆసియా కప్ ఫైనల్ సెప్టెంబర్ 29న జరుగుతుంది. ఆ వెంటనే అక్టోబర్ 2 నుండి వెస్టిండీస్‌తో టెస్ట్ సిరీస్ ఆడాల్సి ఉంది. దాంతో బుమ్రాపై ఓవర్ లోడ్ ఉండకూడదని, టెస్ట్ సిరీస్ కోసం పేసర్ కావాలనుకుంటే ఆసియా కప్ నుంచి తనకు విశ్రాంతి ఇస్తారని ప్రచారం జరుగుతోంది. "ఇది కష్టమైన నిర్ణయం అని చెప్పవచ్చు. బుమ్రాకు టెస్ట్ క్రికెట్ అంటే ఇష్టం. ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్ పాయింట్లు కూడా మనకు చాలా ముఖ్యం. టీ20 విషయానికొస్తే జనవరిలో న్యూజిలాండ్‌తో జరిగే సిరీస్‌కు అందుబాటులో ఉంటాడు. ఇది టీ20 ప్రపంచ కప్ కోసం భారత్‌కు కీలకమైన సిరీస్ కానున్నాయి" అని న్యూస్ ఏజెన్సీ పీటీఐ వర్గాల సమాచారం అని రాసుకొచ్చింది.

గత టీ20 వరల్డ్ కప్ నెగ్గిన తరువాత రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీతో పాటు ఆల్ రౌండర్ రవీంద్ర జడేజా సైతం పొట్టి ఫార్మాట్ నుంచి రిటైర్మెంట్ ప్రకటించాడు.ఈ నివేదికలో ఉటంకిస్తూ, "ఒకవేళ జస్ప్రీత్ బుమ్రా 2025 ఆసియా కప్ ఆడితే కనుక అహ్మదాబాద్‌లో జరిగే వెస్టిండీస్‌తో జరిగే టెస్ట్ మ్యాచ్‌కు బుమ్రా అందుబాటులో ఉండడు. వెస్టిండీస్‌తో టెస్ట్ సిరీస్ కోసం జట్టులో బుమ్రా అవసరం ఉంటుందని అందరికీ తెలుసు. అతను ఆసియా కప్ ఆడితే వెస్టిండీస్‌తో జరిగే టెస్ట్ సిరీస్ నుంచి విశ్రాంతి తీసుకుంటాడు. విండీస్ సిరీస్ వదులుకోవాలంటే ఆసియా కప్‌లో బుమ్రాను చూడవచ్చు" అని పీటీఐ పేర్కొంది.

Printed, Published and Owned by **POLOJU SRINIVASA CHARY**,and **Printed at SURYA DIGITAL PRINTERS,** H.No.132, Markondeya Nagar, Choutuppal Municipality, YadadriBhuvanagiri District, Telangana State508252., and Published at H.No. 132, Markondeya Nagar, Choutuppal Municipality, YadadriBhuvanagiri District, Telangana State508252. **Editor: POLOJU SRINIVASA CHARY. RNI No: TGTEL/25/A0305,** Cell:9985389183. **Email Id:vaarthavedhikasurya2025@gmail.com**